శ్రీ వెంకటేశ్వరస్వామి
సప్తగిరి రియల్ ఎస్టేట్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 54 వెల : 4 గురువారం 06 ఫిబ్రవరి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# రాజధాని ఢిల్లీలో ముగిసిన పోలింగ్

## ఓటేసిన రాష్ట్రపతి ముర్ము సహా పలువురు ప్రముఖులు

**8న ఓట్ల లెక్కింపును చేపట్టనున్న ఇసి**
**సాయంత్రం వరకు 57శాతం పోలింగ్ నమోదు**
**క్యూలో ఉన్నవారికి ఓటేసేలా చర్యలు**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** దేశరాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది..సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతించారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు వరకు 57 శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ సందర్భంగా ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఉద్రికత్త నెలకొంది.. ప్రధాన ప్రత్యర్థులు అయిన ఆప్, బీజేపీ పార్టీల నేతలు రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపణలు చేశారు. సీలంపూర్, జంగ్ పురాలో, చిరాగ్ ఢిల్లీలో పలు పోలింగ్ కేంద్రాల వద్ద గందరగోళ వాతావరణం ఏర్పడింది. కొన్ని చోట్ల ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలుస్తోంది. ఈశాన్య ఢిల్లీలో అత్యధికంగా 52.73 శాతం పోలింగ్ నమోదైంది. న్యూఢిల్లీ జిల్లాలో అత్యల్పంగా 43.1 శాతం పోలింగ్ నమోదైంది. ఈశాన్య ఢిల్లీలోని బాబర్‌పూర్ నియోజకవర్గంలో 51.74 శాతం పోలింగ్ నమోదు కాగా..మధ్య ఢిల్లీలోని కరోల్ బాగ్ నియోజకవర్గంలో మధ్యాహ్నం 3 గంటల వరకు 39 శాతం పోలింగ్ నమోదైందని ఎన్నికల సంఘం తెలిపింది. ఉదయం ఏడు గంటలకు మొదలైన ఓటింగ్ పక్రియ 6గంటలకు ముగిసింది. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం ఆతిశీ, కేంద్ర మంత్రి జై శంకర్ సహా పలువురు ప్రముఖులు తొలి గంటల్లోనే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కేజ్రీవాల్ కుటుంబంతో వచ్చి ఓటేశారు. ఈ అసెంబ్లీ ఎన్నికలతో పాటు తమిళనాడులోని ఈరోడ్(ఈస్ట్), ఉత్తర్‌ప్రదేశ్‌లోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈరోడ్ ఈస్ట్ ఎమ్మెల్యే ఈవీకేఎస్ ఇళంగోవన్ మృతి చెందడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అయోధ్య జిల్లాలోని మిల్కిపుర్‌లో ఉప ఎన్నికను సమాజ్‌వాదీ పార్టీ, భాజపా ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి.

# కుంభస్నానం దైవానుగ్రహం

## కుంభమేళాకు పోటెత్తుతున్న భక్తజనం

**పుణ్యస్నానం ఆచరించిన ప్రధాని మోడీ**
**త్రివేణీ సంగమ స్నానంపై మోడీ**



**ప్రయాగరాజ్,ఫిబ్రవరి5:** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రతిరోజూ కోట్లాది మంది వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. మౌని అమావాస్య రోజు జరిగిన దుర్ఘటన తప్ప అన్ని రోజులు సజావుగా సాగుతున్నాయి.ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమం వద్ద పుణ్య స్నానం ఆచరించారు. 'మహా కుంభమేళాకు హాజరు కావడం దైవానుగ్రహమే' అని భావిస్తున్నానని ఆయన తెలిపారు. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమైనట్లు' ఆయన చెప్పారు. ప్రధాని మోడీ పుణ్య స్నానం ఆచరిస్తున్నప్పుడు చేతిలో రుద్రాక్షమాల పట్టుకున్నారు. ముదురు కాషాయ రంగు జెర్సీ ధరించిన మోడీ మంత్రోచ్చాటన చేస్తూ సూర్యునికి, గంగకు ప్రార్థనలు చేశారు. 'ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళాలో పాల్గొనడం దైవానుగ్రహమే. త్రివేణి సంగమం వద్ద కోట్లాది మందిఇతర భక్తుల వలె పుణ్య స్నానం ఆచరించాను. 'భక్తితో ధ్యానంలో నిమగ్నమయ్యాను' అని మోడీ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. 'గంగా మాత శాంతి, విజ్ఞత, మంచి ఆరోగ్యం, సమరస భావంతో అందరినీ ఆశీర్వదించుగాక' అని మోడీ అన్నారు.ప్రధాని మోడీ త్రివేణి సంగమం వద్దకు అరైల్ ఘాట్ నుంచి ఒక పడవలో చేరుకున్నారు. ఆయన వెంట ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నారు. మోడీ ఆ ప్రదేశానికి చేరుకునేటప్పుడు నదికి రెండు వైపుల బారులు తీరిన జనసమూహం

### గొంగడి త్రిషకు సిఎం అభినందనలు

**కోటి రూపాయాల నజరానా ప్రకటన**



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** క్రికెటర్ గొంగడి త్రిషన్ సిఎం రేవంత్ రెడ్డి అభినం దించారు. అలాగే ఆమెకు కోటి రూపాయాల నజరానా ప్రకటించారు. తెలంగాణలో క్రీడాకా రులకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నా రు. వారికి అన్ని విధాలుగా ప్రోత్సాహం అందిస్తామని అన్నారు. అండర్ 19 మహిళల టీ20 ప్రపంచకప్‌లో రాణించిన క్రికెటర్ గొంగడి త్రిష బుధవారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా త్రిషను అభినందించి, శాలువాతో సీఎం సత్కరించారు. ఆమెకు రూ.కోటి నజరానా ప్రకటించారు. భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం

## సిఎంను కలిసి కృతజ్ఞతలు తెలిపిన నేతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి5(ఆర్ఎన్ఎ):** ఎస్సీ ఉప కులాల వర్గీకరణను అసెం బ్లీలో ఆమోదించిన నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన పిడమర్తి రవి, ఖమ్మం జిల్లా నాయకులు కృతజ్ఞ తలు తెలిపారు. జూబ్లీహిల్స్ నివాసంలో సిఎంను కలిసి ఎస్సీ వర్గీకరణ ఆమోదం సాహసోపేత నిర్ణయంగా ప్రకటించారు. అందుకు ఎస్సీలు కృతజ్ఞతగా ఉంటారని అన్నారు. రాష్ట్రం లో ఎస్సీల వర్గీకరణ అంశానికి త్వరలో చట్టబద్ధత కల్పిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు రాకుండా ఉం డేందుకు వీలుగా చట్టబద్ధత దోహదం చే స్తుందన్నారు. ఆ దిశగా తమ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలోని ఉప కులాలలో రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు ఇస్తామని తెలిపారు.

# అందరూ ఓటేయాలని ప్రధాని మోడీ పిలుపు

## ఆప్ అవినీతిని గుర్తుకు తెచ్చుకోవాలన్న రాహుల్





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** దేశ రాజధాని ఢిల్లీలో నేడు అసెంబ్లీ ఎన్నికలు జరుగు తునా ్నయి. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య పండు గలో ప్రజలు పాల్గొనాలని ప్రధాని మోడీ ఓట ర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఒకేరోజు బుధవారం ఓటింగ్ జరుగుతోంది. ఈ ప్ర జాస్వామ్య పండుగలో ఉత్సాహంతో పాల్గొని తమ విలువైన ఓటును వేయాలని నేను ఓటర్లను కోరుతున్నాను. ఈ ఎన్నికల్లో తొలిసారి ఓటు వేయనున్న యువతీయువకులకు శుభాకాంక్షలు. ఫస్ట్ ఓట్ దెన్ రీఫ్రెష్‌మెంట్' అని మోడీ ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.ఒకే విడతలో జరగనున్న 70 శాసనసభ స్థానాలకు సాయంత్రం ఆరు వరకూ ఓటింగ్ జరగనుంది.ఈ ప్రజాస్వామ్య పండుగలో అందరూ భాగస్వాములు కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బుధవారం ఆమ్ ఆద్మీ పార్టీని లక్ష్యంగా చేసుకున్నారు. ఓ పక్క స్వచ్ఛమైన రాజకీయాల గురించి మాట్లాడుతూ అతిపెద్ద కుంభకోణం ఎవరు చేశారో ఓటు వేసేటప్పుడు ఢిల్లీ ప్రజలు గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు. తమ పార్టీకి ఓటు వేయడం ద్వారా ప్రజల హక్కులు తిరిగి పొందుతారని, రాజ్యాంగం బలోపేతం అయ్యి ఢిల్లీ మళ్లీ ప్రగతి పథంలో పయనిస్తుందని రాహుల్ అన్నారు. న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలోని నిర్మాణ్ భవన్ పోలింగ్ కేంద్రంలో ఉదయం కాంగ్రెస్ నాయకుడు ఓటు వేశారు. 'నా ప్రియమైన ఢిల్లీ సోదర సోదరీమణులారా' అని సంభోదిస్తూ రాహుల్ గాంధీ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఢిల్లీ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. 'మీరందరూ ఈరోజే వెళ్లి ఓటు వేయమని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు మీ హక్కులను కాపాడుతుంది. రాజ్యాంగాన్ని బలోపేతం చేసి ఢిల్లీని తిరిగి పురోగతి మార్గంలో నడిపిస్తుంది. ఓటు వేసేటప్పుడు, కలుషితమైన గాలి, మురికి నీరు, చెడిపోయిన రోడ్లకు ఎవరు బాధ్యులో గుర్తుంచుకోండి.

# న్యూఢిల్లీలో పగ్గాలు బిజెపికే


## అన్ని సర్వేల్లోనూ బిజెపికే మొగ్గు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:**న్యూఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిచడంతో ఆయా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ విడుదల చేశాయి. ఢిల్లీ ఓటరు.. బీజేపీకి పట్టం కట్టినట్లు దాదాపు అన్ని సర్వేల్లో స్పష్టమైనట్లు ఈ ఎగ్జిట్ పోల్స్ ద్వారా వెల్లడవుతోంది. అయితే కేకే సర్వే మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీ ఢిల్లీలో మళ్లీ వరుసగా అధికారాన్ని చేపడుతోందంటూ తన సర్వేలో స్పష్టం చేసింది. కానీ చాణక్య స్టాటజీస్, పీపుల్స్ పల్స్, రిపబ్లిక్ పి మార్క్ మాత్రం బీజేపీదే హస్తిన పీఠమని వెల్లడించింది. 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీకి ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఇప్పటి వరకు 58.20 మేర పోలింగ్ శాతం నమోదయింది. అలాగే పోలింగ్ కేంద్రం వద్ద క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు హక్కు వినియోగించుకొనే అవకాశాన్ని ఎన్నికల సంఘం అధికారులు కల్పించారు. పీపుల్స్ పల్స్- కొడిమో సంస్థల సంయుక్త ఎగ్జిట్‌పోల్ సర్వే ప్రకారం.. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో బీజేపీ జెండా ఎగరనుందని స్పష్టం చేసింది. ఈ సర్వేలో బీజేపీ 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్‌తోపాటు ఇతరులకు చోటు దక్కదని స్పష్టం చేసింది. అయితే ఢిల్లీలోని మహిళా ఓటర్లు మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి జైకొట్టినట్లు పీపుల్స్ పల్స్ కొడిమో వెల్లడించింది. చాణక్య స్టాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాలు, ఆప్ 25 నుంచి 28 స్థానాలు, కాంగ్రెస్ పార్టీ 2 నుంచి 3 స్థానాలు, పీపుల్స్ పల్స్: బీజేపీ 51 నుంచి 60, ఆప్ 10

### తెలంగాణలో అనూహ్యంగా

## పెరిగిన ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలం గాణలో ఒక్కసారిగా ఉష్ణోగ్రతలు పెరిగాయి. ఫిబ్రవరిలోనే వేసవిని తలపించేలా ఎండలు మండుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో తేమ శాతం తగ్గడంతో ఎండలు పెరిగాయని.. 32 నుంచి 36 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు అధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలిపింది.

# హరీష్ రావుకు హైకోర్టులో ఊరట

## 12 వరకు అరెస్ట్ చేయొద్దని ఆదేశం



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్?తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది.

# బంగారం ధరలు పరుగు

## రోజువారీగా వరుసగా పెరుగుదల

### ధర 86,240 రూపాయలకు చేరిక



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** బంగారం ధరలు ఆల్ టైం రికార్డు ధరకు చేరుకున్నాయి. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధరపై బుధవారం 1040 రూపాయలు పెరిగింది. దీంతో.. రికార్డ్ స్థాయిలో బంగారం ధర 86,240 రూపాయలకు చేరుకుంది. 22 క్యారెట్ల బంగారం ధర కూడా950 రూపాయలు పెరిగి 78,100 నుంచి 79,050 రూపాయలకు ఎగబాకింది. బంగారం ధరలు పెరుగుతున్న తీరు చూస్తుంటే ఫిబ్రవరి నెలాఖరు నాటికే తులం బంగారం ధర 90 వేల మార్క్?ను దాటిపోవచ్చని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత పదిరోజుల్లో బంగారం ధర జనవరి 27, జనవరి 28, ఫిబ్రవరి 3న మాత్రమే తగ్గింది. మిగిలిన ఏడు రోజుల్లో ఫిబ్రవరి 2న బంగారం ధరలు స్థిరంగా ఉన్నాయి. వరుసగా కాకపోయినా బంగారం ధరలు ఆరు రోజులు అమాంతం పెరిగి ప్రస్తుతం పసిడిని అత్యంత ప్రియమైందిగా మార్చేశాయి.జనవరి 27న హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర 82,250 రూపాయలు.

# మళ్లీ స్పీడ్‌పెంచిన హైడ్రా

## ఔటర్‌రింగ్ రోడ్డు వద్ద ప్రహరీల కూల్చివేత



**హైదరాబాద్,ఫిబ్రవరి5:** కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. బుధవారం శంషా బాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడ లను హైడ్రా అధికారులు కూల్చివేశారు. సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను తెల్లవారుజామున కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వ కుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. హైడ్రా అధికారుల తీరుపై న్యాయపోరాటం చేస్తామని బాధితులు ప్రకటించారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి. ఉందాసాగర్‌లో వ్యర్థాలు పోస్తున్న నాలుగు టిప్పర్లు, పోసిన మట్టిని వెంటనే చదును చేస్తోన్న ప్రొక్లెయినర్‌నూ పట్టుకున్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మేడారం చిన్న జాతరకు నేడు అంకురార్పణ



**ములుగు:** జిల్లాలోని మేడారం చిన్నజాతరకు నేడు అంకురార్పణ చేయనున్నారు. వనదేవతల జాతర సందర్భంగా ఆలయ శుద్ధి నిర్వహించనున్నారు. మినీ జాతరకు ముందు జరిగే సంప్రదాయ పూజల్లో భాగంగా గుడిని శుద్ధి చేయనున్నారు. దీంతో చిన్నజాతర కోలాహలం మొదలు కానుంది. కాగా.. ఈ నెల 12 నుంచి 15 వరకు చిన్న జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అక్కడ ఏర్పాట్లు చేస్తోంది.

# ఈ నెల 19నుంచి శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు



**శ్రీశైలం:** ఏపీలోని శ్రీశైలంలో మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 19 నుంచి మార్చి 1వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫిబ్రవరి 23న బ్రహ్మోత్సవాల్లో సీఎం చంద్రబాబు పాల్గొని మల్లన్న స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. 11 రోజులు పాటు సాగే ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అన్ని విభాగాల అధికారులను ఈవో ఆదేశించారు.

# శభాష్ కానిస్టేబుల్ అలీ

**వరంగల్ :** ఇతర రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడుతున్నముఠాల సమాచారం అందజేస్తూ నిందితులను పట్టుకోవడానికి సహకరిస్తున్న క్రైమ్ వింగ్ కానిస్టేబు ల్ మీర్ మహ్మద్ అలీకి తిరువనంతపురం ,కొచ్చి, వికారాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ప్రశంస పత్రాలు పంపించారు. వీటిని కమిషనరేట్లో సీపీ అంబర్ కిశోర్ ఝా బుధవారం అలీకి అందిజేశారు . నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్లో



క్రైమ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న మీర్ మహ్మద్ అలీ జాతీయ స్థాయి క్రైమ్ విభాగానికి అనుబంధంగా ఉన్న వాట్సాప్ గ్రూప్లో సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఈ గ్రూప్లో ఉన్న అంతర్ రాష్ట్ర పోలీసులతో సంబం ధాలు కొనసాగిస్తూ నేరం ఎక్కడా జరిగిన వెంటనే స్పందిస్తూ నేర పరిశోధనకు అవసరమైన సలహాలు అందించేవారు. ఇందులో భాగంగా ఇటీవల కొచ్చి ప్రాంతంలో దృష్టి మరల్చి బంగారం షాపుల్లో చోరీలకు మహారాష్ట్ర కు మహిళా ముఠా గా గుర్తించి కొచ్చి పోలీసులకు అలీ సమాచారం ఇవ్వగా, తిరువనంతపురం, వికారాబాద్ జరిగిన దొంగతనాల్లో నిందితులను గుర్తించి సంబంధించిన పోలీస్ అధికారులకు అలీ సమాచారం ఇవ్వడంతో పోలీసులు నిందితులను పట్టుకొని పెద్ద మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగింది. . అలీ సమాచారం ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకుని రిమాండ్కు తరలించారు.దీనితో తిరువనంతపురం పోలీస్ కమిషనర్ కిరణ్ నారాయణ్, కొచ్చి పోలీస్ కమిషనర్ సుదర్శన్ తోపాటు వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి వరంగల్ క్రైమ్ వింగ్ కానిస్టేబుల్ అలీని అభినందిస్తూ ప్రశంస పత్రాలు పంపించారు. కాగా, అలీని మట్టెవాడ ఇన్స్ స్పెక్టర్ గోపి వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు

# మహిళా శక్తి ఈవెంట్ ప్లానర్ రావుల మానస అభివృద్ధి పనులను లడఖ్ టీమ్ వారి సందర్శన...



**వరంగల్ జిల్లా న్యూస్ 9 ప్రతినిధి, నర్సంపేట డివిజన్,** నర్సంపేటలో మహిళా శక్తి ఆధ్వర్యంలో నీతం ఇనిస్టూట్ లో శిక్షణ తీసుకొని వ్యాపారం ప్రారంభించిన రావుల మానస, పిడిఎమ్ మహిళా శక్తి ఈవెంట్ ప్లానర్ రావుల మానస ని వారి అభివృద్ధి పనులను సందర్శించిన మన భారతదేశం నుండి కార్గిల్ యందు లడఖ్ అనే ప్రాంతం వారు, లడాక్ టీమ్ గా తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళా అభివృద్ధి కార్యక్రమాలని చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నీలవేణి, ప్రగతి గ్రామ సంఘ%శీ% అధ్యక్షురాలు కంపెలి వీణ, శివాని, గ్రామ సంఘం సహాయకురాలు(వి ఓ ఏ) భాగ్యలక్ష్మి, అరుణ క్లస్టర్ కోఆర్డినేటర్ కె,యాకూబ్ 30 సంఘాల ప్రతినిధులు హాజరైనారు. లడక్ బృందానికి శిక్షణ ఇచ్చిన వారు తెలుగులో ట్రాన్స్లేషన్ చేసిన వారు ఇసంపెల్లి శ్రీనివాస్, బేతి యాదగిరి, సోమ వెంకటరావు ఖమ్మం వారు హాజరైనారు.

# సహస్త్ర పాఠశాల భవనం బిల్డింగ్ పై నుండి కిందికి దూకి పదవ తరగతి విద్యార్థి ఆత్మహత్య.!

### ప్రిన్సిపాల్ తిట్టాడని మనస్థాపన చెందిన విద్యార్థి నీరజ్..!



**షాద్ నగర్ :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ప్రైవేట్ సహస్త్ర స్కూల్ భవనం పై నుండి అదే పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న నీరజ్ అనే విద్యార్థి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. పాఠశాలలో పదో తరగతి చదువుతున్న నీరజ్ మల్లికార్జున కాలనీకి చెందిన మరో విద్యార్థి బాల్కనీలో సాయంత్రం సమయంలో ఏదో మాట్లాడుతుండగా ప్రిన్సిపల్ ఇరువురిని తన గదిలోకి పిలిచి తీవ్రంగా మందలించినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన నీరజ్ టాయిలెట్ కోసం వెళ్తున్నట్లు చెప్పి అక్కడే భవనం పైకి ఎక్కి మొదటి అంతస్తు నుండి దూకాడు. భవనం పై నుండి కింద పడిన అపస్మారక స్థితికి చేరుకున్నాడు అయితే విద్యార్థిని మెరుగైన చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా నీరజ్ అప్పటికే చనిపోయాడు. ప్రస్తుతం సహస్త్ర పాఠశాల వద్దకు కుటుంబ సభ్యులు, తదితరులు చేరుకొని ఘటనపై ఆరా తీస్తున్నారు ప్రిన్సిపల్ నిర్వాకం వల్లే విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడనీ కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు ..

# జిల్లా వెబ్ సైట్ నందు పూర్తి వివరాలు పొందుపరచాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని /పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత,ఫిబ్రవరి-5(న్యూస్ 9):**పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని ఎన్ఐసి వారికి జిల్లా అధికారులు అందజేసినచో జిల్లా వెబ్సైట్ నందు పొందుపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులకు సూచించారు. బుధవారం సమీకృత జిల్లా సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్లు జే.అరుణ శ్రీ,, డి. వేణు తో కలిసి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు అందించే సమాచారాన్ని ప్రతి సోమవారం వెబ్సైట్ నందు అప్డేట్ చేయడం జరుగుతుందని కలెక్టరేట్ లో ఏర్పాటు చేసే హెల్ప్ డెస్క్ కు జిల్లా అధికారులు తమ యొక్క కార్యాలయం ద్వారా నిర్వహించే స్కీమ్స్, ఉద్యోగ ప్రకటనలకు సంబంధించిన బ్రోచర్లను, సమాచారాన్ని అందించిన చో హెల్ప్ డెస్క్ నందు డిస్ప్లే చేయడం జరుగుతుంది. అదేవిధంగా తమ కార్యాలయంలో పనిచేసే ఉద్యోగి యొక్క ఫోన్ నెంబర్ ను హెల్ప్ డెస్క్ కు అందించాలని,పాత పెండింగ్ ఫైల్స్, పనిచేయని ఎలక్ట్రానిక్ వస్తువులను డిస్పోజ్ చేయాలని, ప్రతి కార్యాలయంలో అధికారి, సిబ్బందికి సంబంధించి వారి యొక్క పేరు హోదాతో కూడిన నేమ్ ప్లేట్లను తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. ఎం.ఎల్.సి ఎలక్షన్ కు సంబంధించి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ట్రాన్స్పోర్ట్ బ్యాలెట్ పేపర్స్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్ లకు సంబంధించిన ప్రణాళికను ఇప్పటినుండే రూపొందించుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ. గంగయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నాగారం లో ఆత్మహత్యల నివారణ అవగాహన సదస్సు

### డాక్టర్ అన్న ప్రసన్న కుమారి



**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 05(న్యూస్ 9):**
మంథని మండలంలోని నాగారం గ్రామంలో గత కొన్ని నెలలుగా జరిగిన ఆత్మహత్యల నేపథ్యంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆత్మహత్య ల నివారణ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య శాఖకు చెందిన ప్రోగ్రామ్ అధికారులు పాల్గొని వారి సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి అన్న ప్రసన్న కుమారి మాట్లాడుతూ.... లైవ్ అండ్ లెట్ లైవ్ లీవ్ గివ్ ఇయర్ టు అదర్స్ (మీరు బతకండి మరియు బ్రతకనీయండి అందుకు ఇతరుల బాధలను వినండి ,) గివ్ టైం టు యువర్ బిలవుడు వన్స్ (మీ ప్రియమైన వారి కోసం మీ సమయాన్ని వెచ్చించండి), వారు బతికున్నప్పుడే వారి బాధలను అర్థం చేసుకోండి వారి కోసం మీ వద్ద ఉంటే డబ్బును ఖర్చు చేయండి వారి అవసరాలు తీర్చండి వారికి ఆత్మస్థైర్యాన్ని కల్పించండి అని అన్నారు. సమస్యలు వస్తే కుటుంబంలోని అందరూ కూర్చొని మాట్లాడుకోండి ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుంది అని అన్నారు. విద్యార్థులు పరీక్షలో ఉత్తీర్ణులు కాకుంటే మరి ఒకసారి పరీక్ష రాయవచ్చు లేదా ఇతర రంగాలను ఎన్నుకొని ఉన్నత స్థానాలకు పోవచ్చు అని అన్నారు.మీ ప్రియమైన వారి కష్టాలను అర్థం చేసుకొని , సహానుభూతి కల్గి యుండండి. వారికి టైం ఇవ్వండి. ఈ కాలం లో టి.వి. మొబైల్ తో గడుపుతూ సమయాన్ని కుటుంబ సభ్యులకు కేటాయించడం లేదు. పిల్లలను ప్రేమగా చూసుకోవడమే కాకుండా వారిని సమస్యలను ఎదుర్కొనేలా పెంచాలి అన్నారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కాదు, ఆత్మహత్యలకు మానసిక ఆరోగ్య ఆర్థిక సమస్యలే మూలమని, తప్పు చేసినప్పుడు గాని పరువు పోయినప్పుడు గాని అనవసరంగా కృంగిపోకుండా దాన్ని సరిదిద్దుకునే ప్రయత్నం చేయాలి, వాటికి ఆత్మహత్య పరిష్కారం కాదు అలా చేసుకొని తల్లిదండ్రులకు పిల్లలకు కుటుంబ సభ్యులకు ఆత్మ క్షోభ మిగిల్చకూడదు అని అన్నారు. ఏమైనా మానసిక సమస్యలు ఏర్పడినచో ఉచిత సలహాల కొరకు 14416 అను టోల్ ఫ్రీ నెంబర్ 24 గంటలు అందుబాటులో ఉంటుంది దీనికి అవసరమైనచో ఫోన్ చేయవచ్చునని శిక్షణ పొందిన నిపుణులు సలహాలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ శ్రీరామకృష్ణ , తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రమాదాలను నివారించండి..

### -ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు ఎం.సుధాకర్ విజ్ఞప్తి



**తిరుపతి,ఫిబ్రవరి 5 (న్యూస్9 ప్రతినిధి)** విద్యుత్ సబ్ స్టేషన్లలో పనిచేస్తున్నటువంటి కార్మికులు ఇన్సూరెన్స్ లేని ప్రదేశాల్లో మరమ్మతులు చేస్తూ ప్రమాదాలకు గురవుతుండడంతో.. వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. కావున క్షేత్రస్థాయిలో ఈ ప్రమాదాలు జరగకుండా నివారించాలని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి-3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. సుధాకర్ ఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూములు ఇచ్చినటువంటి రైతులు, మూడు దశాబ్దాలకు పైగా విద్యు త్ సంస్థలో విధులు నిర్వహిస్తున్నటువంటి కార్మికులను అన్ స్కిల్డ్ నుండి పదోన్నతి ఇవ్వాలని విద్యుత్ కార్మిక సంఘాలు కోరగా, విద్యుత్ యాజమాన్యం వారికి ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు.వేతనం తక్కువైనా కూడా విధులు నిర్వహిస్తున్నటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ లను డివిజన్స్ స్థాయిలో వారిని వినియోగించుకుంటూ, పొరపాటు జరిగినప్పుడు జీతాలు కట్ చేస్తూ,వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని,దీనిని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. ప్రధానంగా సబ్ స్టేషన్ లలో వాచ్మెన్ లేకపోవడం,స్కిల్డ్ కార్మికుడు ఒక్కడే ఉండడం కారణంగా ప్రజలకు,అధికారులకు మధ్య నలిగిపోతూ సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నచిన్న కర్మాగారాలకు సైతం వాచ్మెన్ నియామకం జరుగుతోంది.కానీ కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మిస్తున్నటువంటి సబ్ స్టేషన్ లలో స్కిల్ కార్మికులతో విధులు నిర్వహించడం ఏ విధంగా కరెక్టో ఆలోచించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తిరుమల పర్యటన విచ్చేసినప్పుడు విద్యుత్ కార్మికుల వినియోగానికి క్షేత్రస్థాయిలో అధికారుల మధ్య అవగాహన లేకుండా కార్మికులకు పని భారం పెరిగి వారు ఒత్తిడికి గురవుతున్నారని బాధపడ్డారు. క్షేత్రస్థాయిలో ఇంజనీర్ల బృందం,డిపార్ట్మెంట్ ఓ అండ్ ఎం స్టాఫ్ అందరు ఉన్నారు.కానీ.. విద్యుత్ కార్మికులకు మాత్రమే విధులకు హాజరు కాలేదని వేతనాలు కట్ చేయడం సమంజసం కాదన్నారు. విద్యుత్ యాజమాన్యం విద్యుత్ సబ్ స్టేషన్లలో మాత్రమే కార్మికులను నియామకం చేసుకుంటే..వీరు మాత్రం గౌరవ ప్రభుత్వ పెద్దల పేరుతో కార్మికులకు పని భారాన్ని పెంచి పెద్దలపట్ల వ్యతిరేక భావాన్ని కలగజేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ క్షేత్రస్థాయిలో పూర్తిగా పరిశీలించి కార్మికుల యొక్క విధివిధానాలను పూర్తిగా రూపకల్పన చేయాలని సుధాకర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ చిత్తూరు జనరల్ సెక్రెటరీ దివాకర్ రెడ్డి,తిరుపతి ఆపరేషన్ ప్రెసిడెంట్ గుణ,తిరుపతి ఆపరేషన్ సెక్రటరీ చంద్ర, డివిజన్ కార్మికులు గోపి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రవాణా రంగంలో సేవలు చేయడం..గొప్ప విషయం

### -మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అటికా నాజ్



**తిరుపతి,ఫిబ్రవరి 5 (న్యూస్ 9 ప్రతినిధి)** మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నారని, ఏ క్రమంలో రవాణా రంగంలో సైతం కండక్టర్లుగా సేవలు చేయడం గొప్ప విషయమని ప్రాంతీయ రవాణా కార్యాలయపు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అటికానాథ్ కొనియాడారు. బుధవారం స్థానిక రీజనల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరుగుతున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రయాణికులకు సురక్షిత మరియు భద్రతతో కూడుకున్నటువంటి ప్రయాణాన్ని అందించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మహిళా కండక్టర్లతో అవగాహన కార్యక్రమాన్ని ఆర్టీసీ తిరుపతి జిల్లా ప్రజా రవాణా అధికారి జి.నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంవిఐ అటికా నాజ్ మాట్లాడుతూ.. ఒక మనిషి ప్రాణం అన్నింటికంటే చాలా విలువైనదని, కాబట్టే విధులకు గాని మరి ఏ ఇతర కారణాల నిమిత్తం ప్రయాణం చేసేటప్పుడు ద్విచక్ర వాహనం అయితే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కారు డ్రైవింగ్ చేసేవారు అయితే సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. యువకులు ఎక్కువగా బైక్ ప్రమాదాలలో మరణిస్తున్నారని, ముఖ్యంగా వారి పిల్లలకు బైక్ ఇచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపడానికి తల్లిదండ్రులు అనుమతించకూడదని స్పష్టం చేశారు. బస్సు ప్రమాదాలను నివారించడానికి ప్రయాణికులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు అదే విధంగా బస్సును డ్రైవర్ రివర్స్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనానికి గాని లేదా ఆటోలో గానీ లేదా వారి బస్సులోనే గాయపడిన వ్యక్తిని సమీప హాస్పిటల్కు తక్షణం తీసుకెళ్లాల చర్యలు తీసుకోవాలన్నారు. అలా తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన వారికి ప్రభుత్వం స్కీం ఫర్ గుడ్ సమ్మరిటన్ అనే పథకం ద్వారా ఐదు వేల రూపాయలు పారితోషికంగా బహుమానం అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఆర్టిసి డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ పి. విశ్వనాథ్, తిరుపతి డిపో మేనేజర్ టి.బాలాజీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్లు కళ,చాందిని పాల్గొని మహిళా కండక్టర్లకు ప్రమాదాల నివారణ పై తగు సూచనలు సలహాలు అందజేశారు.

# మావోయిస్టులు అజ్ఞాతం వీడి.. జనజీవన స్రవంతిలో కలవండి

### పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్



**మంథని / రామగుండం, చేరాలరవీందర్ ఫిబ్రవరి 05( న్యూస్ 9):** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లతో కలిసి బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామం వెళ్లి జాడి భాగ్య ఏ పుష్ప , జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మ తో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుత స్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై సీపీ అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసు అధికారులు అందజేశారు. ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. జాడి పుష్ప , జాడి వెంకటి లు మావోయిస్టు దంపతులు 1999 లో అజ్ఞాతంలోకి వెళ్లడం జరిగింది.
ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని ,లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాం లను కోరడమైనది. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుండి మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని. ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఇటీవల కాలంలో అనేక మంది మావోయిస్టులు పోలీసుల ఎదురు కాల్పుల్లో హత మయ్యారని, అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ తో పాటు
ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు అందేలా కృషిచేస్తామని సీపీ హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి భాస్కర్, బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ ఆఫజలొద్దీన్, తాళ్ళగురిజాల ఎస్ఐ రమేష్,, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం...



**వరంగల్ జిల్లా( న్యూస్ 9 ) ఫిబ్రవరి 05,** నర్సంపేట డివిజన్, బీసీ హక్కు ల సాధన సమితి నర్సంపేట కన్వీనర్ మహాదేవుని జగదీష్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించి బీసీ సంఘాలకు న్యాయం చేయాలని నినాదాలతో ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో పీ.ఉమారాణి కి వినతి పత్రం అందజేసారు. అనంతరం మహాదేవుని జగదీష్ మాట్లాడుతూ....భారతదేశంలో బ్రిటిష్ వారు 1931 సంవత్సరంలో చేసిన కుల జన గణన తప్ప స్వాతంత్రం అనంతరం ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కుల గణన చేపట్టలేదని 2011 సంవత్సరంలో చేపట్టిన జనాభా లెక్కలు ఉన్నాయని ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో బీసీలకు 50% రిజర్వేషన్ అమలు చేయాలని చట్ట సభలో బడ్జెట్లో బీసీల వాటా బీసీలకు దక్కాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్స్ఓర్స్ సాంబయ్య, ఆకారపు మోహన్, షేర్ల శ్రీనివాస్, కూచన రవీందర్, ఇల్లందుల సాంబయ్య, వెంకన్న , అనూష, అరుణ ,పద్మ స్వప్న, రాజు,పాల్గొన్నారు

## మాలలకు అన్యాయం జరిగితే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు....

**మాల మహానాడు నాయకులు..**



**మంథని,చేరాలరవీందర్ నేత,ఫిబ్రవరి 05( న్యూస్ 9)** తెలంగాణ ప్రభుత్వం శాసన సభలో 2025, ఫిబ్రవరి 04 వ తేదిన ప్రవేశ పెట్టిన ఎస్సి వర్గీకరణ రిపోర్ట్ ను జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం తరపున పూర్తి అసహనం వ్యక్తం చేయడం జరిగింది.గత ఏడాది ఆగస్టు 1వ తేదీన సుప్రీం కోర్టు ధర్మసనం జస్టిస్ డీవై చంద్ర చూడ్ మరియు 6 గురు న్యాయమూర్తులు విలువరించిన తీర్పు ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుల గణన సర్వే ప్రకారం కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో నిర్వహించిన 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్సి వర్గీకరణ చేయడం తీవ్ర అన్యాయానికి గురి చేయడం జరిగింది. 2023లో కాంగ్రెస్ పార్టీ తుక్కుగూడ ఎస్సి డిక్లరేషన్లో ప్రకటించిన విధంగా వెంటనే ఎస్సి రిజర్వేషన్లను 18% శాతంకు పెంచి 2024 లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ డా. షేమిమ్ అక్తర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ రిపోర్ట్ ఆధారంగా మరియు సమగ్ర ఇంటింటి కుల గణన డేటా ప్రకారం పెరిగిన ఎస్సి జనాభా అనుగుణంగా సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం ఎస్సి 59 కులాలు ఏ కులం ఇంకో కులానికి ఉప /అనుబంధ కులం కాదు కాబట్టి 59 కులాలను ప్రత్యేక కులాలుగా గుర్తించి అత్యంత వెనుకబాటు మరియు జనాభా ఆధారంగా ఎస్సి వర్గీకరణ చేపట్టాలని జాతీయ మాల మహానాడు మంథని నియోజకవర్గం తరపున డిమాండ్ చెయ్యడం జరిగింది.

ఒకవేళ 2025, ఫిబ్రవరి 04 వ తేదీన శాసన సభలో ప్రకటించిన వర్గీకరణ అంశంను పునః సమీక్షించకుండ ఏక పక్షంగా ఎస్సి వర్గీకరణ అమలు చేసి మాలలకు అన్యాయం చేస్తే మాల సమాజం నుండి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవడం తప్పదని హెచ్చరించడం జరిగింది. గత 75 సంవత్సరాలనుండి కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటున్న మాలలను కాంగ్రెస్ పార్టీ విస్మరించడం బాధాకరం. తదుపరి కార్యాచరణలో భాగంగా ప్రభుత్వం పై ప్రత్యేక్ష పోరాటాలతో పాటు, న్యాయ పోరాటాలకు సిద్ధం కావాలని మాల సమాజానికి పిలుపునిస్తు పత్రిక ప్రకటన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు గౌరవ అధ్యక్షులు కొవ్వూరి రాజలింగు,మండల ఉపాధ్యక్షులు బండారి సమయ్య, మాల మహానాడు నాయకులు, పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**– అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్**



**మంథని, చేరాలరవీందర్, ఫిబ్రవరి 05( న్యూస్ 9):** మహిళలు స్వశక్తితో ఉపాధి అవకాశాలు అందుకొని ఆర్థికంగా ఎదగాలని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో ఉషా ఇంటర్నేషనల్ కంపెని, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఇంట్లో ఉండి ఉపాధి పొందుతూ అనేకులకు ఉపాధి కల్పిస్తూ ఆర్థికంగా ఎదగాలని మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే ఆర్థిక పరిపుష్టి సాధిస్తారని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మహిళలు ఎం.ఎస్.ఎం.ఈ రిజిస్ట్రేషన్ పొంది ముద్ర లోన్లు అందుకొని పారిశ్రామికవేత్తలు ఎదగాలని ఆయన కోరారు. తొమ్మిది రోజులపాటు కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 15 మంది మహిళలకు ధ్రువీకరణ పత్రం తో పాటు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఫీల్డ్ ఆఫీసర్ చాపర్తి రవీందర్ అధ్యక్షత వహించగా కుట్టు శిక్షకురాలు కవిత తో పాటు అందే రమేష్, అజ్మీరా దయారాజ్, దూడ మహేష్, గద్దల రాజేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలపై పోరాటాలను ఉధృతం చేస్తాం

**వ్యకాస జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని, ఫిబ్రవరి 05(న్యూస్ 9):** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు,కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం సిఐటియు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో నిరసన తెలియజేశారు.ఈ సంద ర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాపెల్లి తిరుపతి, సీఐటీయూ నాయకులు చిప్పకుర్తి చందు మాట్లాడుతూ.... కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం రైతు ఉద్యమాలను పరిగణలోకి తీసుకోకుండా కనీస మద్దతు ధర చట్టం చేయటం లేదని బడ్జెట్లో వ్యవసాయానికి అతి తక్కువ నిధులను కేటాయించి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. కార్మికులకు ఉరి తాళ్లుగా మారిన నాలుగు లేబర్ కోడ్లు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని అన్నారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం చేయకుండా కూలీల బ్రతుకులను ఆగం చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొరెంకల సురేష్,అశోక్,శేఖర్, భాగ్య,పోచమ్మ, గట్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్ కు నిరసనగా జిన్నారం మండల బి ఆర్ స్ పార్టీ నాయకుల మీడియా సమావేశం



**సంగారెడ్డి :** గుమ్మడిదళ మండలం ప్యారానగర్ లో ఆర్ధరాత్రి హైడ్రమా సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదళ మండలం ప్యారానగర్ లో నూతనంగా నిర్మిస్తున్న డాంపుయర్డు విషయం పై గుమ్మడిదళ మండలం బి ఆర్ స్ పార్టీ నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ కు నిరసనగా జిన్నారం మండలం బి ఆర్ స్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ప్యారానగర్ లో దంపూయార్డు పనులను తక్షణమే ప్రభుత్వం విరామించుకోవాలి అని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిన్నారం వెంకటేష్ గౌడ్ గారు, జిన్నారం మండలం బి ఆర్ స్ పార్టీ అధ్యక్షులు రాజేష్, శివరాజ్, ఆంజనేయులు, నరేందర్,డైరెక్టర్ మోహన్,బోజి రెడ్డి, సింహ రెడ్డి, శ్రీధర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,మంద రమేష్,బ్రమేదర్ గౌడ్, నర్సింగ రావు, రాము, సత్యనారాయణ గౌడ్, బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కారుణ్య నియామకాలు చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కార్దే

**ఎర్రజెండా పార్టీలు కాంగ్రెస్ సర్కార్ను నిలదీయాలే**
**నమ్మినోళ్లనే మోసం చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**
**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని,చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 05 (న్యూస్ 9):** ఎన్నికల్లో గెలుపొందేందుకు అనేక మాటలు ఇస్తే ఆ మాటలు నమ్మి ఓట్లేసి గెలిపిపించినోళ్లను ఒక్క క్షణం ఆలోచించించకుండా సీఎం రేవంత్రెడ్డి మోసం చేస్తున్నారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మారుపేర్లతో ఉన్న సింగరేణి కార్మికుల పిల్లలు న్యాయం కోసం గోలేటి నుంచి కొత్తగూడెం వరకు చేపట్టిన పాదయాత్ర మంథనికి చేరుకోగా స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో వారికి స్వాగతం పలికి సంపూర్ణ మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అనాదిగా సింగరేణి సంస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు చూస్తున్నాయని, గతంలో టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి సంస్థను మోసం చేసి దగా చేసిందన్నారు. సంస్థలో ఎవరో క్లర్క్ చేసిన తప్పుకు సింగరేణి కార్మికుల పిల్లలు భరించడం అన్యాయమని ఆయన అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సభలో పాల్గొన్న సీఎం రేవంత్రెడ్డి ఈ సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. విజిలెన్స్ డిపార్డ్మెంట్లో చిన్న సవరణలు చేస్తే సమస్య పరిష్కారం అవుతుందని, సింగరేణి కార్మికుల పిల్లల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కారుణ్య నియామకాలను తొలగిస్తే కేసీఆర్ ప్రభుత్వం పునరుద్దరించిందని, అనేక సమస్యలకు పరిష్కారం చూపిందన్నారు. అయితే ఒకటి రెండు సమస్యలు మిగిలిపోయాయని, వాటిని కాంగ్రెస్ సర్కార్ పరిష్కరిస్తుందని నమ్మి అవకాశం ఇచ్చారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత సీఎం రేవంత్రెడ్డిపై ఉందన్నారు. అయితే కార్మికుల పక్షాన నిలబడిపోరాటం చేయాల్సిన ఎర్రజెండా పార్టీలు ఈ విషయంపై నోరుమెదపకపోవడం బాధాకరమన్నారు. ఆకలి ఉన్నోళ్ల పక్షాన పోరాటం చేసే సీపీఐ, సింగరేణిలో గుర్తింపు పొందిన ఏఐటీయూసీలు కార్మికుల పిల్లల పక్షాన ఉండాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్పార్టీ ప్రభుత్వంను నిలదీయాలని ఆయన అన్నారు. అలాగే సింగరేణి సీఎండీ సైతం ఆకలి తెలిసిన బిడ్డగా కార్మికుల పిల్లల గురించి ఆలోచన చేయాలని, వెంటనే స్పందించి న్యాయం చేయాలన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మికుల పిల్లలు చేస్తున్న పోరాటానికి తాను అండగా ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి మంత్రి శ్రీధర్ బాబు

**పద్మశ్రీ మందకృష్ణ లకు పాలాభిషేకం... మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మంథని,చేరాలరవీందర్ నేత,ఫిబ్రవరి 05(న్యూస్ 9):**మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఏబిసిడి వర్గీకరణ 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీ 2025, ఫిబ్రవరి 04 వ తేదిన అసెంబ్లీలో తీర్మానించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ అదే విధంగా మాదిగలకు రిజర్వేషన్లను కూడా తొమ్మిది శాతం పెంచినందుకు గాను బుధవారం మంథని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ లకు పాలాభిషేకం చేసి స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది. మాదిగలు ఏదైతే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే మాకు వర్గీకరణ జరుగుతుందని నమ్మి ఓట్లేసి ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఏర్పడడానికి సహకరించారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శాసనమండలి మరియు శాసనసభ్యులు అందరు కూడా ముక్తకంఠంతో ఏబిసిడి వర్గీకరణ చేయడానికి మద్దతు ఇచ్చినందుకు గాను అందరికీ మంథని నియోజక వర్గ మాదిగల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ముఖ్యంగా మంథని నియోజక వర్గా మాదిగల చైతన్యంలో అభివృద్ధిలో ఎప్పుడూ నిత్యం మాదిగల వెంట ఉంటూ వారిని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ మా విజయంలో ప్రధాన పాత్ర పోషించిన మంత్రి దుద్ధిళ్ల శ్రీధర్ బాబు కు ఈ నియోజకవర్గ మాదిగల అందరూ కూడా జీవితకాలం రుణపడి ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తూ ఈ కార్యక్రమానికి సబ్బండ వర్గాలు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు వారికి పేరుపేరునా ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంతెన సత్యం, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూడిద శంకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వొడ్నాల శ్రీనివాస్, అక్కపాక సంపత్, కాజీపేట బాపు, వేల్పుల రాజు,కర్ణ కృష్ణ,తోకల మల్లేష్,మంతెన లింగయ్య,కుదుదుల వెంకన్న, దొరగొర్ల శ్రీనివాస్, రావికంటి సతీష్, కొక్కుల బుమయ్య, కిషన్ జి, కొయ్యల మొండి, అక్కపాక సదానందం, దొడ్డ రాజేశ్వర్ రావు, మంతెన శ్రీనివాస్, నాగేల్లి జానీ, సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ 2011 జనాభా లెక్కల ఆధారంగా కాకుండా తాజా అధ్యయనం ద్వారా అమలు చేయాలి

**బుడగ బేడ జంగాల జన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు.**



**హైదరాబాద్ 05 ఫిబ్రవరి(న్యూస్ 9)** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ లను 2011 జనాభా లెక్కల ఆధారంగా వర్గీకరణ చేశారని దీనివల్ల బేడ బుడగ జంగాల ఉప కులాలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని తెలియజేస్తూ బీసీలకు 2024 కుల గణన ఆధారంగా ఆ సమాజిక వర్గానికి ఏరకంగైతే వర్గీకరణ చేస్తున్నారో అదే రకంగా ఎస్సీ రిజర్వేషన్ అమలయ్యే విధంగా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది.అదే విధంగా బేడ బుడగ జంగాల ఉపకులాలకు మూడు శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలియజేస్తూ ఈ అంశాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజానరసింహను గురువారం కలిసి బేడ బుడగ జంగం జన సంఘం తరపున తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు వినతి పత్రం సమర్పించడం జరిగింది.

## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన రిపోర్టు ఓ పెద్ద బూటకం

**డి.ఎస్.పి దామరచర్ల మండల అధ్యక్షుడు గద్దల సైదులు...**



**దామరచర్ల 05 జనవరి:** నల్గొండ జిల్లా దామరచర్ల మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు గద్దల సైదులు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుల గణన రిపోర్టు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ వర్గాల ప్రజలకు తీరని అన్యాయం చేసి ఘోరమైన మోసం చేసే విధంగా ఉందని తీవ్రంగా విమర్శించారు.ఈ సందర్భంగా గద్దల సైదులు మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్రంలో 10% శాతం లేని అగ్రకులాల జనాభా ఉన్నదని అలాంటిది ఈ రిపోర్ట్ లో 16% శాతంగా చూపించారని అన్నారు 60 శాతంకి పైగా ఉన్న బీసీ జనాభాను తక్కువగా చూపించారని 20% ఉన్న ఎస్సీ జనాభాను తక్కువగా చూపించారని అలాగే 10% పైగా ఉన్న ఎస్టీ జనాభాను తక్కువగా చూపించి బిసి,ఎస్సీ,ఎస్టీ మైనార్టీ ప్రజలకు సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో తీరని అన్యాయం చేయడానికి ఒక పెద్ద కుట్ర పూరితమైన రిపోర్ట్ ను ప్రభుత్వం ప్రకటించిందని విమర్శించారు.ఈ కుల గణన సర్వేలో ముఖ్యంగా బీసీలు అత్యధికంగా అన్యాయానికి గురైనారని ఈ ప్రభుత్వం ప్రకటించిన ఈ రిపోర్టు ఓ పెద్ద బూటకమని 90% శాతం ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని అన్నారు.ఈ సర్వే రిపోర్ట్ ని ప్రభుత్వం రద్దుచేసి నూతన సర్వేను ప్రకటించాలని ధర్మ సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని తెలియజేయడం జరిగింది.

## మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఆఫీసర్స్ బృందం పర్యటన



**మంథని / జైపూర్, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 05( న్యూస్ 9):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గం జైపూర్ మండలంలోని ఇందారం గ్రామ పంచాయతీలో బుధవారం మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్ ఆఫీసర్స్ బృందం పర్యటించినారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామంలో మౌళిక అభివృద్ధి పనులను పరిశీలించి, ఎస్ హెచ్ జి సభ్యుల యొక్క స్థితిగతులను, ఎంటైరేగ్స్ , ఎస్ హెచ్ జి పథకాలలో వారి భాగస్వామ్యం, ఆర్థిక పురోగతి గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామంలో చేపట్టుచున్న రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణం, కంపోస్టు ఎరువు తయారీ విధానంను పరిశీలించి, క్రిమటోరియం, అంగన్వాడీ స్కూల్, హై స్కూల్స్,లను పరిశీలించి, గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడటం జరిగింది. ఈసందర్భంగా అధికారులు బృంద సభ్యులను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో చెన్నూర్ అగ్రికల్చర్ ఏ డి, ఎంపిడిఓ జి. సత్యనారాయణ, ఎంపిఓ శ్రీపతి బాపు రావు ఏపీఓ బాలయ్య, ఏపీఎం ఐకేపీ రాజ్ కుమార్ , పంచాయతి కార్యదర్శులు ఏ.సుమన్, ఏ.సత్యనారాయణ, పి.సురేష్, ఎస్ హెచ్ జి సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్య రంగాన్ని సంక్షోభం లోకి నెడుతున్న ప్రభుత్వాలు....

**- కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి విద్య వ్యాపారాన్ని అరికట్టాలి......**
**-భద్రాచలంలోపి.డి.ఎస్.యు. ఆధ్వర్యంలో విద్యార్థుల భారీ ర్యాలీ...**
**-పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్....**



**భద్రాచలం జిల్లా న్యూస్ 9 ప్రతినిధి, ఫిబ్రవరి 05,** దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాల ఫలితంగా ప్రభుత్వ విద్య రంగం పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నదని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ లు తెలిపారు. బుధవారం భద్రాచలం పట్టణంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్ లు మాట్లాడుతూ.... కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఓట్లు, సీట్లు, కుల,మత గణన లాంటి రాజకీయాలకు ఇస్తున్న విలువ ప్రభుత్వవిద్య రంగ బలోపేతానికి ఇవ్వటం లేదన్నారు. రాష్ట్రంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ రాక అనేక ఆర్థికపరమైన అవస్థలు పడుతుంటే లేక, నాణ్యమైన పరిశోధనలు జరుగక, పరిశోధక విద్యార్థులకు ఫెలోషిప్ లు లేక విద్యా వ్యవస్థ కుంటు పడుతున్నదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని దేశంలో కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి, విద్య వ్యాపారాన్ని అరికట్టాలని, ప్రభుత్వ విద్య వ్యవస్థ బలోపేతానికి కేంద్ర బడ్జెట్లో 10% ,రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్ ,ప్రొఫెసర్ పోస్టులన్నింటిని శాశ్వత ప్రతిపాదికన భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాలను హెచ్చరించారు. ఈ ర్యాలీ లో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళా కారులు ప్రదర్శించిన డప్పు డాన్స్ ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్ .యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, కాంపాటీ పృధ్వి, బి .భాస్కర్, నరేందర్, ఎస్.అనిల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయి, అఖిల్, ప్రవీణ్, కోశాధికారి సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, మహేందర్, వినోద్ సంధ్య, గణేష్, కావ్య, రమేష్, సీతారాం, రాకేష్, శివ, పాల్గొన్నారు.

## కుల గణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దు..

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**మంథని, చేరాలరవీందర్ నేత, ఫిబ్రవరి 05( న్యూస్ 9):**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కులగణనపై ప్రజల్ని తప్పుదోవ పట్టించొద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓ ప్రకటనలో కోరారు.ఇది రాజకీయాలు చేసేందుకు సరైన సమయం కాదంటూ ప్రతిపక్షాలకు హితవు పలికారు.కులగణన సర్వే ను అత్యంత పకడ్బందీగా నిర్వహించాం. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఇంటింటికెళ్లి వివరాలను సేకరించాం. ఆ సమాచారం ఆధారంగానే నివేదికను రూపొందించాం. కొందరు పనిగట్టుకుని నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు అని విమర్శించారు.అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే ను అశాస్త్రీయంగా నిర్వహించింది. పారదర్శకతకు పాతరేసి తప్పుల తడకగా నివేదికను తయారు చేసింది. సర్వే చేయించిన వారు ఆ వివరాలను ప్రజల ముందు పెట్టలేకపోయారు. శాసనసభలో పెట్టే సాహసం చేయలేదు. ఆ సర్వేకు ఎటువంటి ప్రామాణికత లేదు. అయినా దాని ప్రస్తావన 9 ఏళ్ల తర్వాత ఇప్పుడు తెస్తున్నారు. ఆ తప్పును మేం సరిదిద్దాం.కాంగ్రెస్ కు బీసీల పట్ల ఉన్న చిత్త శుద్ధిని నిరూపించుకుంటాం. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఈ మాట చెప్పగలవా అంటూ ప్రశ్నించారు..?'రెండు దఫాలుగా అధికారంలో ఉన్న బీఆర్ ఎస్ చేయలేని ఎన్నో పనులను ఏడాదిలోనే మేం చేశాం. అందులో కుల గణన కూడా ఒకటి. అది చూసి బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేక నిరాధార ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వారికి బీజేపీ నేతలు కూడా వంత పాడుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతాం. ప్రతిపక్షాల ఉచ్చులో పడొద్దని ప్రజలను కోరుతున్నా, మీ రాజకీయాల కోసం ప్రజల్లో అపోహలు సృష్టించొద్దు అని ప్రతిపక్షాలకు ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సూచించారు.

# రేవంత్ సర్కారుకు మంద కృష్ణ సెగ.. ఎస్సీ వర్గీకరణ బాలేదట!



**హైదరాబాద్ :**తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా.. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను చేపట్టి ముగించిన విషయం తెలిసిందే. మొత్తం ఎస్సీలను ఏ,బీ,సీలుగా వర్గీకరించారు. దీనిని మళ్లీ సబ్ కేటగిరీగా కూడా వర్గీకరించారు. దీనిపై అధికార పక్షం ఆనందం వ్యక్తం చేసింది. ఇక, రాజకీయ వైరాలు ఎలా ఉన్నప్పటికీ.. ఎస్సీ వర్గీకరణపై ప్రధాన ప్రతిపక్షం బీఆర్ ఎస్ కూడా ఫర్వాలేదని మార్కులు వేసేసింది.అయితే.. ఇంతలోనే మీడియా ముందుకు వచ్చిన మందకృష్ణ మాదిగ.. ఎస్సీ వర్గీకరణలో చాలా వరకు తప్పులు ఉన్నాయని పేర్కొన్నారు. అడ్వాన్స్డ్ స్టేజ్‌లో ఉన్న కులాలను కూడా ఈ జాబితాలో చేర్చేశా రని చెప్పారు. కంబాల అనే కులం ప్రస్తుతం అడ్వాన్స్‌గా ఉందని.. ఈ కులానికి చెందిన వారు.. ఆస్తులు, ఉద్యోగాల పరంగా అగ్రస్థానంలో ఉన్నారని.. కానీ, వీరిని కూడా రిజర్వేషన్ కేటగిరిలో చేర్చారని తప్పుబ ట్టారు. కంబాల ప్రజలు 1000 మంది ఉంటే.. 100 మందికిపైగా ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నారన్నారు.అదే విధంగా ఒకటి రెండు శాతం ఉన్న జనాభాను కూడా %-%ఏ%-% కేటగిరిలో చేర్చారని, దీనివల్ల నిజమైన ఎస్సీ వర్గానికి మేలు జరగదని తెలిపారు. దీనిపై సర్కారు పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయాన్ని తాము మరోసారి సర్కారుకు వివరించే ప్రయత్నం చేస్తామన్నారు. ఏక సభ్య కమిషన్ ఇచ్చిన నివేదికలోని తప్పులు భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపిస్తాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి.. ఈ నివేదికను సరిదిద్దాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసులు



**అమరావతి :** రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే నివేదికను విమర్శించడంతో పాటు తగలబెట్టినందుకు తెలంగాణ కాంగ్రెస్ క్రమశిక్షణా కమిటీ బుధవారం(ఫిబ్రవరి 5)నాడు కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను రక్షించడానికి డేటాను తారుమారు చేసి.. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను తగ్గించారని ఆరోపిస్తూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ మల్లన్న కులగణనను ఫామ్‌ను దగ్ధం చేశారు. అలా చేయడంపై వివరణ ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ మల్లన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.ఈ నోటీసుకు ప్రతిస్పందిస్తూ.. తెలంగాణ కులగణన లెక్కలపై తన అభిప్రాయాలను షోకాజ్ నోటీసు మార్చదని తీన్మార్ మల్లన్న అన్నారు. "నాకు నోటీసులు ఇవ్వడానికి మీరు ఎవరు? వారు నన్ను బెదిరించడానికి ప్రయత్నిస్తే, అది పనిచేయదు" అని ఆయన అన్నారు. ఇటీవల తీన్మార్ మల్లన్న కులగణన సర్వేను ప్రశ్నించడమే కాకుండా బీసీ నినాదం ఎత్తుకుని వరుసగా బీసీ సమావేశాలు నిర్వహిస్తూ రెడ్డి సామాజిక వర్గంపైనా, సొంత పార్టీ నేతలపైనా ఘాటు విమర్శలు చేస్తూ వస్తున్నారు.తీన్మార్ మల్లన్న చర్యపై మంత్రి సీతక్క ఏమన్నారంటే?తీన్మార్ మల్లన్న చర్యలపై మంత్రి సీతక్క స్పందించారు. పార్టీతో ఏవైనా సమస్యలు ఉంటే అంతర్గతంగా పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. మీరు కాంగ్రెస్ నాయకుడైతే పార్టీ విధానాలతో ఏకీభవించాలని.. ఏమైనా ఆందోళనలు లేదా సమస్యలు ఉంటే వాటిని చర్చించడానికి సమావేశాన్ని షెడ్యూల్ చేయడం ముఖ్యమని సీతక్క మీడియాతో మాట్లాడుతూ అన్నారు.తెలంగాణ జనాభాలో 56.33 శాతం బీసీలే..రాష్ట్ర జనాభాలో 56.33 శాతం (1,99,85,767 మంది) వెనుకబడిన తరగతులకు చెందిన వారే ఉన్నారని కులగణన సర్వే లెక్కలు వెల్లడించాయి. తెలంగాణ కులగణన సర్వే భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 96.9 గృహాలను కవర్ చేసి 3,54,77,554 మంది వ్యక్తులను సర్వే చేశారు. సర్వే ప్రకారం, తెలంగాణ జనాభాలో 10.45 శాతం (37,05,929) షెడ్యూల్డ్ కులాలు 17.43 శాతం (61,84,319) షెడ్యూల్డ్ తెగలు ఉన్నారు.అంతేకాకుండా, కులగణన సర్వేలో తెలంగాణలో ముస్లిం సమాజానికి చెందిన 44,57,012 మంది ఉన్నారని, మొత్తం జనాభాలో 12.56 శాతం మంది ఉన్నారని తేలింది. రాష్ట్రంలో ముస్లిం మైనారిటీ ఓసీల జనాభా 2.48 శాతం, రాష్ట్రంలో మొత్తం ఓసీల జనాభా 15.79 శాతంగా ఉందని కులగణన తెలిసింది.

# రైతులకు గుడ్ న్యూస్.. అకౌంట్లలోకి రైతు భరోసా డబ్బులు



**హైదరాబాద్ :**రైతు భరోసా నిధుల కోసం ఎదురుచూస్తున్న తెలంగాణలోని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రం లోని రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు నేటి నుంచి జమ కానున్నాయని మంత్రి వెల్లడిం చారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఒక ఎకరం వరకు సాగు చేస్తున్న భూములకు సంబంధించి మొత్తం 17.03 లక్షల రైతుల ఖాతాల్లో ఇవాళ నిధులు జమ కానున్నాయని చెప్పారు.తెలంగాణ సర్కారు ఈ ఏడాది జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు రూ.12 వేలను సాయంగా అందజేస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 31 నాటికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో రైతు భరోసా నిధుల పంపిణీ నిలిచిపోగా.. రైతులకు పెట్టుబడి సాయం అందడం ఆలస్యమైంది. అయితే అన్నదాతలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. లబ్ధిదారులకు కోడ్ ముగియగానే ఖాతాల్లో డబ్బులు వేస్తామని సర్కారు వెల్లడించింది.ఆన్ గోయింగ్ స్కీమ్ కింద రైతు భరోసా నిధుల విడుదలకు ఎవరికి అభ్యంతరం లేకపోవడంతో ఎన్నికల సంఘం కూడా అభ్యంతరం పెద్దలేదని సమాచారం. ఈ క్రమంలో రైతు భరోసా డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోందని తెలుస్తోంది. దీనిలో భాగంగా నేడు ఎకరం వరకు సాగు చేస్తున్న రైతుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. అనంతరం రెండు ఎకరాల వరకు సాగు చేసే వారి ఖాతాల్లో నిధులు జమ చేయనున్నారు. అలా పెంచుతూ సాగు చేస్తున్న రైతు ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేయనుంది.ఇదిలా ఉండగా.. జనవరి 26 గణతంత్ర దినోత్సవం సందర్భంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తెలంగాణలోని 563 గ్రామాల్లో ఈ పథకాలను ప్రారంభించారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో ఈ నాలుగు పథకాలను ప్రారంభించారు.

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం.. ఊపిరాడక జనం పరుగులు..ఎక్కడంటే..?



**హైదరాబాద్ :**హైదరాబాద్ శివారులోని చర్లపల్లి పారిశ్రామికవాడలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. మొదట శేషసాయి కెమికల్ పరిశ్రమలో మంటలు చెలరేగాయి. కొద్దిసేపటికే ఆ మంటలు పక్కనే ఉన్న మహాలక్ష్మి రబ్బర్ కంపెనీకి విస్తరించాయి. దాంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగలు కమ్ము కున్నాయి.రసాయన పరిశ్రమలో మంటలు అంటుకోవడంతో అక్కడున్న కెమికల్ డ్రమ్ములు పేలిపోయాయి. దీంతో మంటలు ఫ్యాక్టరీలో భారీగా ఎగసిపడుతున్నాయి.మంటల ధాటికి ఫ్యాక్టరీలో ఉన్న రసాయన డ్రమ్ములు పేలిపోతున్నాయి. అగ్నిప్రమాద వ్యాపించింది.

# 41 కి.మీ. పొడవు10 కి.మీ వెడల్పు అసలేమీటీ గాజా?



**హైదరాబాద్ :**కూల్చడం తేలికే.. నిర్మించడమే కష్టం.. ఇది గాజా విషయంలో సరిగ్గా సరిపోతుంది.ప్రస్తుతం ఈ భూమ్మీద అత్యంత దుర్భర పరిస్థితులు ఉన్నది ఉక్రెయిన్ లోని డాన్‌బాస్..ఇజ్రాయెల్ పొరుగున ఉన్న గాజాలోనే..20 లక్షల మంది ప్రజలు కేవలం 41 కి.మీ. పొడవు, 10 కి.మీ వెడల్పు ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నారంటే..? తాగునీరు, కరెంటు ఇస్తున్నప్పటికీ నిత్యం కత్తులు నూరే శత్రు దేశం.. కటిక పేదరికం.. ఇంకా చెప్పాలంటే అక్కడ బతుకుతున్నా.. బతుకు మీద ఆశ లేదు.

2023 అక్టోబరు 7నాటి హమాస్ దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ భీకరంగా విరుచుకుపడడంతో గాజా పూర్తిగా ధ్వంసమైంది. అక్కడ ఇప్పుడు ఎటుచూసినా కల్లోలమే. బాంబుల దాడుల్లో భారీ భవనాలు కూలిపోవడంతో శిథిలాలు గుట్టలుగా పేరుకుపోయాయి.కూల్చారు.. కట్టాలంటే 40 ఏళు కూల్చడం తేలికే.. నిర్మించడమే కష్టం.. ఇది గాజా విషయంలో సరిగ్గా సరిపోతుంది. గాజాను పునర్ నిర్మించాలంటే 40 ఏళ్లు పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అత్యంత జనసాంద్రత ఉండే గాజాలో చాలాచోట్ల శిథిలాల కింద మృతదేహాలు చిక్కుకుపోయాయి. వాటిని తీసినవారే లేరు.గాజాను గాజా స్ట్రిప్ గానూ పిలుస్తారు. అంటే ఒక విమానాశ్రయ రన్ వే లాగా పొడవుగా ఉంటుంది కాబట్టి. ఈ ప్రాంతం మధ్యధరా సముద్రం తూర్పు తీరంలో ఉంది. వాస్తవానికి ఇది పాలస్తీనాలో భాగమ. కానీ, గాజాను సాయుధ మిలిటెంట్ సంస్థ అయిన హమాస్ కంట్రోలో చేస్తోంది.ఉత్తర గాజా, దక్షిణ గాజా, ఖాన్ యూనిస్, రఫా.. ఇవీ గాజాలోని ప్రాంతాలు. గాజా హెడ్ క్వార్టర్ కాబట్టి ఆ పేరితే పిలుస్తారు. ఐక్యరాజ్య సమితి అబ్జర్వేషన్ కంట్రీ అయిన పాలస్తీనాలో భాగమే గాజా. కానీ, హమాస్ ను పాలస్తీనా అథారిటీ గుర్తించలేదు. వెస్ట్ బ్యాంక్ కేంద్రంగా పనిచేస్తుంది పాలస్తీనా అథారిటీ.అతి చిన్న భూభాగంలో 20 లక్షలమంది జీవనం సాగిస్తుండడంతో ప్రపంచంలోనే అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతాలలో ఒకటిగా మారింది. ఈజిప్ట్ దాదాపు రెండు దశాబ్దాలు గాజాను పాలించింది. 1967లో ఆరు రోజుల యుద్ధంలో అరబ్ దేశాలపై విజయం సాధించిన ఇజ్రాయెల్ గాజా స్ట్రిప్, వెస్ట్ బ్యాంక్ పై నియంత్రణ సాధించింది. తర్వాత 38 సంవత్సరాలు గాజాను గుప్పిట పట్టింది. 2005లో అంతర్జాతీయ సమాజం, స్వదేశంలోనూ ఒత్తిడి రావడంతో గాజా నుంచి వైదొలగింది.2007లో జరిగిన ఎన్నికల్లో గాజాలో అధికారంలోకి వచ్చిన హమాస్ అప్పటినుంచి అధికారంలో ఉంది. మళ్లీ అక్కడ ఎన్నికలు నిర్వహించలేదు.2023 అక్టోబరు 7న హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ లోకి చొరబడి విధ్వంసం రేపారు. దీంతో ఇజ్రాయెల్ ప్రతి దాడులకు దిగింది.

# వివేకా కేసులో మరో ట్విస్ట్ ఇచ్చిన దస్తగిరి!



**అమరావతి :** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు సినిమా థ్రిల్లర్ ను తలపిస్తూ సీరియల్ మాదిరిగా ఏళ్ల తరబడి కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసు సినిమా థ్రిల్లర్ ను తలపిస్తూ సీరియల్ మాదిరిగా ఏళ్ల తరబడి కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ తన చిన్నాన్నను చంపిన హంతకులకు శిక్ష పడేలా చేయడంలో విఫలమయ్యారని వివేకా కూతురు సునీతా రెడ్డి పలుమార్లు బహిరంగంగా విమర్శలు గుప్పించారు. ఇక, ఆ కేసులో వైసీపీ ఎంపీ అవినాష్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ ఆయనను మాత్రం అరెస్ట్ చేసి విచారణ జరపకపోవడాన్ని కూడా ఆమె విమర్శించారు.అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ కేసు గురించి సీఎం చంద్రబాబును సునీత కలిశారు. ఆ తర్వాత కేసు విచారణ వేగవంతమైంది. ఈ క్రమంలోనే ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరి గతంలో సంచలన ఆరోపణలు చేశాడు. కడప సెంట్రల్ జైల్లో తాను ఉన్నప్పుడు చైతన్య తనను కలిసి మభ్యపెట్టారని ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలోనే దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్య రెడ్డితో పాటు పలువురు పోలీసు అధికారులపై తాజాగా కేసు నమోదైంది.2023 నవంబర్‌లో జైలులో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసిన చైతన్య రెడ్డి తనను బెదిరించారని దస్తగిరి ఆరోపించారు. బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అబద్ధాలు చెప్పాల్సి వచ్చిందని, అలా చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని పోలీసులకిచ్చిన ఫిర్యాదులో దస్తగిరి పేర్కొన్నారు. తాము చెప్పినట్లు చేస్త రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య ఆఫర్ ఇచ్చారని ఫిర్యాదు చేశారు. నిందితులకు మద్దతుగా ఉండాలని కొందరు పోలీసులు కూడా తనపై ఒత్తిడి తెచ్చారని దస్తగిరి కంప్లయింట్ ఇచ్చారు. దీంతో, డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై కూడా కేసు నమోదైంది.దస్తగిరిని బెదిరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న చైతన్య రెడ్డికి గతంలో సుప్రీం కోర్టు నోటీసులు కూడా జారీ చేసింది. అయితే, జైలుకు మెడికల్ క్యాంపు కోసం వెళ్లానని, దస్తగిరిని బెదిరించలేదని చైతన్య రెడ్డి చెప్పారు. ఏది ఏమైనా..తాజా పరిణామాలు చూస్తుంటే వివేకా కేసు త్వరలోనే ఓ కొలిక్కి వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

# ఉచిత బసు ఖజానాకు ఆరు వేల కోట్లు ఖర్చు



**హైదరాబాద్ :** దాంతో భారీ పథకాలను కనుక ఒకసారి ప్రారంభిస్తే వాటిని ఆపకుండా నిరంతరాయంగా కోనసాగించాలి.ఏపీలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాలని టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఉన్నా కూడా ఆచరణలో మాత్రం అడుగులు ముందుకు పడడం లేదు. దానికి కారణం ఆర్థికంగా ఉన్న ఇబ్బందులే. ఖజానా వట్టిపోయిన నేపథ్యం ఉంది. గట్టిగా చెప్పాలీ అంటే దైనందిన ఖర్చుల కోసమే ఇబ్బందులు పడే నేపథ్యం ఉంది. దాంతో భారీ పథకాలను కనుక ఒకసారి ప్రారంభిస్తే వాటిని ఆపకుండా నిరంతరాయంగా కోనసాగించాలి.అందుకే పెద్ద బరువుని మోయగలమా లేదా అన్నది సర్కార్ ఒకటికి పదిసార్లు ఆలోచిస్తోంది. అలా చూస్తే కనుక ఉచిత బస్సు సదుపాయం మహిళలకు కల్పిస్తామని కూటమి పెద్దలు గత ఏడాది ఎన్నికల వేళ హామీ ఇచ్చారు. కానీ దాని లెక్క తీస్తే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారమే అని తేలుతోంది.ఇక ఉచిత బస్సు విషయంలో అనేక డేట్లు ప్రకటించారు. మంత్రులు కూడా అదిగో ఇదిగో అన్నారు. చూడబోతే ఏకంగా ఎనిమిది నెలల కాలం గడచిపోయింది. మొదట దసరా ఆ తరువాత సంక్రాంతి అన్నారు ఇపుడు ఉగాదీ అని అంటున్నారు. ఉగాది పండుగ కూడా ఎంతో దూరం లేదు. మార్చి 30న ఉగాది పండుగ ఉంది.అంటే గట్టిగా యాభై రోజులు అన్న మాట. మరి ఈసారి రయ్ రయ్ మంటూ ఉచిత బస్సు ఏపీ రోడ్ల మీద తిరిగుతుందా అంటే ఇంకా ఆలోచించాల్సిందే అని అంటున్నారు. ఎందుకంటే ఈ ఉచిత బస్సు ఏపీకి కొత్తది కానీ కర్ణాటక తెలంగాణాలలో అమలు చేస్తున్నారు. ఈ రెండు రాష్ట్రాలలో కూడా ఏపీకి చెందిన ఆర్టీసీ అధికారులు మంత్రుల బృందం కూడా పర్యటించి ఈ పథకం గురించి అక్కడ అమలు తీరు సాదక బాధకాలను తెలుసుకున్నారు.ఇక హెూం శాఖ, రవాణాశాఖ, మహిళ శిశు సంక్షేమశాఖకు చెందిన మంత్రులతో కూడిన కమిటీ తెలంగాణా కర్ణాటకలలో పర్యటించింది. ఆ తరువాత మంత్రుల కమిటీ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో పలు కీలకమైన అంశాలు ఉన్నాయని అంటున్నారు. ఆయా రాష్ట్రాలలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం ఉంది. దాంతో చాలా చోట్ల పురుషులకు సీటు కూడా దొరకడం లేదు, అనేక రూట్లలో ఇదే పరిస్థితి ఉందని అంటున్నారు.అదే విధంగా అంతర్రాష్ట్ర సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని అమలు చేస్తున్నారు. అంటే పొరుగు రాష్ట్రాల సరిహద్దుల దాకా నడిపి అక్కడితో ఉచిత బస్సుని ఆపేస్తున్నారు. అలా కొన్ని సర్వీసులకు మాత్రమే ఉచిత బస్సు పథకాన్ని పరిమితం చేశారు అని అంటున్నారు.ఇక అసలు విషయానికి వస్తే మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల ఆయా రాష్ట్రాలలో ఖజానా మీద పెను భారమే పడింది నివేదికలో ప్రస్తావించారు. దాంతో తప్పనిసరిగా ఆర్టీసీ చార్జీల ధరలను పెంచారు. దాని వల్ల సాధారణ ప్రజలకు ఇబ్బందిగా మారిందని ఆ నివేదికలో ప్రస్తావించారు. ఉచిత బస్సుల కారణంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించలేదని తెలంగాణాలో ఆర్టీసీ కార్మికులు ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చారు అని అంటున్నారు. అంతే కాదు ఆ రెండు రాష్ట్రాలలో ఆటో కార్మికుల నుంచి కూడా ప్రభుత్వాలకు నిరసనలు వినిపిసున్నాయని అంటున్నారు.దీంతో ఏపీలో ఉచిత బస్సు సేవలను అందించాలీ అంటే ఎక్కువ బస్సులను కొనుగోలు చేయడం అలాగే అదనపు సిబ్బందిని నియమించడం ద్వారానే పొరుగు రాష్ట్రాల్లో ఈ పథకం అమలు ద్వారా ఏర్పడిన లోపాలను అధిగమించగలమని మంత్రుల కమిటీ ప్రభుత్వానికి నివేదికలో సూచించింది.ఇలా అనేక సమస్యలు ఈ ఉచిత బస్సు పథకం అమలులో ఉన్నాయని అంటున్నారు. వీటిని అధిగమించాలి అంటే ప్రభుత్వం నెలకు ఉచిత బస్సు పథకానికి ఏకంగా నాలుగు నుంచి అయిదు వందల కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని లెక్క తేలింది. అంటే ఏడాదికి అక్షరాలా ఆరు వందల కోట్లు అని అంటు న్నారు. మరి ఇపుడున్న ఆర్థిక పరిస్థితులలో ఇంత పెద్ద మొత్తం కూటమి ప్రభుత్వం ఖర్చు చేయగలదా అన్నదే చర్చగా ఉంది. ఉగాదికి ఉచిత బస్సు అమలు అవుతుందా అంటే వేచి ఉంది.

# ఏపీలో ఎక్కడైనా పింఛన్లు తీసుకునే వెసులుబాటు



**అమరావతి :** ఇక తాజాగా రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా తీసుకునే సౌకర్యం కల్పించడంతో పింఛనర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సామాజిక భద్రతా పింఛన్లను రాష్ట్రంలో ఎక్కడైనా తీసుకునే వెసులుబాటు కల్పించింది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు బదిలీ చేసుకునే వీలు కల్పించింది. గతంలో ఏ నెల పింఛన్ ఆ నెలలోనే తీసుకోవాలనే నిబంధన ఉండేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మూడు నెలలకు ఒకసారి తీసుకునే అవకాశమిచ్చింది. ఇక తాజాగా రాష్ట్రంలో ఏ జిల్లాలోనైనా తీసుకునే సౌకర్యం కల్పించడంతో పింఛనర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ తాజా నిర్ణయం సామాజిక పింఛన్లు తీసుకుంటున్న వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వరంగా చెబుతున్నారు. ప్రస్తుతం ఎక్కడివారు అక్కడే పెన్షన్లు తీసుకోవాలనే నిబంధన ఉండటం వల్ల.. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. బతుకుదెరువు కోసం ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్నవారు.. ఇతర కారణాల వల్ల దూర ప్రాంతాలకు వెళ్లిన వారు తంచనుగా పింఛను ఇచ్చే సమయానికి రావాల్సివస్తోంది. దీంతో ఎన్నో వ్యయ ప్రయాలకు లోనవుతున్నారు.నెలనెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ సమస్య వెళ్లడంతో వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పింఛను ఒక చోట నుంచి మరోచోటకి బదిలీ చేసుకునే ఆప్షన్ ఇవ్వాలని సూచించడంతో అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకున్నారు. సీఎం ఆదేశాలతో ఈ నెల నుంచి పింఛను బదిలీ చేసుకునే ఆప్షన్ అందుబాటులోకి వచ్చింది. రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా పెన్షన్లను సులువుగా బదిలీ చేసుకునే సౌకర్యం కల్పించారు.

లఅయితే తమ పింఛన్లను ఎక్కడ తీసుకోవాలని అనుకుంటున్నారో.. ఆ ప్రాంతం సచివాలయం పేరు, కోడ్, మండలం, జిల్లాలను అందజేయాల్సివుంటుంది.

# కొలంబియా అయినా భారతీయులైనా ట్రంప్ ట్రీట్ మెంట్ సేమ్!

**అమెరికా:**ఇప్పటికే కొలంబియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన అక్రమ వలసదారులను ఖైదీలుగా ట్రీట్ చేస్తూ తమ దేశానికి పంపారంటూ వారు అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి ప్రమాణస్వీకారం చేసిన అనంతరం డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా... అక్రమ వలస దారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఇప్పటికే కొలంబియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన అక్రమ వలసదారులను ఖైదీలుగా ట్రీట్ చేస్తూ తమ దేశానికి పంపారంటూ వారు అభ్యంతరం తెలిపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఈసారి అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులపై దృష్టి సారిం చారు ట్రంప్. ఇందులో భాగంగా.. చట్టవ్యతిరేకంగా అగ్రరా జ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపించింది. ఈ క్రమంలో 104 మందితో టెక్సాస్ నుంచి బయలుదేరిన అమెరికా సైనిక విమానం సి-017.. బుధవారం మధ్యాహ్నం 1:55 గంటలకు అమృత్ సర్ విమానశ్రయంలో



దిగింది.వాస్తవానికి తొలుత 205 మంది స్వదేశానికి వస్తున్నట్లు కథనాలు రాగా.. ఇప్పుడు ఆ సంఖ్య 104 అని చెబుతున్నారు. అయితే.. ఈ సంఖ్యపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతానికి వచ్చిన వారిలో 33 మంది గుజరాత్, 33 మంది హర్యానా, 30 మంది పంజాబ్ వాసులతో పాటు ముగ్గురు మహారాష్ట్ర, ముగ్గురు యూపీ, ఇద్దరు చండీగఢ్ వాసులు ఉన్నట్లు చెబుతున్నారు.ఈ సందర్భంగా స్పందించిన ఢిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా.. వారిని భారత్ కు పంపేముందు ప్రతి ఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో... రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్ కు రానున్నాయని వివరించారు.ఇక ప్రస్తుతం వచ్చినవారిలో అమృత్ సర్ వచ్చిన విమానంలో 25 మంది మహిళలు, 13 మంది పిల్లలు ఉన్నట్లు చెబుతున్నారు. ఈ సమయంలో వీసా గడువు ముగిసినా, సరైన పత్రాలు లేకుండా చట్టవిరుద్ధంగా భారతీయులు ఎక్కడున్నా వారిని వెనక్కి రప్పిం చేందుకు వెసులుబాటు కల్పిస్తున్నమని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ చెబుతున్నారు.ఆ సంగతి అలా ఉంటే... అమెరికాలో అక్రమంగా ఉంటున్న భారతీయులను తిరిగి భారత్ కు పంపిస్తున్న వీడియోలు, ఫోటోలు సోషల్ మీడి యాలో ట్రెండ్ అవుతున్నాయి. ఇందులో భాగంగా... తాజాగా కనిపిస్తున్న ఫోటోల్లో అక్రమ వలసదారుల కాళ్లకు సంకెళ్లు దర్శన మిచ్చాయి. దీంతో... కొలంబియా అయినా,వినిపిస్తున్నాయి.

# భారత్ బహు పరాక్.. పీవోకేలోకి పశ్చిమాసియా భయంకర మిలిటెంట్లు?



**న్యూఢిల్లీ :** భద్రత, రక్షణపరంగా అత్యంత పటిష్ఠంగా ఉండే ఇజ్రాయెల్ పైనే భీకర దాడి చేశారు వారు.. పొరుగున శత్రుదేశం ఉన్నా దశాబ్దన్నరగా మనుగడ సాగిస్తున్నారు వారు.. ప్రపంచంలోనే అత్యంత భయకర ఉగ్రవాద సంస్థగా పేరు తెచ్చుకున్నా రువారు.. ఇప్పుడు అలాంటి మిలిటెంట్ సంస్థ సభ్యుల కన్ను పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)పై పడిందట. ఇజ్రాయెల్ తో 16 నెలలుగా యుద్ధం సాగిస్తున్న హమాస్ గురించి ఇద ంతా. ఇజ్రాయెల్ కనికరం లేకుండా దాడులు చేయడంతో హ మాస్ తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. ఆ సంస్థకు చెం దిన అగ్ర నాయకులను అందరినీ ఇజ్రాయెల్ చంపేసింది.లిబియాలోని ఇరాన్ మద్దతున్న మిలిటెంట్ సంస్థ హెజ్బొల్లాలను, తమను ఇకమీదట సైతం ఇజ్రాయెల్ వదిలిపెట్టదన్న సంగతి తెలియడంతో హమాస్ చూపు పీవోకేపై పడిందట. భారత్ కు చెందిన భూభాగాన్ని స్వాతంత్ర్యం వచ్చిన మొదట్లోనే పాకిస్థాన్ ఆక్రమించింది. అప్పటినుంచి దాని ఆధీనంలోనే ఉంది.పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఇప్పటికే పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులకు కేంద్రంగా మారిన సంగతి తెలిసిందే. పీవోకే ప్రజలు పాక్ పెత్తనాన్ని ధిక్కరిస్తున్నా ఆ దేశం మాత్రం పట్టించుకోవడంలేదు.పాక్ గుప్పిట పీవోకేలోకి హమాస్ లు వస్తున్నారన్న ప్రచారంతో భారత నిఘా వర్గాలు అప్రమత్తమ య్యాయి. కశ్మీర్ సంఘీభావ దినం సందర్భంగా బుధవారం పీవోకేలో 'అల్ అక్సా ఫ్లడ్స్' పేరిట రావల్కోట్ సబీర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హమాస్ సీనియర్ నేత ఖలీద్ కద్దొమి పాల్గొంటారని ప్రకటన జరిగింది.నిషేధిత ఉగ్రవాద సంస్థలు లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ నేతలు సైతం రావల్కోట్ సబీర్ స్టేడియంలో జరిగిన సదస్సులో పాల్గొంటారనే కథనాలు వచ్చాయి. ఖలీద్ కద్దొమి ప్రసంగం ఉంటుందని కరపత్రాలు, ఇతర మార్గాల్లో ప్రచారం జరిగింది.కశ్మీర్ లో ఉగ్రవాద పోరాటాన్ని పాలస్తీనాతో ముడిపెట్టి ఖలీద్ కద్దొమి మాట్లాడతారని ఇంటెలిజెన్స్ వర్గాలు చెబుతున్నాయి. జిహాదీ సంస్థలకు బలం చేకూర్చేందుకే ఇలా చేస్తున్నట్లు అంటున్నారు.సబీర్ స్టేడియం సభలో మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజర్ సోదరుడు తల్హా సైఫ్, అస్గర్ ఖాన్, ఇలియాస్ మసూద్ పాల్గొంటారని చెబుతున్నారు.కేంద్రం హోం మంత్రి అమిత్ షా జమ్మూ కశ్మీర్ పై మంగళవారం ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. భద్రత, కౌంటర్ టెర్రరిజం ఆపరేషన్లను పర్యవేక్షించారు. ఇంటెలిజెన్స్ నెట్ వర్క్ బలోపేతం,చొరబాట్లను అడ్డుకోవడంపై దిశానిర్దేశం చేశారు. దీంతో పాటు వాహన తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు.2023 అక్టోబరులో హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం మొదలైంది. 2024 ఆగస్టులో హమాస్ నేతలతో ఖతర్ రాజధాని దోహాలో లష్కరే ఉగ్రవాది సైఫుల్లా ఖలీద్ భేటీ అయ్యాడు. లష్కరే వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్ కు ఇతడు బాగా క్లోజ్. 2018లోనే సైఫుల్లాను జాబితాలో చేర్చింది.

# పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో వణుకు? సుప్రీం సూచనలతో అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు

**న్యూఢిల్లీ :**పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.తెలంగాణ రాజకీయం ఊహించని మలుపులు తిరుగుతోంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. అదేవిధంగా గతంలోనే మరో ముగ్గురిపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తోంది. ఈ నెల 10న ఈ రెండు పిటిషన్లు కలిపి విచారించనుంది. ఈలోగా ఎమ్మెల్యేల వివరణ తీసుకోవాలని భావించి నోటీసులు జారీచేసింది. మరోవైపు సుప్రీం సూచనలతో అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు కూడా ఎమ్మెల్యేల వివరణ కోరుతూ నోటీసులిచ్చారు.ఇటు అసెంబ్లీ కార్యదర్శి, అటు సుప్రీంకోర్టు నుంచి నోటీసులు అందుకున్న పది మంది వలస ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించినట్లు సమాచారం. తాను అందుబాటులో లేకపోవడం వల్ల రేపు అందరం కలవాలని అనుకున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మీడియాకు తెలిపారు. రేపు పది మంది ఎమ్మెల్యేలు ఓ చోట



సమావేశమై ఉమ్మడి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కొం దరు.. ఆ తర్వాత కొందరు కాంగ్రెస్ హస్తాన్ని అందుకు న్నారు. అయితే బీఆర్ఎస్ శాసనసభా పక్షాన్నే విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టులో కేసు వేశారు. మొత్తం పది మందిపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ ను ఆదేశించాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. అదేవిధంగా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు.అయితే సుప్రీం కోర్టు నోటీసులతో తదుపరి నిర్ణయం తీసుకోడానికి పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఒకచోట సమావేశం కావాలని నిర్ణయించడం ఆసక్తికరంగా మారింది. పార్టీ మారిన వారిలో మాజీ మంత్రులు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాసరెడ్డితోపాటు ఎమ్మెల్యేలు సంజయ్ కుమార్ (జగిత్యాల), కాలె యాదయ్య (చేవెళ్ల), మహిపాల్ రెడ్డి (పటాన్ చెరు) అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి), బండ్ల క్రిష్ణమోహన్ (గద్వాల), ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), తెల్లం వెంకట్రావు భద్రాచలం ఉన్నారు. వీరిలో కడియం కుమార్తె కాంగ్రెస్ పార్టీ నుంచి వరంగల్ ఎంపీగా పోటీ చేసి గెలిచారు. అదేవిధంగా దానం నాగేందర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ కాంగ్రెస్ గుర్తుపై సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. దీంతో తమ న్యాయపోరాటానికి తిరుగులేని ఆధారాలు లభించాయని బీఆర్ఎస్ చెబుతోంది. ఈ పరిస్థితుల్లో జంపింగ్ ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టుకు ఏం ఉత్కంఠ రేపుతోంది.

# కేంద్రం వరం: విశాఖ రైల్వే జోన్‌కు ఓకే.. ఫలించిన బాబు కృషి

**విశాఖపట్నం :**విశాఖపట్నానికి రైల్వే జోన్ తీసుకురావాలన్న సీఎం చంద్రబాబు కృషి ఎట్టకేలకు ఫలించింది. విభజన చట్టంలోనే ఉన్నప్పటికీ.. దీనిని సాధించడం అనేది తలకు మించిన భారంగా మారింది. విశాఖ రైల్వే జోన్‌ను సాధించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలూ కష్టించింది. తాజాగా.. దీనికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రకటన జారీ చేసింది. విశాఖ రైల్వే జోన్‌తో పాటు.. రైల్వే డివిజన్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తాజాగా ప్రకటనలో పేర్కొంది.రైల్వే జోన్ ఏర్పాటు చేయడం ద్వారా.. స్థానిక రైల్వే స్టేషన్లను మరింత సుందరీకరించడంతోపాటు.. పరిధిని విస్తరిస్తారు. తద్వారా.. స్థానికంగా కార్యకలాపాలు పెరగనున్నాయి. ఉపాధి పెరుగుతుంది. అదేవి ధంగా ఉద్యోగాల కల్పన కూడా సాధ్యమవుతుంది. సుమారు 2 వేల వుద్యోగాలు కొత్తగా వస్తాయని ఒక అంచనా వుంది.





అదేవిధంగా మౌలిక సదుపాయాల కల్పన పెరుగుతుంది. జోన్ పరిధిలోకి వస్తే.. కేటాయింపులు కూడా ఎక్కువగా ఉండి... స్థానింగా ప్రజలకు ఉపాధి లభిస్తుంది.ఎప్పటి నుంచి?2012 నాటి విభజన చట్టంలోనే విశాఖను రైల్వే జోన్ చేయాలని పేర్కొన్నారు. అయితే.. అప్పటికే ఉన్న.. రాయగడ(ఒడిషా) డివిజన్ పరిధిని విస్తరించి దీనిలో కలిపేయనున్నారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న %-%వాల్తేర్%-% డివిజన్ పేరును విశాఖపట్నం డివిజన్‌గా మార్చనున్నారు. విశాఖ డివిజన్ పరిధిలోకి విశాఖ, విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లు వస్తాయి. విశాఖ రైల్వే డివిజన్ పరిధిలో 410 కిలోమీటర్ల రైల్వే ట్రాక్‌ను చేర్చనున్నారు. తద్వారా.. అన్ని ప్రాంతాలకూ కనెక్టివిటీ పెరగనుంది.బాబు హర్షం..కేంద్ర ప్రభుత్వం తాజాగా చేసిన ప్రకటన పట్ల సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్ర వాసులకే కాకుండా.. యావత్ తెలుగు ప్రజలకు కూడా.. ఇది శుభపరిణామమని ఆయన పేర్కొన్నారు. కాగా.. మంత్రి నారాలోకేష్ ఢిల్లీ పర్యటనలో ఉండగానే చేశారు.

# వైద్యం వికటించి బాలుడు మృతి

**తొర్రూరు టౌన్ :** వైద్యం వికటించి బాలుడు మృతి చెందిన ఘటన పట్టణ కేంద్రంలోని బాలాజీ నర్సింగ్‌హోమ్ (సరస్వతి ఆసుపత్రి)లో బుధవారం చోటుచేసుకుంది.మండలంలోని కంఠయపాలెం గ్రామానికి చెందిన దాసరోజు నాగరాణి కుమారుడు దాసరోజు సిద్ధార్థ్ (13) రెండు రోజులుగా జలుబు, జ్వరంతో బాధప డుతుండడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తొర్రూరులోని బాలాజీ ఆస్పత్రికి తీసుకొచ్చారు. పరీక్షలు చేసిన డాక్టర్ సిద్ధార్థ కు ఇంజక్షన్ ఇచ్చారు.. అయితే ఇంజక్షన్ వేసిన 10 నిమిషాలకే శ్వాస ఆడట్లేదంటూ కుటుంబ సభ్యుల ముందే విలవిలలాడుతూ సిద్ధార్థ్ మృతి చెందాడు.పెద్దలకు వేసే ఇంజక్షన్.. తమ బిడ్డకు వేయడం వలనే క్షణాల్లో మృతి చెందడాడని కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. సిద్ధార్థ్‌కు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆస్పత్రి ఎదుట ఆందోళనకు దిగారు

# కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా నోటీస్ పై తీన్మార్ ఫైర్



**హైదరాబాద్ :** నాకు నోటీసులు ఇవ్వడానికి మీరెవరు, కాంగ్రెస్ పార్టీ మీ అయ్య జాగీరా?" అని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం తనకు షోకాజ్ నోటీసులు జారీ చేయడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీ ఆశయాలతో కాంగ్రెస్ పార్టీని పది కాలాల పాటు కాపాడాలన ుకునే వారికి తమతో ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన స్పష్టం చేశారు. "నాకు నోటీసులు ఇవ్వడానికి మీ అయ్య జాగీరా? కాంగ్రెస్ పార్టీ బీసీల పార్టీ" అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలదని ఆయన పేర్కొన్నారు."మా పార్టీని వాడుకొని మీరు పెత్తనం చేస్తారా? ఈ దమ్కీలు, బెదిరింపులు చెల్లవు" అన్నారు. ఇలా చేస్తే బీసీలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఊరుకోరని ఆయన హెచ్చరించారు. బీసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదని అన్నారు. కుల గణన నివేదికపై ఎమ్మెల్యేలు మాట్లాడకపోవడానికి వారి సమస్యలు వారికి ఉండవచ్చునని, వారిని ప్రజలే చూసుకుంటారని ఆయన అన్నారు.కుల గణన పూర్తిగా తప్పుల తడకగా ఉందని చెప్పాల్సింది పోయి, పారదర్శకంగా ఉందని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చెప్పడం దుర్మార్గమని ఆయన అన్నారు. "బీసీ ప్రజలారా, ఇది సమగ్ర కుల సర్వే కాదు. ఇది అగ్ర కుల సర్వే. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను కాపాడుకోవడానికి జానారెడ్డి ఆడిన నాటకమే ఈ సర్వే. దీనికిఅని ఆయన విమర్శించారు.

# బీసీ జాతికి కాంగ్రెస్ తోనే అన్యాయం గంగుల కమలాకర్

**హైదరాబాద్ :** బీసీ జాతికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసిందని మండి పడ్డారు బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి గంగుల కమలాకర్. వాస్తవాలను దాచిపెట్టి కావాలనే బీసీ జనాభాను తగ్గించేశారంటూ ఆరోపించారు. తెలంగాణ భవన్ లో మండలి విపక్ష నేత మధుసూ దనచారితో కలసి నేడ మీడియా మాట్లాడుతూ కాంగ్రెస్ మొదటి నుంచి బీసీల వ్యతిరేకి అని, అసెంబ్లీలో పెట్టిన కులగణన రిపోర్టు ఓ బోగస్ అని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులతో బీసీ జాతికి అన్యాయం జరిగిందన్నారు.నిన్నటి సభలో రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి బీసీల లెక్కలపై మమ్మల్ని బుల్డోజ్ చేసే ప్రయత్నం చేశారని, బుల్డోజ్ చేస్తే భయపడటానికి మేము గొర్రెలమా అని మండిపడ్డారు. అలాగే పదేళ్లకు జనాభా పెరుగుదల 13శాతం ఉంటుందని, ఆ ప్రకారం 4 కోట్ల 25 లక్షల జనాభా ఉంటుందని, కానీ 3 కోట్ల 75 లక్షల జనాభాకు కులగణన పరిమితం చేసిందని చెప్పారు. దాదాపు 50లక్షల బీసీ జనాభాను మింగేశారని, ముస్లింలు కలపకుండానే బీసీల జనాభా 56శాతం పైనే ఉంటుందని, కానీ కేవలం 46శాతం చూపారని తెలిపారు. అన్ని కులాల శాతం పెరిగి, బీసీల జనాభా కావాలనే పది శాతం తగ్గించారని, పాలకులకు బీసీలంటే భయమని ఆరోపించారు.మిగతా కాంగ్రెస్ ప్రభుత్వాలు బీసీలను తొక్కేసినట్టే రేవంత్ సర్కారు తొక్కేస్తోందన్నారు. రీ సర్వే చేయాలని, మళ్ళీ సర్వే చేస్తే బీసీల జనాభా 56శాతం వస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కులాల వారీగా జనాభా ఎంతో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఇక నిన్న అసెంబ్లీలో బీసీల మీద చాలా ప్రేమ ఉన్నట్లు మాట్లాడారని, తనను పేరు పెట్టి పిలిచి మరి మాట్లాడారని తెలిపారు. నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే, సర్వేలో బీసీలను 46శాతం నుంచి 56శాతానికి పెంచితే రేవంత్ రెడ్డి తామే శాలువా కప్పి సత్కరిస్తామని గంగుల చెప్పారు.

# విజయసాయి కుమార్తెకు హైకోర్టులో షాక్

**అమరావతి :** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తెకు ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. విశాఖలో సీఆర్‌జెడ్ నింబంధనలు ఉల్లం ఘించి నిర్మాణాలు జరపడంపై హైకోర్ట్ సీరియస్ అయ్యింది. అక్రమ నిర్మాణాలైతే వెంటనే కూల్చివేయాలని ఆదేశించింది.. వివరాలలోకి వెళితే మాజీ ఎంపీ విజ యసాయి రెడ్డి కుమార్తె నేహా రెడ్డి సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి చేసిన నిర్మా ణాలపై ఈరోజు హైకోర్ట్‌లో విచారణ జరిగింది. అక్రమ నిర్మాణాలపై వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా అధికారులపై హైకోర్ట్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది.

నేహారెడ్డి చేస్తున్న నిర్మాణాలు సీఆర్‌జెడ్ పరిధిలో ఉన్నాయా.. ఒకవేల ఉంటే దాన్ని తొలగించేందుకు ఎటువంటి చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని సీఆర్‌జెడ్ అధికారులను అప్పట్లో హైకోర్టు ఆదేశించింది. అయితే తాము అడిగినప్పటికీ ఇంత వరకు సీఆర్‌జెడ్ అధికారులు నివేదిక ఇవ్వలేదని కోర్టుకు ప్రభుత్వ అధికారులు తెలిపారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు.. విశాఖ జిల్లా కలెక్టర్, విశాఖ కమిషనర్, సీఆర్‌జెడ్ మెంబర్ సెక్రటరీలతో కమిటీని నియమించింది.భీమునిపట్నం పరిధిలో సీఆర్‌జెడ్ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు జరిగాయా.. నిర్మాణాలు జరిగితే ఎప్పుడు చేశారు.. వాటికి సంబంధించిన వివరాలు వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని హైకోర్ట్ ఆదేశాలు చేసింది. సిన్సియర్ అధికారులతో పరిశీలన చేయించాలని ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా చేసిన నిర్మాణాలను కూల్చి వేయాలని ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం ఆదేశించింది. నివేదిక ఇవ్వని పక్షంలో వచ్చే వారం కమిటీలో ఉన్న అధికారులు కోర్ట్ ముందు హాజరుకావాలని ధర్మాసనం ఆదేశాల్లో పేర్కొంది. విచారణ నివేదికను కూడా కోర్టు ముందు ఉంచాలని హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేశారు. వచ్చే వారానికి కేసు విచారణ వాయిదా పడింది.

# సాయం చేయండి అంటూ ట్వీట్ స్పందించిన లోకేశ

**అమరావతి :** క్యాన్సర్ చికిత్సకు సాయం చేయాలంటూ ఓ బాధితుడి కుటుంబం పెట్టిన ట్వీట్ కు మంత్రి నారా లోకేశ్ వెంటనే స్పంది ంచారు. అండగా నిలబడతానని హామీ ఇచా ్చరు. అప్పటికప్పుడు సీఎంఆర్ఎఫ్ నుంచి రూ.3 లక్షలకు ఎల్వోసీ మంజూరు చేశారు. బాధితుడి కుటుంబంతో తన టీమ్ మాట్లాడి వివరాలు సేకరించిందని చెప్పారు.దీంతో క్యాన్సర్ చికిత్సకు అయ్యే ఖర్చును ప్రభుత్వం తెలిపారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఓటేసిన రాష్ట్రపతి



**ఢిల్లీ : ఫిబ్రవరి 5,** :ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ లో భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పురీ, మాజీ మంత్రి మనీశ్ సిసోడియా దంపతులు, ఢిల్లీ బీజేపీ చీఫ్ విజయ్ సన్దేవా ఇతర నేతలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఢిల్లీని తిరిగి గాడిన పెట్టేందుకు ఇదో అవకాశమని కేంద్రమంత్రి హర్దీప్ చెప్పారు.

## తడ్కల్ లో 41వ అఖండ హరినామ సప్తాహము మాఘవారిని పురస్కరించుకొని వైష్ణవ సాంప్రదాయ అఖండ హరినామ సప్తాహ





**సంగారెడ్డి,ఫిబ్రవరి 05, కంగ్టి :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిది, లోని తడ్కల్ గ్రామంలోని స్థానిక శ్రీ రుక్మిణి పాండురంగ మందిరములో మాఘ వారిని పురస్కరించుకొని శ్రీ రుక్మిణి పాండురంగని ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించి వైష్ణవ సాంప్రదాయ అఖండ హరినామ సప్తహామును బుధ వారం రోజున ఘనంగా ప్రార ంభించారు.ఈ సందర్భంగా వైష్ణవ సాంప్రదాయ భక్తులు మాట్లాడుతూ శ్రీ సంత దేహు నివాసి పంచమ వేద లిఖితుడు తుకారం మహారాజ్ అని అన్నారు.తుకారం మహారాజ్ మనిషిగా పుట్టిన ప్రతి మనిషి మాధవునిగా మారవచ్చని మారాలని పంచమ వేదము ద్వారా మానవాళికి హితోపదేశం చేశారని అన్నారు.తుకారం మహారాజ్ తాను స్వయంగా ఆచరించి భగవత్ నామస్మరణ చేసి మానవ దేహముతో వైకుంఠానికి వెళ్లారని అన్నారు.శ్రీ సంత్ తుకారాం మహారాజ్ ప్రేరేపణతో ప్రతి సంవత్సరము లాగానే నిరంతరము అఖండితంగా 41వ సంవత్సర అఖండ హరినామ సప్తాహమును మాఘ మాసము అస్టిమి రోజున మొదలుకొని మాఘమాసము పౌర్ణమికి కాలా కీర్తనతో ముగిస్తుందని అన్నారు.

దైవదిన కార్యక్రమాలు బ్రహ్మ ముహూర్తము 5 గంటల నుంచి శ్రీ రుక్మిణి పాండురంగని ప్రత్యేక అభిషేకాలు మంగళ నిరంజనాలు, 9 గంటల నుం చి ఒంటిగంట వరకు పంచమ వేదమైన తుకారాం మహారాజ్ గాథా భజన, సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు ప్రవచనం,6 గంటల నుంచి 8 గంటల వరకు హరి పాట్, రాత్రి 9 గంటల నుంచి 11 గంటల వరకు హరి సంకీర్తన,రాత్రి 12 గంటల నుంచి 3 గంటల వరకు హరి జాగరణ,3 గంటల నుంచి 5 గంటల వరకు కాకడ హారతి, ప్రతినిత్యం జరుగునని అన్నారు.ఈ కార్యక్రమంలో వైష్ణవ సాంప్రదాయక భావిక భక్తులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సంపన్నులకు దోచి పెట్టే బడ్జెట్



**వరంగల్ జిల్లా : ఫిబ్రవరి. 5. :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా ఆల్ ట్రేడ్ యూ నియన్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టి బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి గన్నార రమేష్. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్. ఏఐ సిటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్రా ప్రతాప్. ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి. ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు కర్షకులకు ప్రజలకు వ్యతిరేకంగా ఉందని అన్నారు సంపన్న వర్గాలకు పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్ ఉందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు .కేంద్ర బడ్జెట్ తీరు చూస్తే ప్రభుత్వం ఎవరి కోసం పని చేస్తుందో అర్థమవుతుందని అన్నారు దేశ సంపదనంతా దోశ పెట్టే విధంగా బడ్జెట్ రూపకల్పన చేసి కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పేదరికం నిరుద్యోగం సామాన్యులపై ధరల భారం పెరిగే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ బడ్జెట్ను వ్యతిరేకించాలని కోరారు కార్మిక వర్గాన్ని నట్టేట ముంచుతూ పెట్టుబడిదారులకు ఉడిగం చేస్తూ మతం మాద ఆర్థిక దివాలా కోరు తనానికి నిదర్శనమని వారు అన్నారు. ఈ బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఎనలేని తీవ్ర నష్టం చేసిందని ఈ రాష్ట్రంలో 8 మంది ఎంపీలు 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణకు రావాల్సిన నిధులు తేవడంలో పూర్తిగా బిజెపి విఫలమైందన్నారు. తక్షణమే కార్మిక కర్షక వ్యతిరేకమైన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్. ఏఐటిసియు జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు. జాన్ పాల్. రైస్ సంగం నాయకులు బాలరాజు. ఐటం నగేష్. ఎగ్న్ మల్లికార్జున్. మాలి ప్రభాకర్. అంకటి శ్యాము. రాఘవరెడ్డి. పద్మ. యాదగిరి. కైలాసం. తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రుల వ్యాఖ్యలు దారుణం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** కేరళను నిరంతరం ఎగతాళి చేస్తున్న కేంద్ర సహాయ మంత్రులు సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రానికి కి చెందిన వామపక్ష ఎంపీలు పార్లమెంటు ముందు నిరసన తెలిపారు. సురేష్ గోపి, జార్జ్ కురియన్ రాజీనామా చేసి క్షమాపణ చెప్పాలని ఎంపీలు డిమాండ్ చేశారు. ఆయన రాజీనామా చేయడానికి ఇష్టపడకపోతే, ఆయనను మంత్రిత్వ శాఖ నుండి తొలగించాలి. సీపీఐ-ఎం లోక్‌సభ నాయకుడు కె. రాధాకృష్ణన్, రాజ్యసభ ఉప నాయకుడు జాన్ బ్రిట్టాస్ నిరసనకు నాయకత్వం వహించారు.

# రైతుల ఆదాయం పెరగడానికి ఎఫ్ పి ఓ ముఖ్యం రైతు ఉత్పత్తిదారుల సంస్థ రైతులకు ఎంతో మేలు ఏఈఓ సంతోష్



**సంగారెడ్డి,కంగ్టిఫిబ్రవరి 05 :** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని నాగూర్ కే గ్రామంలో ఎఫ్ పి ఓ గురించి రైతులకి అవగాహన కల్పించిన వ్యవసాయ విస్తీర్ణాధికారి సంతోష్, ఈ సందర్భంగా ఏఈఓ మాట్లాడుతూ రైతులకి ఎఫ్ పి ఓ,గూర్చి, సవివరంగా రైతన్నలకు సమాచారాన్ని తెలిపి రైతులు ఎఫ్ పి ఓ నీ ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయో జనాలను వివరించారు.వ్యవసాయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థల ( ఎఫ్ పి ఓ ) ప్రాముఖ్యత చాలా కీలకం,ఈ సంస్థలు రైతులకు,ముఖ్యంగా చిన్న రైతులకు,వారి వనరులను సమీకరించడం, మార్కెట్ యాక్సెస్‌ను మెరుగుపరచడం,వివిధ సహాయ సేవలను అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించడంలో కీలకమైన సాధనాలుగా పనిచేస్తాయి.రైతుల సామాజిక-ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో, గ్రామీణాభివృద్ధిని పెంపొందించడంలో స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడంలో ఎఫ్ పి ఓ కీలక పాత్ర పోషిస్తాయి.సమిష్టి చర్య,సహకార సూత్రాల ద్వారా, ఎఫ్ పి ఓ స్ రైతులకు క్రెడిట్, ఇన్‌పుట్‌లు,సాంకేతికత మార్కెట్ సమాచారానికి పరిమిత ప్రాప్యత వంటి సవాళ్లను అధిగమించడానికి వీలు కల్పిస్తాయి. ఎఫ్ పి ఓ స్ వ్యవసాయ రంగంలో సమ్మిళిత వృద్ధి, స్థితిస్థాపకత శ్రేయస్సు వైపు ఒక మార్గాన్ని సూచిస్తాయి. వ్యవసాయ ఉత్పత్తులను ఉత్పత్తి చేసే రైతులు సమూహాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎఫ్ పి ఓ లు ఏర్పడతాయి. వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి,మార్కెటింగ్‌లో సమిష్టిగా పనిచేయడానికి ఎఫ్ పి ఓ లు ఏర్పాటు చేసుకుంటారు. ఎఫ్ పి ఓ ల ప్రయోజనాలు :వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తి,మార్కెటింగ్‌లో సమిష్టిగా పనిచేయడం పరపతి ప్రయోజనాలు పొందడం,కొత్తగా వ్యాపారాలు ప్రారంభించడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి సాయం పొందడం,ఎఫ్ పి ఓ లను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కొన్ని పథకాలను అమలు చేస్తుందని అన్నారు.రైతుల ఆదాయాన్ని పెంచడం ఎఫ్ పి ఓ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అవసరాలను తీర్చడంలో సహాయపడే సేవలు కార్యకలాపాలను అందిస్తుందని అన్నారు.విత్తనాలు,ఎరువులు, పురుగుమందులు వంటి నాణ్యమైన ఉత్పత్తి ఇన్‌పుట్‌లను ( హోల్ సేల్ ) టోకు ధరకు సరఫరా చేయడం.? తక్కువ ఖర్చుతో శుభ్రపరచడం,గ్రేడింగ్ ప్యాకింగ్,నిల్వ లాజిస్టిక్స్ వంటి విలువ జోడింపు సౌకర్యాలను కల్పిస్తుందని అన్నారు. స్ప్రింక్లర్లు, కల్టివేటర్లు, హార్వెస్టర్లు మొదలైన యంత్రాలతో పాటు మౌలిక సదుపాయాలను అద్దెకు కొనుగోలుకు ఇస్తారు. ఉత్పత్తులు, డిమాండ్లు, ధోరణులు,ధరల హెచ్చుతగ్గులు,ప్రభుత్వ నిబంధనలు మొదలైన వాటిపై మార్కెట్ సమాచారాన్ని సభ్యులతో పంచుకోవడం సులభతరం చేస్తుందని అన్నారు.దాని సభ్యుల నుంచి ఉత్పత్తులను సమీకరించడం ద్వారా పెద్ద మార్కెట్లను చేరుకోవడానికి ఎగుమతి ఎంపికలను పొందడంలో సహాయపడుతుందని అన్నారు.నమోదుకాని సంస్థలతో పోలిస్తే పెద్ద మెరుగైన క్రెడిట్ ఎంపికలు అందుబాటులో ఉన్నాయి.

ఒక ఎఫ్ పి ఓ సభ్యుల నుంచి డిపాజిట్లను స్థిర లేదా పునరావృత డిపాజిట్ల రూపంలో స్వీకరించి,వాటిని సరసమైన వడ్డీ రేటుకు రుణాలుగా పంపిణీ చేయవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

# చరిత్రలో లేని విధంగా బీసీలకు చట్ట బద్దత కల్పించింది ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం



**ఓదెల : ఫిబ్రవరి 5 :**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసెంబ్లీ వేదికగా, ప్రవేశపెట్టిన బీసీ కుల గణన పై చట్ట బద్దత కల్పిస్తూ,ఎస్సీ వర్గీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలియజేయండం,పట్ల పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కొలనూరులో తెలంగాణ ఉద్యమకారుడు , పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజి చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 4 వ తేదీన తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మర్చిపోలేని ఒక సువర్ణ దినంగా మారింది అని అన్నారు.మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి ,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , పెద్దపల్లి శాసనసభ్యులు , ప్రజా నాయకులు చింతకుంట విజయరమణ రావు , పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ అధ్యక్షతన క్షేత్ర స్థాయి సమీక్ష నిర్వహించి, సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందించిన అనంతరం నిన్న అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టారు అని తెలిపారు.ఇంతటి మహోన్నత కార్యక్రమాన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి బీసీ కుల సంఘాల నాయకులు , ప్రజలు తరఫున ప్రతి కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్రంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ఉందని,కాంగ్రెస్ పార్టీ మాత్రమే బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తుందని,గతంలో చాలా సంస్కరణలు తీసుకువచ్చిందని మహా త్మాగాంధీ ఉపాధిహామి పథకాన్ని అమలు చేసిందని,పక్షపాతం లేకుండా ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు సమాచార హక్కు చట్టం తెచ్చిందని,రేషన్ కార్డులను అందించనుందని తెలిపారు.


కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏ పథకం అమలు చేసినా కులాలకు అతీతంగా,రాజకీయాలకు అతీతంగా సామాజిక న్యాయంతో ముందుకు సాగుతుందని తేలిపారుదేశంలో ఈ రోజు తెలంగాణ రోల్ మోడల్ గా మారిందని చెప్పారు.పెద్దపల్లి శాసనసభ్యులు , ప్రజా నాయకులు చింతకుంట విజయరమణ రావు , పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ నాయకత్వంలో ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని స్థానిక నాయకులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైరి రవి గౌడ్ , జంగం కోమరయ్య , మధు , రాజు , మల్లయ్య , ఓదెల , లాక్సయ్య , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ శాసన సభ్యుల పాల్వాయి హరీష్ బాబు కృషితోనే రోడ్లు మంజూరు



**కొమరం ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 04,** :కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కృషి వల్ల ప్రతి మండలానికి ఒకటి చొప్పున 10 కోట్ల 60 లక్షలతో రోడ్లు మంజూరయ్యాయి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. ఈ విషయాన్ని కౌటాల మండల బీజేపీ అధ్యక్షుడు కుంచాల విజయ్ బుదవారం విలేకరుల సమావేశంలో తెలిపారు.బీజేపీ మండల అధ్యక్షుడు విజయ్ మాట్లాడుతూ ఎంఎల్ఏ నియోజక వర్గం పై చిత్త శుద్ధితో అభివృద్ధికి కంకణం కట్టుకున్నారు అని, కొంత మంది వివిధ పార్టీల నాయకులు మాయమాటలు చెప్పి ఈ రోడ్లు తామే మంజూరు చేశామని ప్రగల్భాలు పలుకుతున్నారు అని తెలిపారు. ఎంఎల్ఏ హరీష్ బాబు రాబోయే కాలంలో మరిన్ని నిధులు తెచ్చి నియోజక వర్గన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారనీ నియోజక వర్గ ప్రజలకు తెలుసన్నారు.ఈ కార్యక్రమంలో కౌటల మండల్ బీజేపీ అధ్యక్షుడు కుంచల విజయ్ , బీజేపీ ఉప అధ్యక్షుడు బుర్ల రవి ,తల్లపెల్లి సీనియర్ నాయకులు తిరుపతి గౌడ్, అశోక్, బాపురావు మైదా తిరుపతి ఎల్ములే మధుకర్ ఎల్ముల్లే చందు బుమ్మన్న పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**పార్వతిపురం మన్యం జిల్లా : ఫిబ్రవరి 5,** పార్వతీపురం నియో జకవర్గం, సీతానగరం మండలం గుచ్చిమి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పెద్దింటి సంజీవి నాయుడు కుమారుడు దివంగత ఉపాధ్యాయులు శివాజీ అనారోగ్య కారణంగా స్వర్గస్థులు కాగా, నాడు ఫోన్లో పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అల జంగి జోగారావు నాయకులతో పాటు కలిసి వారి నివాసానికి వెళ్లి నాయుడు కుటుంబ సభ్యు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియచేశా రు. ఈ కార్యక్రమంలో ఆ య నతో పాటు మండల, గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 05**

:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం మహారాష్ట్ర కు అక్రమంగా రైతుల వద్ద తక్కువ రేటుకు రేషన్ బియ్యం కోని ఎక్కువ రేటుకు అమ్ముటకు టి వి ఎస్ మోటర్ సైకిల్ పై 2క్వింటల్ బియ్యం లంబిని నగర్ కు చెందిన బడికే అంజన్న కుమార్ వ్యక్తి వద్ద నుండిమహారాష్ట్రకు తరలిస్తున్న బియ్యం పట్టుకొని స్వాధీనం చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఖమ్మం ముత్తుట్టు లో చిరు వృత్తుల రుణ మేళ లక్కి డ్రా పోటీ



**ఖమ్మం : ఫిబ్రవరి 5,** :ఖమ్మం నగరం లోని ముత్తుట్టు మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్ ఖమ్మం వినోద మహల్ రోడ్ బ్రాంచ్ లో నిర్వహించిన చిరు వృత్తుల రుణ మేళా లక్కీ డ్రా పోటీ లో నూట ఇరవై మందికి పైగా వినియోగదారులు ఉండగా, అందులో ఆరుగురు లక్కీ డ్రా ని గెలుచుకున్నారు. గెలిచిన విజేతలకు లక్కీ డ్రా ద్వారా వచ్చిన బహుమతులను బ్రాంచ్ బిఐసి విజేతలకు అందించారు. డ్రాని బ్రాంచ్ బిఐసి రేష్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.విజేతలుగా జె మౌనిక , ఎం రవీందర్ , ఎస్ కే అరిఫా,పి.ప్రేమ్ కుమార్,సి హెచ్ బాబు బహుమతులను అందుకొని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ బిఐసి ఎస్ కె రేష్మ,కార్యాలయ సిబ్బంది సి హెచ్ ఉదయ్ కుమార్, కె ప్రవీణ్ కుమార్ ,బి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## మెంటాడ పీ హెచ్ సి ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి



**విజయనగరం జిల్లా మెంటాడ :ఫిబ్రవరి 5,** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య అధికారి ఎస్ జీవనరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఆస్పత్రిలోని మందులు ఇచ్చు గదిని వ్యాక్సిన్ ఇచ్చి గదిని లేబరేటరీ గదులను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రికి సంబంధించిన రికార్డులను పరీక్షించి సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని అన్ని సేవలను మరింత మెరుగుపరచాలని ఫీల్డ్ లెవెల్ లో చిన్నపిల్లలకి ఇచ్చే వ్యాక్సిన్ కనీసం 95% టార్గెట్ అధిగమించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు సంభవించకుండా మండలంలో పటిష్ట చర్యలు చేపట్టి ప్రజలకు చక్కటి వైద్యం అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె లోకప్రియ, డాక్టర్ జి కల్పన , సీసీ చంద్రశేఖరాజు, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శుల సంఘం ఎన్నిక



**విజయనగరం జిల్లా మెంటాడ , ఫిబ్రవరి 5** :పంచాయితీ విస్తరణా ధికారి పి విమల కుమారి ఆధ్వర్యంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పంచాయితీ కార్యద ర్శుల సంఘం ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో సంఘ అధ్యక్షులుగా ఎల్ ముత్యా లు నాయుడు , ఉపాధ్యక్షులుగా కే గౌరీ, ప్రధాన కార్యదర్శిగా జి కృష్ణ, కోశాధికారిగా అలజంగి రవి, సంయుక్త కార్యదర్శి కే గణేష్, కార్యవర్గ సభ్యులుగా ఎన్ దాలయ్య, ఎం రవి, సిహెచ్ రాంబాబు, పి చిన్నయ్య తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పంచాయతీ విస్తరణ అధికారి విమల కుమారి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన ముత్యాలు మాట్లాడుతూ గ్రామాలలో పంచాయితీల అవశ్యకతను ప్రజలకు తెలియపరుస్తూ ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ మం డలంలో కార్య దర్శుల సమస్యలను పరిష్కరించు విధముగా కృషి చేస్తానని ప్రతి పంచాయతీ కార్య ఓదర్శి అం దుకు సహకరించాలని కోరారు. జిల్లాలో ఉత్తమ పంచాయతీల జాబితాలో మెం టాడ మం డలంనకు సంబంధించిన పంచాయతీలు ఉండేలాగున ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండలములో గల అన్ని గ్రామ పంచాయతీల కార్యదర్శి పాల్గొన్నారు.

## పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



**గుర్రంపోడు : ఫిబ్రవరి 5** :నాగార్జునసాగర్ నియోజ కవర్గం గుర్రంపోడు మండలం మొసంగి గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం గోలి వెంకటేశ్వర్లు - లలిత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్స వాన్ని వేద పండితులు గిరి పంతులు ఆధ్వర్య ంలో ఘనంగా జరిపించారు. శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని మొసంగి పలు గ్రామ ప్రజలు, భక్తులు కళ్యాణాన్ని తిలకించి పులకించిపోయి శివ నామస్మరణ తో గుడి ప్రాంగణం దద్దరిల్లిపోయేలా శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామిని వేడుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణంలో పాల్గొన్న దంపతులు అత్యం ఆంజ నే యులు - అన్నపూర్ణ, చింతల ఉమా మహేష్ =విజయలక్ష్మి, కమ్మంపార్టీ నరసింహ - నాగలక్ష్మి, గోలి శివకుమార్, గోలి మల్లికార్జున్, గోలి శివ, భక్తులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో అవగాహన ర్యాలీ




**చెన్నారావుపేట: 5 ఫిబ్రవరి** :వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,అమీనాబాద్ మోడల్ స్కూల్ లో బేటి బచావో బేటి పడావో వరంగల్ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమంలో భాగంగా సైకిల్ ర్యాలీ నిర్వహించారు. మహిళా సాధికారత కేంద్రం తరపున డిస్టిక్ కో-ఆర్డినేటర్ పావని, జెండర్ స్పెషలిస్ట్ హర్షిత ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పావని, హర్షిత మాట్లాడుతూ: బాలికలు అన్ని రంగాల్లో ముందుండాలని, దానికి చదువు ఎంతో ముఖ్యమని తెలుపుతూ ఆడపిల్లల సంరక్షణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత ఆడపిల్లలు తమ యొక్క హక్కులను వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినీలు పాల్గొన్నారు.

## కుప్పం ఏరియా హాస్పిటల్ కు పేటీఎం ఫౌండేషన్ ద్వారా రెండు అంబులెన్స్ శ్రీ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్ చొరవతో ఒప్పందం జరిగినది




**కుప్పం బీ 05 :** అనగా పేటీఎం ఫౌండేషన్ మరియు కడ వారి ఆధ్వర్యంలో కుప్పం ప్రాంతానికి రెండు అంబులెన్సులు సమకూర్చడానికి ఒప్పందం జరిగింది. శ్రీయుత కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఐఏఎస్ గారి చొరవ మరియు అభ్య ర్థనల మేరకు పేటీఎం కంపెనీ వారు స్థానిక ఏరియా హాస్పిటల్ కు ఒక్కొక్కటి రూ.33, 00, 000/- విలువైన రెండు అంబులెన్స్ లను రూ.66,00,000/- సమకూర్చేందుకు అంగీ కారం తెలుపుతూ చేసుకోవడమైంది. ఈ అంబులెన్సులు అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ సిస్టం ను కలిగి ఉండి అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయాన్ని తప్పించేందుకు సహాయపడతాయి. ఇది కేవలం జిల్లా ఆసుపత్రి లో మాత్రమే అందుబాటులో ఉంటాయి.. ఈ కార్యక్రమంలో శ్రీ యుత గవర్నమెంట్ విప్ మరియు మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ గారు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ శ్రీ పి ఎస్ మునిరత్నం గారు మరియు స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ సురేష్ గారు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం, దేశిదారుపై దాడులు



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా : ఫిబ్రవరి 5, :** కాగజ్‌నగర్ పట్టణములో అక్రమ మద్యం కలిగి ఉన్నారనే సమాచారము మేరకు దాడులు నిర్వహించి (45) ఆఫీసర్ ఛాయిస్ 180 ఎం.ఎల్ బాటి ల్లు, (76) డీకే విస్కీ 180 ఎం.ఎల్ బాటిల్లు, (31) రాయల్ స్టాగ్ విస్కీ180 ఎం.ఎల్ బాటిల్లు, స్వాదీన పరుచుకొని రత్నం శ్రీకాంత్, వోగ్గు దివాకర్, అన్నుమాన్ సింగ్ మరియు బైక్‌పై (200) దేశిదారు తరలిస్తు పట్టుబడిన యేనం రాజుపై కేసు నమోదు చేసినట్టు కాగజ్నగర్ ఎక్సైజ్ సీఐ వి. రవి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు పి.లోభానంద్, ఐ.సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భాగ్యనగరానికి బుల్లెట్ రైలు..

# హైదరాబాద్‌ముంబై మధ్య హైస్పీడ్ రైల్ కారిడార్

**హైదరాబాద్-ముంబై మధ్య హైస్పీడ్ రైలు కారిడార్ దీనిని బెంగళూరు, చెన్నై వరకు విస్తరించే యోచన దేశంలోని ప్రధాన నగరాలను బులెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు హైదరాబాద్ నుంచి ముంబై, బెంగళూరు, చెన్నైకి ఇక రెండుమూడు గంటల్లోనే**




**హైదరాబాద్ ఫిబ్రవరి 5,** హైదరాబాద్ వాసులు బుల్లెట్ రైలు ఎక్కే రోజులు ఎంతో దూరంలో లేవు. దేశంలోని ప్రధాన నగరాలను బుల్లెట్ రైలుతో అనుసంధానించే భారీ ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే నిర్ణయించింది. ఈ కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించ తలపెట్టిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని యోచిస్తోంది. అదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరుకు మధ్య ప్రయాణ దూరం గంటల్లోకి తగ్గిపోతుంది. ప్రస్తుతం ముంబై-అహ్మదాబాద్ మధ్య జపాన్ సంస్థ సాంకేతికత, ఆర్థిక సాయంతో హైస్పీడ్ కారిడార్ నిర్మిస్తున్నారు. ఈ మార్గంలో జపాన్ తయారీ బుల్లెట్ రైలు నడవనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని హైస్పీడ్ కారిడార్లు నిర్మించనున్నారు. వాటిలో పైన పేర్కొన్న హైదరాబాద్-ముంబై, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై మార్గాలు కూడా ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, భూగర్భ మార్గాల్లో నిర్మిస్తారు. హైదరాబాద్-బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లలో హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్లేందుకు 11 గంటలు, వందేభారత్‌లో ఎనిమిదిన్నర గంటల సమయం పడుతోంది. అదే బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కేవలం 2 గంటల్లోనే బెంగళూరు చేరుకునే వెసులుబాటు లభిస్తుంది. అలాగే, హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా, సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటల సమయం పడుతుంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే ఈ సమయం రెండున్నర గంటలకు తగ్గిపోతుంది. అయితే, ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 సంవత్సరాలు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## తాటినగర్ గ్రామస్తుల రోడ్డు సమస్య తీర్చిన పాత్రికేయులు

**బీటీ రోడ్డు మంజూరు కావడంతో గ్రామస్తుల హర్షం పాల్వాయి హరీష్ బాబు ఎమ్మెల్యే కు,మీడియా పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు పలువురు పాత్రికేయులు గ్రామస్తుల రహదారి రోడ్డు సమస్యను ప్రచురించడంలో ఎనలేని కృషి**



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఫిబ్రవరి 05 :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన రోడ్డుతో నరకయాతన అనుభవిస్తున్నామని. గ్రామస్తులు పలుమార్లు గతంలో మీడియాతో వాపోయారు. ఇది చలించి పోయిన కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కు చెందింన పాత్రికేయులు దుర్గం శరత్ చంద్ర, సూరన్న, కుమ్మరి లింగయ్య, రవీందర్, కృష్ణపల్లిసురేష్. గ్రామస్తులు రహదారి రోడ్డు సమస్యలు కళ్ళకు కట్టినట్లుగా అధికారులకు ప్రపంచానికి చేరవేయడంలో ఎనలేని కృషి చేయరని గ్రామస్తులు పాత్రికేయుల వృత్తి నైపుణ్య రీత్యా పట్ల కొనియాడారు. ఎన్నో సుదీర్ఘంగా ఉన్న తమగ్రామ రోడ్డుపై ఏ ఒక్క అధికారి అధికారులు స్పందించడం లేదని వారు గతంలో మీడియా పాత్రికేయులతో,మీడియాతో ఆవేదన తమ రోడ్డు సమస్యను అధికారుల పనితీరును ఆరోపించారు. రహదారి రోడ్డుపై కంకర బయట తేలి రోడ్డుపై ప్రయాణంలో చిన్నపిల్లలు ఆటోల మీద స్కూల్ కు పోవడానికి నరకయాతన అనుభవి స్తున్నమని అయిన కూడా తమను తమ రహదారి రోడ్డు సమస్యను పట్టించుకునే నాదుడు కారువయ్యా రని తెలిపారు. ప్రజల వాహనదారుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి అలుముకుని వుందని వారు అప్పట్లో వారు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని కన్నీటి పర్యంతం అవుతూ మీడియా పాత్రికేయులను కోరారు. గ్రామాల రహదారి రోడ్డు సగానికి సగం అద్వాన్నంగా చెడిపోయింది ఈ రహదారి రోడ్డు గుండా నిత్యం సంఖ్యలో వాహనాలు మండల కేంద్రానికి వస్తూ పోతుంటాయని. వాహనదారులు,స్థానికులు,ప్రజలు తెలిపారు. రహదారి రోడ్డు అద్వాన్నంగా చెడిపోయిన వాహనదారులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్న సంబంధిత అధికారులు చూసినట్టుగా పట్టించుకోవడం లేదని వాహనదారులు రహదారి రోడ్డుకు అనుసంధానం ఉన్న గ్రామాల ప్రజలు,స్థానికులు అప్పట్లో ఆరోపించారు. రోడ్డుకు ఇరువైపుల పెద్దపెద్ద గుంతలు అలుముకుని ఉన్నాయని ఏ ప్రమాదం ఎప్పుడు ఎలా జరుగుతోందని బిక్కుబిక్కుమంటూ రాత్రివేళల్లో ప్రయాణిస్తు న్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అధ్వానంగా ఉన్న రోడ్డుకు మరమ్మతులు చేయించాలని,రోడ్డు అస్తవ్యస్తంగా ఉంటే ఎలా ప్రయాణం చేసేదని. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అద్వాన్నంగా ఉన్న రహదారి రోడ్డుకు సంబంధించిన అధికారులు మరమ్మతు పనులు చేపట్టాలని అద్వాన్నంగా చెడిపోయిన రహదారి రోడ్డుని బాగుచేయాలని వాహనదారులు ,స్థానికులు, ప్రజలు మీడియాను ఆశ్రయించారు. దీంతో ఎట్టకేలకు ఎమ్మెల్యే,పాత్రికేయులు, మీడియా కృషి ఫలితంగా తాటినగర్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు అయిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. పాత్రికేయులు అనునిత్యం తమ రోడ్డు సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళిందని. దీనికి తగిన ఫలితం ఇన్నాళ్లకు తమ రహదారి రోడ్డు కష్టాలు పోతాయని గ్రామస్తులు భావిస్తున్నారు.

## ఘనంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం



**హుజూర్ నగర్ : ఫిబ్రవరి 5,** :సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ పట్టణం లో సూర్యాపేట జిల్లా కార్యాలయం జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు గోపి మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయము ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బోర్డ సైదులు మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకిలా రాజన్న మాదిగ, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ కార్యాలయం హుజూర్ నగర్ లో ఓపెన్ చేయటం చాలా సంతోషంగా ఉన్నది ఎమ్మార్పీఎస్ ఉద్యమం పోరాటలొ ఎన్నో అంవతరాలకు గురైనప్పటికిని వినుతిరగక ఆలు పెరగని పోరాటం కొనసాగించి ఏబిసిడి వర్గీకరణ దిశగా పయనం సాగిస్తూ సమాజానికి ఉపయోగకరమైన ఉద్య మాలు చేపట్టి నేడు దేశంలోనే గుర్తింపు పొందిన ఉద్యమంగా రూపు దాల్చుకున్న ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అన్నారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గాదె రమేష్, ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు, ఎం జె ఎఫ్ సీనియర్ నాయకులు వెంకటరత్నం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింత్రియాల బాలచంద్రుడు, మంద భిక్షం, భీమప్పంగు శీ ను, , మండల అధ్యక్షులు మేరుగ మట్టపల్లి, ఇరుకు ప్రభు అరుణ్, విజయ్, ఎం జె ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్, జిల్లా సహాయ కార్యదర్శి కాంపాటి సందీప్,ఎం జె ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు బయ్యారపు రవీందర్ నియోజకవర్గ కోశాధికారి రుద్ర పొంగు శ్యామ్, ఎం జె ఎఫ్ మఠంపల్లి మండలం అధ్యక్షులు సుధాకర్ మాజీ ఎంపీపీ గరిడేపల్లి శీను,గ్రామ శాఖ అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి ఎం జె ఎఫ్ అనుబంధ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ అధికారం ఇక వైసిపిదే

**అమరావతి,ఫిబ్రవరి5**: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బతుకుతోందని.. ఈ రాష్ట్రాన్ని 30 ఏళ్ల పాటు ఏలుతోందని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ జోస్యం చెప్పారు. వచ్చేది వైసిపియేనని, అందరూ ధైర్యంగా ఉండాలన్నారు. అయితే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరిస్తారు.. దొంగ కేసులు పెడతారు.. అలాగే జైల్లో సైతం పెడతారని.. అయినా రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్పష్టం చేశారు. మీకు మంచి చేసిన వారినీ.. అలాగే చెడు చేసిన వారినీ.. ఇద్దరినీ గుర్తుపెట్టుకొండంటూ పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా వైఎస్ జగన్ కీలక సూచన చేశారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో విజయవాడ నగరపాలక సంస్థలోని వైసీపీ కార్పొరేటర్లతోపాటు ముఖ్య నాయకులతో మాజీ సీఎం వైఎస్ జగన్ సమావేశమయ్యారు. ఒక్కటే గుర్తు పెట్టుకొండంటూ పార్టీ కేడర్‌కు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ జగన్ 2.0 వేరుగా ఉంటుందన్నారు.

ఈసారి కార్యకర్తల కోసం జగన్ ఏం చేస్తాడో చూపిస్తాని తెలిపారు. గతంలో పార్టీ శ్రేణులకు అధిక ప్రాధాన్యత ఇవ్వ లేకపోయానని చెప్పారు. అయితే పార్టీలోని కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని ఎవరిని వదిలిపెట్టమని వైఎస్ జగన్ హెచ్చరించారు. అక్రమ కేసులు పెట్టిన వారిపై ప్రైవేట్ కేసులు వేస్తామని స్పష్టం చేశారు. వారిని చట్టం ముందు నిలబెడతాంటూ వారికి వైఎస్ జగన్ భరోసా కల్పించారు. గత జగన్ ప్రభుత్వ హాయంలో కార్యకర్తలకు అంత గొప్పగా చేయ లేక పోయిండవచ్చు..

## హైదరాబాద్ టు బెంగళూరు 618 కి.మీ ఈ రైల్లో కేవలం 2 గంటలే జర్నీ

**హైదరాబాద్ :**హైదరాబాద్ నుండి బెంగళూరు మధ్య దూరం 618 కిలోమీటర్లు... ఈ ఐటీ సిటీస్ మధ్య నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగిస్తుంటారు. కొందరు సొంత కార్లలో, మరికొందరు ట్రావెల్స్ బస్సులు, ఇంకొందరు రైళ్లలో ఈ రెండు నగరాల మధ్య ప్రయాణిస్తుంటారు... వీరికి 6 గంటల నుండి 10 గంటల సమయం పడుతుంది... రైలు ప్రయాణానికి ఏకంగా 12 గంటలు అంటే సగంరోజు ప్రయాణానికే పోతుంది. హైదరాబాద్-బెంగళూరు మధ్య వేగవంతమైన ప్రయాణం కోసం విమానం ఆశ్రయించాల్సిందే. విమానంలో అయినా గంటకు పైగానే సమయం పడుతుంది. అయితే ఇది బాగా ఖర్చుతో కూడుకున్నది... కాబట్టి ఐటీ నిపుణులు, వ్యాపారులు మాత్రమే ఎక్కువగా విమాన ప్రయాణాన్ని ఎంచుకుంటారు. సామాన్యులు ఏ బస్సో, రైలో పట్టుకుని ప్రయాణించాల్సిందే. అయితే ఇలా ఐటీ సీటీస్ హైదరాబాద్-బెంగళూరు మధ్య ఆపసోపాలు పడుతూ గంటల తరబడి



ప్రయాణించేవారికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ రెండు నగరాల మధ్య దేశంలోనే అత్యంత వేగంగా నడిచే బుల్లెట్ ట్రైన్ ను ప్రతిపాదించింది... ఈ మేరకు రైల్వే శాఖ కీలక ప్రకటన చేసింది. దేశంలోని ముఖ్య నగరాలు, రాష్ట్రాలను కలుపుతూ ఈ బుల్లెట్ ట్రైన్ ను ప్రతిపాదించిది రైల్వే శాఖ. ఇలా తెలంగాణ రాజధాని హైదరాబాద్ నుండి కర్ణాటక రాజధాని బెంగళూరుకే కాదు తమిళనాడు రాజధాని చెన్నై, మహారాష్ట్ర రాజధాని ముంబైని కలిపేలా బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ ను రూపొందించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తికావడానికి చాలా సమయం పడుతుంది... అయితే ఒక్కసారి ఈ బుల్లెట్ రైలు పరుగులు ప్రారంభమైతే ఈ నగరాల మధ్య ప్రయాణ సమయం విమాన ప్రయాణం స్థాయికి చేరుతుంది. ప్రస్తుతం భారతదేశంలో అత్యంత వేగంగా నడిచే రైళ్ళు వందే భారత్ ఎక్స్ ప్రెస్ లు. వివిధ మార్గాల్లో నడుస్తున్న ఈ రైళ్ల గరిష్ట వేగం 160 కిలోమీటర్లు పర్ అవర్ మాత్రమే. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న బుల్లెట్ రైలు వేగం ఏకంగా గంటకు 300 కి.మీ వుండనుంది. అంటే వందేబారత్ రైళ్ల కంటే ఇవి డబుల్ స్పీడ్ లో దూసుకుపోనున్నాయి. ప్రస్తుతం అహ్మదాబాద్, ముంబై నగరాల మధ్య హై స్పీడ్ రైల్ కారిడార్ ప్రాజెక్టును చెప్పట్టారు. జపాన్ సాంకేతిక సహాయంలో ఈ నగరాల మధ్య బుల్లెట్ ట్రైన్ ప్రయాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. 2028-29 నాటికి ఈ ప్రాజెక్ట్ పూర్తిచేయాల్సి వుంది. ఈ బుల్లెట్ ట్రైన్ ఏకంగా 350 కి.మీ పర్ అవర్. అంటే కేవలం గంట గంటన్నరలో ముంబై టు అహ్మదాబాద్ ప్రయాణం సాగుతుందన్నమాట. ఇలా హైదరాబాద్, బెంగళూరు మధ్య కూడా హై స్పీడ్ రైలు మార్గాన్ని ప్రతిపాదించారు. గంటకు 320 కి.మీ ప్రయాణించే ఈ బుల్లెట్ ట్రైన్ అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుండి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే చేరుకోవచ్చు. ఈ రెండు నగరాల మధ్య దూరం 618 కి.మీ రైల్వే ట్రాక్ ను సిద్ధం చేయనున్నారు. ఇది 2041 నాటికి అందుబాటులోకి రానుంది. ఇలాగే హైదరాబాద్, ముంబై మధ్యకూడా ఈ బుల్లెట్ ట్రైన్ ప్రతిపాదన వుంది. ఈ రెండు నగరాల మధ్య 711 చేయనున్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఎస్సీ వర్గీకరణ బిల్లు మాలలకు అన్యాయం జరిగింది



**సిద్దిపేట జిల్లా :** మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు జంజీరపు ఎల్లేష్ ఎస్సీ వర్గీకరణ పై మాట్లాడుతూ తేదీ:04:02:2025 నాడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్ పాస్ అయినది తదుపరి బిల్లు న్యాయ పరిశీలనకు మరియు రాష్ట్రపతి పరిశీలనకు పంపడం జరుగుతుంది రాష్ట్రపతి పరిశీలనలో కూడా న్యాయ కోవిదులతో చర్చించి ఆమోదం తెలపవలసి ఉంటుంది ఈ బిల్లు విషయంలో సుప్రీంకోర్టు ఆగస్టు ఒకటో తారీఖున తీర్పులో ఇంపరికల్ డేటా ప్రకారం వర్గీకరణ జరగాలని ఆ డేటా శాస్త్రీయబద్ధంగా ఉండాలి అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎస్సీ వర్గీకరణ బిల్లులో శాస్త్రీయ బుద్ధంగా లేదని విషయం అందరూ గమనించాలి కావున కచ్చితంగా సుప్రీంకోర్టు లో ఈ బిల్లుకు చుక్క ఎదురు కావడం ఖాయం... దీనిని బట్టి వర్గీకరణ బిల్లు జాప్యం ఎక్కువ పట్టే అవకాశం ఉంది ఈ బిల్లుకు వ్యతిరేకంగామాలలు మాల ఉపకలాలు న్యాయపోరాటం కొరకు పెద్ద ఎత్తున ఉద్యమానికి ప్రతి ఒక్కరు సిద్ధం కావాలని కోరారు. ఈరోజు అనగా బుధవారం ఫిబ్రవరి 5వ తేదీన పాత బస్టాండ్ వద్ద కేంద్ర రాష్ట్ర ప్రతిపక్షాల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ లు అల్లిబిల్లి నరసింహారావు, గూడమల్ల సత్తయ్య, సామాజిక ఉద్యమకారుడు కోదాటి శ్రీనివాస్, కోకన్వీనర్ బొమ్మల విజయ్, పోతుల మోహన్, మాల మహానాడు ప్రచార కార్యదర్శి గుడిసెల దేవదాస్ , ఏడ శేఖర్, బొమ్మల అజయ్, గ్యాదరి వాసు తదితరులు పాల్గొన్నారు

# వీకే ఓసి ని ప్రైవేట్ వారికి ఇవ్వడం వెంటనే సింగరేణి యాజమాన్యం మానుకోవాలి

### కొత్తగూడెం ఏరియా జిఎంకు వినతిపత్రం అందజేసిన ఏఐటీయూసీ నాయకులు.



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఎం.షాలెం రాజు కి ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి కమిటీ తరఫున మెమోరడం ఇవ్వడం జరిగింది కొత్తగూడెం ఏరియాలో వీకే ఓసి వస్తదని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న కార్మికులకు నిరాశ మిగిలిందని,వీకే ఓసిని ప్రైవేటుకు ఇవ్వాలని మేనేజ్మెంట్ వారు నిర్ణయించడం జరిగిందని తెలిసిన వెంటనే ఏఐటీ యూసీ యూనియన్ దీనిని వ్యతిరేకించింది. 2003 లో ఇల్లందు ఏరియా కోయగూడెంలో జరిగిన సమ్మెతో సింగరేణి మేనేజ్మెంట్ మరియు ఏఐటీయూసీ తో ఒప్పందం కుదిరింది ఆ ఒప్పందంలో మట్టి తీసే పనులు ప్రైవేటు వ్యక్తులతో తీసి బొగ్గు తీసే పనులను సింగరేణి కార్మికులచే తీయాలని నిర్ణయించడం జరిగింది అలాగే వీకే ఓసి ని కూడా ఆ ఒప్పందం ప్రకారంగా ఓబీని ప్రైవేట్ వారితో తీసిబొగ్గును సింగరేణి కార్మికులచే తీయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వట్టి కొండ మల్లికార్జునరావు, సెంట్రల్ ఆర్గనైజింగ్కార్యదర్శిగనిగల వీరస్వామి,ఏరియా జాయింట్ సెక్రెటరీ జక్కుల గట్టయ్య మైనింగ్ ఇంచార్జి టి శేషగిరిరావు సత్తుపల్లి బ్రాంచి సెక్రటరీ సముద్రాల సుధాకర్, గుమ్మడి వీరయ్య,తిరుపతి, ట్రేడ్స్ మెన్ ఏరియా సెక్రెటరీ సాంబమూర్తి , కూర రమేష్ , గౌరీ ప్రసాద్,ఆది,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని భారత మహిళా క్రికెటర్ గొంగడి త్రిష మర్యాదపూర్వకంగా కలిశారు



### ఐసీసీ అండర్ 90 టి 20 ప్రపంచ కప్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిషను అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి ఆమెకు కోటి రూపాయలు నజరానా అందించారు

**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** భద్రాచలం రామ గడ్డమీద పుట్టిన గొంగడి త్రిష అండర్ 19 ప్రపంచ కప్ టీం లో మరో సభ్యురాలు ధృతి కేసరి టీం హెడ్ కోచ్ నౌషిన్ ట్రైనర్ శాలినికి 10 లక్షలచొప్పున ప్రకటించారు త్రిషను సత్కరించిన సీఎం భవిష్యత్తులో దేశం తరఫున మరింతగా రాణించాలని ఆశించారు టి20 వరల్డ్ కప్ టోర్నీ ఆరంభం నుంచి ఆల్ రౌండ్ ప్రదర్శనలో త్రిష అదరగొట్టింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటిశ్రీనివాస్‌రెడ్డిఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కొత్తగూడెం జిల్లాఎమ్మెల్యేలు

# లక్ష్మీదేవిపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వేంకటేశ్వర రావు ను పోలీసులు ఉదయం అక్రమ అరెస్టు చేశారు



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** లక్ష్మీదేవిపల్లిమండలంలో కొట్టి వెంకటేశ్వరరావు అధ్యక్షులు మాట్లాడారు నాతో పాటు మండల పరిధిలోని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను రెండవరోజుకూడాఅరెస్టు చేస్తున్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యం కూనీ చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నాయకులను అక్రమ అరెస్టు చేసి భయభ్రాంతులకు గురి చేయటాన్ని ఈ అక్రమ అరెస్టులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడుగా తీవ్రంగా ఖండిస్తున్నాను.కొట్టి వేంకటేశ్వర రావుబిఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు

## ప్రతిరోజు ఈ అరెస్టు లేందని ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ మండల బీసీ సెల్‌ప్రెసిడెంట్ శేషాద్రి వినోద్



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05..** లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ బీసీ సెల్ ప్రెసిడెంట్ కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ లక్ష్మీదేవిపల్లి పోలీసులు వారు ఉదయం అక్రమంగా అరెస్టు చేసినారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలందరూ వ్యతిరేకంగా ఉండటాన్ని జీర్ణించుకోలేక ప్రభుత్వ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### ఇచ్చిన మాట మేరకు కులగణనచేసి చూపించాం స్థానిక ఎన్నికలకు సమయాత్తం కావాలి సిద్దిపేటలో బిఆర్ఎస్ నామరపాలు లేకుండా చేయాలి ముఖ్యమంత్రి నిరేవంత్ రెడ్డి ని కలిసిన పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తన కుమార్తె వివాహానికి రావాలని ఆహ్వాన పత్రిక అందజేసిన దరిపల్లి చంద్రం ఆప్యాయంగా పలకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





**సిద్దిపేట :** కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను గడపగడపకు వెళ్లి వివరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించినట్లు పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తెలిపారు. హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో తన కుమార్తె వివాహం ఉన్నందున వచ్చి ఆశీర్వదించాలని కోరుతూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ తో కలిసి దరిపల్లి చంద్రం ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ లను ఆప్యాయంగా పలకరించారు. సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ఈ విషయాన్ని సిద్ధిపేట ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన చేసి చూపించామని 42 శాతం అమలు చేసి చూపిస్తామని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమయాత్తం కావాలని అందుకు నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన హామీలు వివరించాలని అన్నారు. సిద్ధిపేటలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకునేలా కృషి చేయాలని బిఆర్ఎస్ నామరపాలు లేకుండా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాకి ఆనంద్ రియాజుద్దీన్ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గయాజుద్దీన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

# మోడీ నియశీత పాలనగా తీసుకువచ్చిన, మూడు వ్యవసాయక నల్లా చట్టాలు కార్మిక చట్టాలను దేశ ప్రజలు ప్రతి ఘటించాలి

### స్థలం-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెంటర్ మంచికంటి భవన్




**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** కొత్తగూడెం సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర రైతు కార్మిక సంఘాల ప్లాట్ఫామ్ జాయింట్ కమిటీల ఆధ్వర్యంలో
మంచి కంటి భవన్ లో సలిగంటి శ్రీనివాస్, కుల్సోత్ ధర్మ,బుర్ర వెంకన్న, ఎస్ కే ఉమర్ భూక్య కిషన్ అధ్యక్షతన జరిగింది.
ఈ సదస్సులోఎస్ కె ఎం జిల్లా రాష్ట్ర నాయకులుముత్యాల విశ్వనాథం,ఏజె రమేష్, గుమ్మడి నరసయ్య, జడ సీతారామయ్య, కందగట్ల సురేందర్ లో పాల్గొని ప్రసంగిస్తూఈనెల 5న కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ మరియు వ్యవసాయక నల్ల చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకోవాలని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేయాలని కేంద్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా మన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో సదస్సు నిర్వహణ జరిగింది. నరేంద్ర మోడీ కేంద్రంలో నియంతగా కొనసాగుతూ వ్యవసాయక మూడు నల్ల చట్టాలను, 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించి కార్మిక కర్షకులకు కట్టు బానిసలుగా చేసే చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని అన్నారు. 13 నెలలు వెముకలు కోరిక చలిలో 760 మంది రైతుల బలిదానాలతో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ నడి సెంటర్లో విరోచితమైన రైతాంగ ప్రతిఘటన పోరాటాలు జరిగాయని భారత దేశ చిత్రపటంలో సువర్ణ అక్షరాలతో అవి లిఖించదగినవని ఈ సందర్భంగా రైతు పోరాటాలను గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెల్లుబుక్కిన రైతు పోరాటాలను చూసిన బిజెపి ప్రభుత్వం వాటిని ఉపసంహరించుకుంటామని లిఖితపూర్వకంగా వ్రాసి ఇచ్చి, తమ ఎన్నికల ప్రయోజనాల కోసం పచ్చి మోసకారితనాన్ని మోడీ ప్రభుత్వం దివాలా కోరు విధానాన్ని అనుసరించిందని బ్రహ్మలజాతి సామ్రాజ్యవాద గుత్త ఆధిపత్యం కొరకు దేశం పెట్టుబడి దారులకు ఆదానీ అంబానీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధంగా మోడీ సంస్కరణ ఆర్థిక విధానాలు ఉన్నాయని ప్రభుత్వ తీరుపై ధ్వజమెత్తారు. దానికి నిదర్శనమే దేశ ఆర్థిక బడ్జెట్ రూపకల్పన గా ఉంది, బీహార్ తదితర ఎన్నికల నేపథ్యంలో సూసంపన్నుల గెలిపించుకోవడం కోసం తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఎన్నికల బడ్జెట్ సంపన్నుల కోసం ఏర్పాటుచేసిన విధంగా ఉన్నది తప్ప అట్టడుగు వర్గాలకు పేదలకు పనికొచ్చే బడ్జెట్ లాగా లేదని విమర్శించారు. ముఖ్యంగా ఆదాని అంబానీ కార్పొరేషన్ ప్రభుత్వ ఆస్తులను సంపదను దోచిపెడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ కార్పొరేట్ జేబులు నింపుతుందని మండిపడ్డారు ఈ దేశానికి రైతే రారాజు రైతే వెన్నుముకని చెప్పే కేంద్ర ప్రభుత్వం రైతుల నడ్డి విరిచి, పెట్టుబడుదారులకు కట్టు బానిసలుగా చేసే నల్ల మూడు వ్యవసాయక చట్టాలను, 44 కార్మిక చట్టాలను బ్రిటిష్ కాలం నాటి చట్టాలను కార్మికులకు మెడకు ఉరిత్రాడుల బిగించే క్రూరమైన చట్టాలను తీసుకురావడం అత్యంత దుర్మార్గమైన వైఖరిని ఈ వైఖరిని ప్రతి ఒక్కరు ఎండగట్టాలని మోడీ ఆర్థిక పారిశ్రామిక సంస్కరణ విధానాలని ప్రజలు దేశవ్యాప్తంగా ప్రతిఘటించాలని,ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యమై మోడీ అనుసరిస్తున్న సామ్రాజ్యవాద బహుళ జాతి విధానాలని తూర్పాల పట్టాలని దేశ ప్రజలకి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు సంయుక్త కిసాన్ మోర్చా, ప్లాట్ఫామ్ ఆఫ్ సెంట్రల్ ట్రేడ్ యూనియన్ జిల్లా కమిటీలు

# మానవత్వాన్ని చాటుతున్న జర్నలిస్టు కిరణ్ గండికోట

### మానవసేవయే మాధవసేవ కిరణ్ జర్నలిస్ట్ నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధులకు తన వంతు సహాయ సహకారాలుసొంత ఖర్చులతో సేవలు అందిస్తున్న జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గండికోట జర్నలిస్ట్ కిరణ్ కు పలువురి అభినందనలు



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** కొత్తగూడెంలో గత కొన్ని నెలలుగా కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి ఎన్నో ఇబ్బందులు పడుతూ ఫుట్ పాత్ మీద జీవనం సాగిస్తున్న వృద్ధుడు బాబూరావు.అతని దుర్భర జీవితాన్ని, కాళ్లకు ఇన్ఫెక్షన్ అయి అతను పడుతున్న బాధను గమనించిన జర్నలిస్ట్ కిరణ్ కుమార్ గత నెలలో ఉచిత వైద్య సేవలు అందేలా సహకరించి,తన స్వంత డబ్బుతో రెండు నెలలకు సరిపడా ఖరీదైన మందులు ఇప్పించాడు. సొంత అయిన వాళ్లే పట్టించుకోని పరిస్థితుల్లో, ఇబ్బందుల్లో ఉన్న వారిని చూసి పలకరిస్తే ఎక్కడ సహాయం అడుగుతారేమోనని పరిచయం ఉన్న వాళ్ళు పక్కకి తప్పుకొని వెళ్తున్న నేటి రోజుల్లో, తనకేమీ కానటువంటి తనకు సంబంధం లేని నిర్భాగ్యుల పట్ల కిరణ్ కుమార్ ఔదార్యాన్ని చూపిస్తున్నాడు. చలికి వణుకుతూ ఫుట్ పాత్ మీద ఉన్నటువంటి అనాథలకు దుప్పట్లను స్వెటర్లను పంపిణీ చేసి నిర్భాగ్యుల పట్ల తన మానవత్వాన్ని చాటుకున్నాడు. కాళ్లకు ఇన్ఫెక్షన్ అయిన బాబూరావును కిరణ్ స్వయంగా ఆటోలో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లి దగ్గరుండి తాను కూడా ఫస్ట్ ఎయిడ్ చేయడంలో సహాయ పడ్డారు. మానవసేవే మాధవసేవ అని పెద్దలు చెప్పిన మంచి మాటే స్ఫూర్తిగా కిరణ్ కుమార్ సేవలు నిలుస్తాయి. వయస్సులో చిన్న వాడే అయినా కిరణ్ ఆలోచనలు, పనులు గొప్పవి అనడంలో అతిశయోక్తి లేదు. ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవాలని కిరణ్ కోరుతున్నారు. కిరణ్ కుమార్ సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఇటువంటి మంచి కార్యాలు కార్యక్రమాలు చేస్తున్న కిరణ్ జర్నలిస్టుగా ఉండడం గర్వకారణం.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో మణుగూరు ఇంచార్జ్ వేముల స్వరూపాకు ఆర్థిక సహాయం

### నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ స్వరూప నాన్న దశదినకర్మ కు చేయూత1.75 కేజీల బియ్యంలి 2.5000 రూపాయల ఆర్థిక సహాయం



**భద్రాద్రి కొత్తగూడెం ఫిబ్రవరి 05.** మణుగూరు ఇంచార్జ్, స్టేట్ జనరల్ సెక్రటరీ వేముల స్వరూప నాన్న దశదినకర్మకు సఖి జాతీయ మహిళా మండలి తరఫున ఆర్థిక సహాయం చేయడం జరిగినది కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవడమే సఖి జాతీయ మహిళా మండలి ముఖ్య ఉద్దేశమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు మణుగూరులో ఇప్పటికే చాలా సేవా కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నామని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు సేవా కార్యక్రమాలు చేస్తున్న ఏకైక సంస్థ సఖి జాతీయ మహిళా మండలి భారత దేశంలోనే అగ్రస్థానంలో కొనసాగుతుందిఈ కార్యక్రమంలో, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ జన్నా స్వరలత ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు బత్తుల సుజాత, జాతీయ అధికార ప్రతినిధి భోగినేని వరలక్ష్మి, స్టేట్ కన్వీనర్ గైని లక్ష్మీబాయి, నేషనల్ కమిటీ మెంబర్స్ గైని మౌనిక, పెంట్యాల దీప్తి చౌదరి, రేణుక తదితరులు పాల్గొన్నారు

## డిఫెన్స్ క్లస్టర్ ను ఏర్పాటు చేయండి రక్షణ మంత్రి రాజ్ నాథ్ కు నారా లోకేష్ వినతి



**న్యూఢిల్లీ :**న్యూఢిల్లీ కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఢిల్లీలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా ఏపీలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని కోరారు.డిఫెన్స్ రంగం పరికరాల తయారీలో పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉద్యోగ అవకాశాలు వస్తున్న నేపథ్యంలో కొన్ని యూనిట్లు ఏపీకి వచ్చేలా సహకరించాలన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా తయారుచేసిన రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పట్టాలు ఎక్కిస్తున్నామని తెలిపారు. కేంద్రం అందించిన సహకారంతో రాష్ట్ర రాజధాని అమరావతి పనుల పురోగతి, పోలవరం పనులు సాగుతున్న తీరును రాజ్ నాథ్ కు తెలియజేశారు.ఇక గత పాలకుల అనాలోచిత విధానాలతో రూ.10 లక్షల కోట్ల అప్పుల్లో మునిగిన రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తోందంటూ ఏపీ అభివృద్ధికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా ఏపీని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందని మంత్రి లోకేశ్ చెప్పారు.

కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాస వర్మ, ఎంపీలు పాల్గొన్నారు.

## సెల్లార్ తవ్వకాల్లో అపశృతి.. మట్టి దిబ్బలు కూలి ముగ్గురు మృతి



**హైదరాబాద్, ఫిబ్రవరి 5:** నగరంలోని ఎల్బీనగర్‌లో విషాదం చోటు చేసుకుంది. సెల్లార్ తవ్వకాల్లో అపశృతి చోటు చేసుకుంది. సెల్లార్ లోపల పనిచేస్తుండగా పైనుంచి మట్టిదిబ్బలు కుప్పకూలాయి. ప్రమాద సమయంలో నలుగురు కార్మికులు సెల్లార్లో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో మట్టిదిబ్బలు పడటంతో ముగ్గురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మట్టిదిబ్బల కింద నుంచి మూడు మృతదేహాన్ని బయటకు తీశారు.అయితే రెండు గంటల పాటు శ్రమించిన తర్వాత అతికష్టం మీద మూడు మృతదేహాలను వెలికితీశారు. మృతి చెందిన ముగ్గురు బీహార్‌కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. మృతులు వీరయ్య, వాసు, రాములుగా తెలుస్తోంది. ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా.. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఒక్కసారిగా సెల్లార్‌లో మట్టిదిబ్బలు కూలి పెద్ద శబ్ధం రావడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మృతుల్లో ఇద్దరు తండ్రీ, కొడుకులు ఉన్నట్లు గుర్తించారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో పనిచేసే ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.అయితే సెల్లార్ తవ్వకాలు జరుపుతున్న సమయంలో జీహెచ్ఎంసీ నిబంధనల ప్రకారం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే సెల్లార్ తవ్వే క్రమంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. గత కొంతకాలంగా ఈ అపార్ట్‌మెంట్ నిర్మాణం జరుగుతున్న క్రమంలో పెద్ద ఎత్తున సెల్లార్ కోసం తవ్వకాలు చేపట్టారు. రాత్రి సమయంలో పెద్ద ఎత్తున పేలుళ్లు జరుపుతున్నట్లు స్థానికులు ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ విషయాన్ని జీహెచ్ఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వారు పట్టించుకోని పరిస్థితి. ఈ సెల్లార్లన్నీ కూడా 40 అడుగుల లోతులో ఉన్నట్లు తెలుస్తోంది. ఇంత పెద్దఎత్తున సెల్లార్ల తవ్వకం చేస్తున్నప్పటికీ కూడా జీహెచ్ఎంసీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించారని.. జీహెచ్ఎంసీ అధికారులు పర్మిషన్లు ఇవ్వడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని స్థానికులు మండిపడుతున్నారు.

## బీఆర్ఎస్ సంచలన నిర్ణయం.. ఆ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరం

**కరీంనగర్ జిల్లా:** రాష్ట్రంలో మళ్లీ ఎన్నికల నగారా మోగింది. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలో భారతీయ రాష్ట్ర సమితి సంచలన నిర్ణయం తీసుకుంది. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు సమాచారం. నామినేషన్ల గడువు దగ్గర పడుతున్నా అభ్యర్థిని గులాబీ బాస్ ఇంతవరకు ప్రకటించలేదు. పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నా.. నేతలకు కేసీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. పార్టీలో చేరి పోటీ చేద్దామనుకున్న ప్రసన్న హరికృష్ణకు కేసీఆర్ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. కాగా మాజీ మేయర్ రవీందర్‌కు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్సీ కవిత సూచించారు. గతంలో కూడా ఈ స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థిని నెలబెట్టలేదు. కొందరు ఆశవహులు మాత్రం తమకు అవకాశం ఇవ్వాలని నాయకత్వాన్ని కోరినట్లు తెలియవచ్చింది.

కాగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో స్ట్రాంగ్‌రూం, బ్యాలట్ బాక్సుల నిర్వహణ తదితర ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం పరిశీలించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలోని ఇండోర్ స్టేడియంలో స్ట్రాంగ్‌రూం ఏర్పాటు కోసం రెవెన్యూ అధికారులకు పలు సూచనలు చేశారు. బందోబస్తు, బారికేడ్ల ఏర్పాటుపై పోలీసు అధికా రులతో చర్చించారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కోసం బ్యాలెట్ బాక్సులు ఉపయోగించనున్న నేపథ్యంలో కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లోని స్ట్రాంగ్‌రూంలో భద్రపరిచిన బ్యాలెట్ బాక్సులను కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులకు ఆయిల్ లూబ్రికేట్ చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్‌డీఓలు మహేశ్వర్, రమేష్, ఏవో సుధాకర్ పాల్గొన్నారు.అధికారుల సెలవు దరఖాస్తుకు ప్రత్యేక పోర్టల్‌వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు సెలవు దరఖాస్తు, మంజూరును ఆన్‌లైన్‌లో నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను రూపొందించింది. టీం ఇండియా సంస్థ సీఈవో చైతన్య ఆధ్వర్యంలో ఈ లీవ్ మేనేజిమెంట్ పోర్టల్ సాఫ్ట్‌వేర్‌ను రూపొందించి కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేపర్ వర్క్ తగ్గించేందుకు, సెలవు మంజూరులో పారదర్శకత కోసం ఈ పోర్టల్ రూపొందించామన్నారు. అధికారులు, ఉద్యోగులు సెలవు కోసం ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేస్తే జిల్లా యంత్రాంగం పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో రంజిత్‌రెడ్డి, లక్ష్మిప్రసన్న, అనిల్‌శర్మ పాల్గొన్నారు.

# కుంభమేళాలో చచ్చిపోండి ధనవంతులపై పప్పూయాదవ్ పరుష వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ :** కుంభమేళా తొక్కిసలాటపై లోక్ సభలో మాట్లాడుతూ పప్పూ యాదవ్ సహనం కోల్పోయారు.త్రివేణి సంగమంలో జరుగు తున్న మహా కుంభమేళాపై బిహార్ కు చెందిన పార్లమెంట్ సభ్యు డు రాజేశ్ రంజన్ అలియాస్ పప్పూ యాదవ్ విరుచు కుపడ్డారు. ధనవంతులు అంతా మోక్షం కోసం కుంభమేళాకు వెళ్లి చచ్చిపోవాలని శాపనార్థాలు పెట్టారు. ఇటీవల కుంభమేళాలో చోటుచేసుకున్న తొక్కిసలాటపై లోక్ సభలో మాట్లాడుతూ పప్పూ యాదవ్ ఈ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.ఎంపీ పప్పూ యాదవ్ వివాదాస్పద రాజకీయ నేతగా గుర్తింపు పొందారు. గతంలో పలు పార్టీల్లో పనిచేసిన ఆయన క్రిమినల్ కేసులతో సంబంధం ఉందన్న కారణంగా దాదాపు అన్ని పార్టీలు ఆయనను దూరం పెట్టాయి. అయితే గత ఎన్నికల్లో స్వతంత్రంగా పోటీ చేసి గెలిచిన పప్పూ యాదవ్ తన సహజసిద్ధ ధోరణి మాత్రం మార్చుకోలేదని మరోసారి రుజువైంది. కుంభమేళా తొక్కిసలాటపై లోక్ సభలో మాట్లాడుతూ పప్పూ యాదవ్ సహనం కోల్పోయారు. మహా కుంభమేళాకు హాజరవుతున్న రాజకీయ నాయకులు, బాగా డబ్బున్నవారు అక్కడే చనిపోవాలని, అప్పుడే వారికి మోక్షం సిద్ధిస్తుందని వ్యాఖ్యానించారు. తొక్కిసలాట తర్వాత 300-600 మృతదేహాలను అక్కడి నుంచి తొలగించారని, మృతులకు హిందూ సంప్రదాయాల ప్రకారం అంత్యక్రియలు జరగలేదని తెలిపారు. అయితే అక్కడ చనిపోయిన వారంతా మోక్షం పొందారని ఓ బాబా చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. చాలా మంది బాబాలు, రాజకీయ వేత్తలు, అధిక ధనవంతులు కూడా త్రివేణీ సంగమంలో మునిగి అక్కడే చచ్చిపోవాలి.. మోక్షం పొందాలి. అలాంటి బాబాలకు మోక్షం లభించాలి అని వ్యంగంగా స్పందించారు పప్పూయాదవ్.కాగా, గత నెల 25న కుంభమేళాలో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 30 మంది మరణించినట్లు ప్రభుత్వం వెల్లడించింది. అయితే మృతుల సంఖ్యను దాచిపెడుతోందని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో మాట్లాడిన సమాజ్ వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ మహా కుంభమేళా తొక్కిసలాటపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం తొక్కిసలాట మరణాలను దాస్తోందని ధ్వజమెత్తారు. కుంభమేళాలో భద్రత ఏర్పాట్లకు ఆర్మీని ఉపయోగించాలని సూచించారు. దీనిపై స్పందించిన బీజేపీ హేమమాలిని.. యూపీ మాజీ సీఎం అఖిలేశ్ యాదవ్ విమర్శలను కొట్టిపడేశారు. కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట పెద్ద విషయమేమీ కాదని ఆమె వ్యాఖ్యానించడం విమర్శలకు తావిచ్చింది.

# సికింద్రాబాద్-అయోధ్య, ప్రయాగ్‌రాజ్ ఎక్స్‌ప్రెస్‌కు ఏపీలో హాల్ట్ స్టేషన్లు ఇవే

**హైదరాబాద్ :** ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది.భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52.



సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది.ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు.ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్.ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

దేశంలో ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను అనుసంధానిస్తూ రైల్వే మంత్రిత్వ శాఖ.. భారత్ గౌరవ్ పేరుతో ఈ ప్రత్యేక రైళ్లను నడిపిస్తోన్న విషయం తెలిసిందే. వీటికి ప్రయాణికుల నుంచి అద్భుత స్పందన లభిస్తోంది. ప్రారంభమైన అన్ని చోట్ల కూడా ప్రయాణికుల ఆదరణ భారీగా ఉంటోంది. వాటి ట్రిప్‌ల సంఖ్యను పెంచుతోంది

# ఎగ్జిట్ పోల్స్‌లో ఆప్ వెనుకంజ 5 రీజన్లు

**న్యూఢిల్లీ :** తొలిసారి కంటే.. రెండో సారి మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీ అసెంబ్లీలో 69 స్థానాలను గుండుగుత్తగా దక్కించుకుని.. పగ్గాలు చేపట్టిన ఆప్.. తాజాగా జరిగిన ఎన్నికల పోలింగ్‌లో వెనుకబడిపోయిందని సర్వేలు చాటుతున్నాయి. దిగ్గజ ఎగ్జిట్ పోల్ సర్వే సంస్థలు సైతం.. ఆప్ గెలిచేందుకు అవకాశం లేదని స్పష్టంగా పేర్కొన్నాయి. ఢిల్లీలో అధికారం చేపట్టేందుకు మ్యాజిక్ మార్క్ 36 స్థానాలు రావాలి. మొత్తం 70 స్థానాలున్న ఢిల్లీలో ఆప్‌కు ఒక్క కేకే సర్వే మాత్రమే 39 స్థానాలు ఇవ్వగా.. ఇతర సంస్థలు.. 30 లోపే కట్టబెట్టాయి.

అయితే.. అద్భుతాలు జరిగితే మాత్రం ఆప్ విజయం దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక, ప్రస్తుతం వచ్చిన ఎగ్జిట్ అంచనాల ప్రకారం.. ఆప్ వెనుకబడిందనే చెప్పాలి. ఇది ప్రాథమిక.. ఫలితం మాత్రమే. అయితే.. ఇలా ఎందుకు జరిగింది? ఆప్ ఒకవేళ ఇదే ఫలితాన్ని పొందితే.. దీనివెనుక ఉన్న కారణాలు ఏంటి? అనేది కూడా ఆసక్తిగా మారింది. దీనికి ప్రధానంగా ఐదు కారణాలు ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఇవే ఆప్‌కు ప్రజల్లో వ్యతిరేకతను పెంచి ఉంటాయన్న వాదనలు కూడా వినిపిస్తున్నాయి. అందుకే.. ఎగ్జిట్ పోల్స్‌లోనూ ఈ ప్రభావం కనిపించిందని చెబుతున్నారు.విశ్లేషకులు చెబుతున్న రీజన్లు



ఇవీ..1) మద్యం కుంభకోణం: రెండోసారి ఆప్ అధికారం చేపట్టిన తర్వాత.. తీసుకువచ్చిన నూతన మద్యం విధానంలో అక్రమాలు జరిగాయని సీబీఐ, ఈడీలు కేసులు నమోదు చేశాయి. ఇది రాజకీయ వివాదం అని కేజ్రీవాల్ చెప్పినా.. నిప్పు లేందే పొగరాదన్న విషయం.. ప్రజల్లో చర్చకువచ్చిందని విశ్లేషకులు చెబుతున్నారు. ఎదురు దాడిచేసినా.. ఈ విషయంపై ఆప్ సమర్థవంతమైన వాదనను బలంగా తీసుకువెళ్లలేకపోయింది. ఇది మధ్యతరగతిలో వ్యతిరేకతను పెంచింది.2) సక్సేనాతో రగడ: ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనాతో చీటికీ మాటికీ గొడవ పెట్టుకోవడాన్ని కూడా.. ప్రజలు సహించలేదన్నది విశ్లేషకుల అభిప్రాయం. ఇది ఎన్నికలపై ప్రభావం చూపిందని అంటున్నారు.3) మొహల్లా క్లినిక్‌లు: ఆప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు మొహల్లా క్లినిక్(ప్రజావైద్య శాలలు) ఎంతో ఉపయోగపడ్డా యి. కానీ, రెండో సారి అధికారం చేపట్టాక.. వీటిలోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలు వెల్లువెత్తడంతోపాటు.. అధికారులను కూడా సస్పెండ్ చేశారు. వైద్య సేవలు కూడా నాసిరకంగా మారాయి.4) శీష్ మహల్: మాజీ సీఎం కేజ్రీవాల్ రెండోసారి అధికారంలోకి వచ్చాక.. 250 కోట్ల రూపాయలతో అధికారనివాసాన్ని పునర్నిర్మించారు. దీనినే బీజేపీ నేతలు అద్దాల మేడగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వకుండా.. తనకు ప్యాలెస్ కట్టుకున్నారని కూడా పేర్కొన్నారు. ఇది అన్ని వర్గాలను ప్రభావితం చేసింది.

5) పాలన చిందర వందర: రెండో దఫా పగ్గాలు చేపట్టిన తర్వాత.. కేజ్రీవాల్ సమయం అంతా.. కోర్టులు , కేసుల చుట్టూ తిరిగింది. ముఖ్యంగా మద్యం కుంభకోణంలో డిప్యూటీ సీఎం, మంత్రులు, రాజ్యసభసభ్యులు, ఏకంగా సీఎం అరెస్టు కావడంతో పాలనపై పట్టు కోల్పోయారు. చివరిలో అతిశీని ముఖ్యమంత్రిని చేసినా.. ప్రయోజనం లేదన్నది విశ్లేషకుల మాట. ఈ నేపథ్యంలోనే ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నది వీరి మాట.

# ఢిల్లీ అధికారం ఎవరిది.. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ఇవే!



**న్యూఢిల్లీ :**తుది అంచనాల ప్రకారం.. పెరిగే అవకాశం ఉందని తెలిపింది. కాగా, సాయంత్రం ఐదు తర్వాత కూడా లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ బుధవారం సాయంత్రం ఐదు గంటలకు ముగిసింది. మూడు పార్టీలైన ఆమ్ ఆద్మీపార్టీ, కాంగ్రెస్, బీజేపీల మధ్య హోరా హోరీగా సాగిన ఎన్నికల ప్రక్రియలో అన్ని పార్టీలు, ఇండిపెండెంట్లు కలిపి మొత్తం 699 మంది అభ్యర్థులు తమ అదృష్టాన్ని పరిశీలించుకున్నారు. మొత్తం 57 శాతం పోలింగ్ జరిగినట్టు సాయంత్రం నాలుగు గంటల సమయానికి కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అయితే.. తుది అంచనాల ప్రకారం.. పెరిగే అవకాశం ఉందని తెలిపింది. కాగా, సాయంత్రం ఐదు తర్వాత కూడా లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించింది.ఇదిలావుంటే.. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఐదు గంటలకు ముగియగానే.. సాయంత్రం 6.30 నుంచి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చాయి. దాదాపు ఆరు సర్వే సంస్థలు ఢిల్లీ పీఠం ఎవరిదనే విషయంపై ఓటర్ల నాడిని తెలుసుకున్నాయి. ఈ ఫలితాల ప్రకారం.. మెజారిటీ సర్వేలు.. బీజేపీకే అనుకూలంగా తీర్పు చెప్పగా..సర్వే మాత్రమే ఆమ్ ఆద్మీ పార్టీ వైపు మొగ్గు చూపాయి. ఇక, కాంగ్రెస్ పార్టీకి ఏ సర్వే కూడా మొగ్గు చూపకపోవడం గమనార్హం. ఆ పార్టీ అధికారంలోకి రావడం మాట ఎలా ఉన్నా.. పట్టుమని 10 సీట్లు కూడా గెలుచుకునే అవకాశం కష్టమేనని సర్వేలు చాటి చెప్పాయి. కాగా... వాస్తవ ఫలితం కోసం ఈ నెల 8వ తేదీ వరకు వెయిట్ చేయక తప్పదు.సర్వే ఫలితాలు ఇవీ..ంపీపుల్స్ పల్స్- కొడిమో సర్వే: ఢిల్లీలో బీజేపీ పాగా వేస్తుంది. బీజేపీ 51-60, ఆప్ 10-19 సీట్లు గెలిచే అవకాశం ఉంది.చాణక్య స్ట్రాటజీస్: బీజేపీ 39 నుంచి 44 స్థానాల్లో విజయం దక్కించుకుని అధికారం చేపట్టే అవకాశం ఉంది. ప్రస్తుత అధికార పార్టీ ఆమ్ ఆద్మీ కేవలం 25 పరిమితం కానుంది.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## యువత స్వయం ఉపాధి రంగంలో అభివృద్ధి చెందాలి చెరుకు శ్రీనివాస్ రెడ్డి




**చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో నూతనం గా ఏర్పాటు చేసిన ఎస్ అర్ ఇకో ఎలక్ట్రికల్ వెహికల్ షో రూమ్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొ న్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ యువత నేటి సమాజంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ రంగ సంస్థలు, స్వయం ఉపా ధి రంగాలను ఎన్నుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్ జనరల్ సెక్రటరీ మొజామిల్ , యూత్ అధ్య క్షులు మెహన్ నాయక్,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్, సంద్రుగు శ్రీకాంత్,సాయికుమార్,బాస రాజు,సంద్రుగు రాజు, కృష్ణ పాల్గొన్నారు

## కస్తూర్బా పాఠశాల ను తనిఖీ చేసిన మండల్ స్పెషల్ ఆఫీసర్ జిల్లా డిడబ్ల్యూఓ ఆఫీసర్ హైమావతి



**మెదక్ జిల్లా చేగుంట ఫిబ్రవరి 05 :** మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లోని కస్తూర్బా గాంధీ పాఠశా లను తనిఖీ చేసిన జిల్లా డి డబ్ల్యూవో, మండల స్పెషల్ ఆఫీసర్ హైమమతి ఆకస్మి క తనిఖీ చేశారు,ఆమె ఈ సందర్భంగా మాట్లాడతూ ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలను తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు, అనంతరం పాఠశాలలో ఉన్నటువంటి పంట గదిని సందర్శించారు, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని,అలాగే విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి పేరు తేవాలని వారు విద్యార్థులకు కోరారు,ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల టూరిజం కార్పొరేషన్ ప్రత్యేక ప్యాకేజీ

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** ఈ నెల 26వ తేదీన మహా శివరాత్రి. ఈ పర్వదినం సందర్భంగా దేశవ్యాప్తంగా అన్ని శైవక్షేత్రాలు భక్తులతో పోటెత్తుతుంటాయి. భక్తుల కోసం ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో ప్యాకేజీని ప్రకటించింది. అయోధ్య- కాశీ పుణ్యక్షేత్ర యాత్ర, జ్యోతిర్లింగ దర్శనం ప్యాకేజీని ప్రకటించింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/తొమ్మిది పగళ్లు సాగే యాత్ర ఇది. ఈ నెల 28వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్తుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52 సికింద్రాబాద్ నుంచి బయలుదేరి ఖాజీపేట్, వరంగల్, ఖమ్మం, ఏపీలోని విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస, ఒడిశాలోని బ్రహ్మపూర్, ఖుర్దారోడ్, భవనేశ్వర్, కటక్, భద్రక్, బాలేశ్వర్ స్టేషన్లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఈ ప్యాకేజీలో గయ- వారణాశి- అయోధ్య- ప్రయాగ్ రాజ్ ఉన్నాయి. గయలో విష్ణుపాద ఆలయం, వారణాశిలో కాశీ విశ్వనాథుడు, అక్కడి కారిడార్, కాశీ విశాలాక్షి, అన్నపూర్ణ దేవి ఆలయాలను సందర్శించవచ్చు. అయోధ్యలో శ్రీరామచంద్రులవారి ఆలయం, హనుమాన్ గర్హి, హారతి, అత్యంత ప్రాచీనమైన సరయూ నదిని దర్శించవచ్చు. ప్రయాగ్ రాజ్‌లో త్రివేణి సంగమంలో మహా కుంభమేళా పుణ్యస్నానాలను ఆచరించడంతో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. ప్రయాగ్ రాజ్ నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 14,390 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 13,495 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. థర్డ్ ఏసీలో పెద్దలకు 23,600, పిల్లలకు 22,550 రూపాయలు, సెకెండ్ ఏసీ పెద్దలకు 31,160, పిల్లలకు 29,990 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం

### ఈ కేసులో నిందితుడి కుమారుడిపై కేసు - పోలీసు అధికారులపైన కేసు ఫైల్

**అమరావతి ఫిబ్రవరి5 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు డా.చైతన్యరెడ్డిపై కేసు నమోదు అయ్యింది. అలాగే పలువురు పోలీసు అధికారులపైనా కేసు ఫైల్ అయ్యింది. వివేకా కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కడప సెంట్రల్ జైల్లో ఉన్నప్పుడు జైల్లో చైతన్య తమను కలిసి మభ్యపెట్టినట్లు గతంలో ఎస్పీకి ఫిర్యాదు చేశారు దస్తగిరి. వివేకా కేసులో కేవలం బాధితుల ఒత్తిడి వల్ల అప్రూవర్‌గా మారి అపద్దాలు చెప్పాల్సి వచ్చిందని.. చెప్పమని చైతన్య ఒత్తిడి తెచ్చాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అలా చేస్తే రూ.20 కోట్లు ఇస్తామని చైతన్య మభ్యపెట్టినట్లు అప్పట్లో దస్తగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా చైతన్య రెడ్డితో పాటు అప్పట్లో కేసు నమోదు చేయకుండా నిందితులకు సపోర్టు చేయమని తనపై ఒత్తిడి తెచ్చిన పోలీసు అధికారులపైనా దస్తగిరి ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు డీఎస్పీ నాగరాజు, సీఐ ఈశ్వరయ్య, సెంట్రల్ జైలు సూపరెండెంట్ ప్రకాష్‌లపై పులివెందుల పోలీసులు ఇప్పుడు కేసు నమోదు చేశారు. కాగా.. 2023 నవంబర్‌లో దస్తగిరి రిమాండ్ ఖైదీగా జైలులో ఉన్న సమయంలో చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి తనను బెదిరించాడంటూ పలు మార్లు మీడియాకు తెలిపారు దస్తగిరి. అంతే కాకుండా సీబీఐ, జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశారు. మొత్తానికి దస్తగిరి ఇచ్చిన ఫిర్యాదుపై ఎట్టకేలకు చైతన్య రెడ్డిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. చైతన్య రెడ్డితో పలువురు పోలీసులు అధికారులపై కూడా కేసులు నమోదు అయ్యాయి.అయితే గతంలో దస్తగిరి ఫిర్యాదును తప్పుబట్టారు చైతన్య. కేవలం మెడికల్ క్యాంపు కోసమే జైలు వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. తనతో పాటు జైలు అధికారులు, వైద్యాధికారులు ఉన్నట్లు తెలిపారు. తాను నిజంగా జైలుకు బెదిరించడానికే వెళ్లి ఉంటే అప్పుడే ఎందుకు ఫిర్యాదు చేయాలేదని అప్పట్లోనే చైతన్య రెడ్డి ప్రశ్నించారు.

## చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**హుజూర్ నగర్ :** బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్ చట్టసభల్లో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు ఆయన హుజూర్నగర్ ఆర్డిఓ కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమం కు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బీసీలకు 50% చట్టసభల్లో రిజర్వేషన్ బిల్లు పెట్టి అమలు పరచాలని, అలాగే ఎంతో కాలంగా బీసీలు ప్రధానంగాడిమాండ్ చేస్తున్నట్లుగా కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, రెండు లక్షల కోటతో బీసీ సంక్షేమ అభివృద్ధి కొరకు బడ్జెట్లో నిధులు



కేటాయించాలని కోరినప్పటికీ కేంద్రం పెడచెవిన పెట్టిందని, నిన్న తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన విధంగా 56% గా ముస్లింలతో కూడిన బీసీల జనాభా ఉన్నదని అంతే అదే జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల్లో 56% రిజర్వేషన్ కల్పించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని, బడ్జెట్లో కూడా నిధులు జనాభా ప్రాతిపదికగా కేటాయించాలని ఉపాధి అభివృద్ధికి ఖర్చు చేయాలని సబ్సిడీ రుణాలను వృత్తి దారులందరికీ అందించాలని ఆయన కోరారు.బీసీ అట్రాసిటీ చట్టాన్ని రూపొందించి అమలుచేయాలని ముఖ్యంగా ముఖ్యంగా అన్ని జిల్లాల్లో బీసీ భవన్ లను రాష్ట్ర ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రై సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్ కందుల వెంకటేశ్వర్లు బీసీ హక్కుల సాధన సమితి నాయకులు దొంతగాని సత్యనారాయణ గోపన బోయిన వెంకటేశ్వర్లు జక్కుల రమేష్ జక్కుల అంజయ్య కర్నే శ్రీనివాస్ జక్కుల రమణ పాల్గొన్నారు.

## ఫుట్ పాతులను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మునిసిపల్ అధికారుల అవినీతి, అలసత్వం వల్లే కబ్జాలు**
**నో పార్కింగ్ స్థలములో రోడ్డుపై వాహనాలు పెట్టి రోడ్డును కబ్జా చేస్తున్న వ్యాపారస్తులపై ట్రాఫిక్ పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?**
**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు.**




**కరీంనగర్, ఫిబ్రవరి 05 :** ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులతో ఏర్పాటుచేసిన ఫుట్ పాతులను ఆక్ర మించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ నిధులతో ఫుట్ పాతులను ఏర్పాటు చేశారని అవి పూర్తిగా అక్రమలకు గురయ్యాయని వీటిని పోలీసులు, మున్సిపల్ అధికా రులు వెంటనే తొలగించాలని వారు కోరారు.ప్రజల నడక కోసం వాకింగ్ ట్రాక్స్ ఫుట్ పాతులు ఏర్పాటు చేస్తే నగరములో ఇష్టారితిన అక్రమనలు చేస్తున్నారని పెద్ద పెద్ద షాపింగ్ మాల్, టీ స్టాల్స్,హెూటల్స్, బ్యాంకులు, బట్టల దుకాణాలు, కిరాణా దుకాణాలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఇంకా అనేక వ్యాపార వాణిజ్య సంస్థలు కరీంనగర్ నగరంలోని ప్రధాన రోడ్ల వెంబడి ఉన్న వాకింగ్ ట్రాక్లను పూర్తిగా ధ్వంసం చేసి వాటిపై సిమెంట్ వేసి వారు దర్జాగా రహదారిని నిర్మించుకున్నారని వారిపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారులు పూర్తిగా విఫలం చెందారని వారు ఆరోపించారు. పెద్ద వ్యాపారులురోడ్డుపై వాహనాలు పెడితే కనీసం ట్రాఫిక్ పోలీసులు పట్టించుకునే పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన కూరగాయల మార్కెట్, గంజి, టవర్ సర్కిల్, రాజీవ్ చౌక్, సివిల్ హాస్పిటల్ రోడ్డు, కోర్టు రోడ్డు, కమాన్ రోడ్, గీతా భవన్ రోడ్డులలో నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాల్లో పూర్తిగా వాకింగ్ ట్రాక్లు కనబడకుండా పోయాయని పెద్దపెద్ద వ్యాపారులు కబ్జాలు చేస్తే పట్టించుకోని మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు చిన్న వ్యాపారులపై జులు చూపిస్తున్నారు తప్ప పెద్ద వ్యాపారుల పట్ల ఎందుకు మెతక వైఖరి వహిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత మంది మున్సిపల్ అధికారులు ఆమ్యామ్యాలకు అలవాటై పార్కింగ్ స్థలాలు లేకున్నా రోడ్డుపై వాహనాలు పెట్టిన రోడ్డు పై ఇష్టం వచ్చినట్టు వారి సమానులు పెట్టిన గాని మున్సిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు ఏ మాత్రం పట్టించు కోకపోవడం చూస్తుంటే నగరంలో అధికారులు ఎంత అవినీతికి పాల్పడుతున్నారో అర్థం అవుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే ఈ వాకింగ్ ట్రాక్స్ ను కబ్జా చేసిన వారు ఎంతటి వారైనా కేసులు నమోదు చేసి వాటిని ప్రజలు నడిచేందుకు అందు బాటులోకి తీసుకురావాలని, పార్కింగ్ స్థలాలు లేకున్నా రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతి రోజు ఏరియాకొక అధికారిని, మున్సిపల్, ట్రాఫిక్ సిబ్బందిని నియమించి స్పెషల్ డ్రైవ్ చేయాలని లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు హెచ్చరించారు.

## "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే ఓట్లు వేస్తాం

**దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న న్యాయవాదుల సమస్యల పై ప్రభుత్వాలు పరిష్కరించేలా ఎమ్మెల్సీ అభ్యర్థులు పోరాడాలి.**
**చట్టాలు అమలు చేసే చట్టసభల్లో టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టే "అడ్వకేట్స్ ఎమ్మెల్సీ" ఉండే విధంగా చట్టం తేవాలి.**
**బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి డిమాండ్**

**కరీంనగర్, ఫిబ్రవరి 05 :** ప్రస్తుతం జరుగుతున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న వివిధ పార్టీల ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు దీర్ఘకాలంగా పెండింలో ఉన్న న్యాయవాదుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని, అలాగే "న్యాయవాదుల రక్షణ చట్టం" తెస్తామని హామీ ఇస్తూ బాండ్ పేపర్ రాసిచ్చే ఎమ్మెల్సీ అభ్యర్థికే న్యాయవాదుల ఓట్లు పడుతాయని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ అభ్యర్థులను డిమాండ్ చేసారు. నిత్యం ఏదో ఒక చోట న్యాయవాదుల పై దాడులు, హత్యలు జరుగుతున్న కూడా ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయాలంటే "అడ్వకేట్స్ ప్రొటెక్షన్ ఆక్ట్" ను తక్షణమే తీసుకురావాలని బేతి మహేందర్ రెడ్డి కోరారు. అలాగే ఉపాధ్యాయుల కోసం టీచర్స్ ఎమ్మెల్సీ ఉన్నట్టు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉన్నట్టు, చట్ట సభల్లో చట్టాల పై పూర్తి అవగాహన ఉన్న న్యాయవాదులకు కూడా న్యాయవాదుల



ఎమ్మెల్సీని కూడా ప్రవేశపెట్టేందుకు చట్టం తీసుకురావాలని, దీని పై ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పాలని బేతి మహేందర్ రెడ్డి డిమాండ్ చేసారు. ఇదే కాకుండా ఆర్థికంగా వెనుకబడి కొత్తగా ప్రాక్టీస్ కు వచ్చే జూనియర్ న్యాయవాదులకు స్టయిఫండ్ పదివేల రూపాయిలు ఇచ్చే విధంగా, అలాగే జూనియర్ న్యాయవాదులకు ఆఫీస్ లు పెట్టుకునేందుకు బ్యాంకులు లోన్స్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ ఖర్చులతో జూనియర్ న్యాయవాదులకు చట్టాల పై అవగాహన పెంచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా సెమినార్ లు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని, వీటితో పాటు న్యాయవాది మరణిస్తే ఇప్పుడున్న వెల్ఫేర్ ఫండ్ ఆరు లక్షల రూపాయలను ఇరవై లక్షలకు పెంచాలని, దీనికి ప్రభుత్వం వేయి కోట్ల నిధులు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ కు కేటాయించాలని, అలాగే న్యాయవాదులకు గృహ సముదాయం ఉండేలా "రాష్ట్ర అడ్వకేట్స్ హౌసింగ్ సొసైటీ" ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల్లో అడ్వకేట్స్ కాలనీలు ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి న్యాయవాదులు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కు పనుల కోసం వెళ్లేవారికి అక్కడి వసతి ఉండేలా "అడ్వకేట్స్ గెస్ట్ హౌస్" ను ఏర్పాటు చేయాలని, అలాగే న్యాయవాదులకు ఇప్పుడున్న హెల్త్ ఇన్సూరెన్సు ను రెండు లక్షల రూపాయల నుండి ఇరవై లక్షలకు పెంచడమే కాకుండా న్యాయవాదుల తల్లితండ్రులను కూడా ఈ పాలసీ క్రింద చేర్చే విధంగా చర్యలు చేపట్టాలని, అలాగే న్యాయస్థాన సముదాయంలో న్యాయవాదులు, కక్షిదారులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని హంగులతో మౌళిక వసతులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వమే ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థులు గళం విప్పి న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీవ్రమైన ఒత్తిడి తెచ్చి న్యాయవాదుల సమస్యల పై పోరాడాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్ రెడ్డి పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ అభ్యర్థులను కోరారు.

## డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే రూ. 10 కోట్లు ఇస్తా : నారా లోకేశ్

**అమరావతి ఫిబ్రవరి5 :** ఏపీలో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా వాట్సాప్ సేవల్ని అందుబాటులోకి తెచ్చింది. వాట్సాప్‌లో ఒక్క క్లిక్ తో 161 సేవల్ని అందించే విధంగా మెటాతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. దీంతో తొలి విడతలో 161 సేవలు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో వీటిని 500 సేవలకు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే వాట్సాప్ సేవల పేరుతో కస్టమర్ల డేటా చౌర్యానికి కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసిందని విపక్ష వైసీపీ ఆరోపణలు చేస్తోంది. దీనిపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో స్పందించారు. వాట్సాప్ లో పౌర సేవల్ని అందుబాటులోకి తెస్తే డేటా చౌర్యం పేరుతో వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఐటీ మంత్రి నారా లోకేష్ ఢిల్లీలో మాట్లాడారు. ఎక్కడైనా డేటా చౌర్యం జరిగిందని నిరూపిస్తే 10 కోట్లు కానుకగా ఇస్తానని లోకేష్ ప్రకటించారు. అంతే కాదు ఈ మొత్తం ప్రభుత్వం నుంచి కాకుండా తన సొంత డబ్బులు చెక్ రూపంలో ఇస్తానని సవాల్ చేశారు. వాట్సాప్ ద్వారా డేటా చౌర్యం జరుగుతోందన్న ఆరోపణలు నిరూపించాలని వైసీపీ నేతలకు ఆయన ఛాలెంజ్ చేశారు. పెళ్లైన రెండు నెలలకే భర్తకు షాకిచ్చిన కీర్తి సురేష్..! వాట్సాప్ గవర్నెన్స్‌పై కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో నారా లోకేష్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పౌర సేవల్ని అన్ని ప్లాట్ ఫామ్స్ పై తీసుకురావాలని ఆయన సూచించినట్లు మంత్రి తెలిపారు. అలాగే వైష్ణవ్ సూచన మేరకు త్వరలో డిజీ లాకర్‌లో అన్ని సర్టిఫికెట్లు దాచుకునేలా మరో ఒప్పందం చేసుకోబోతున్నట్లు లోకేష్ వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో చాలా ప్రభుత్వాలు వాట్సాప్ ద్వారా పౌర సేవలు అందించడంపై ఆసక్తి చూపుతున్నట్లు ఆయన తెలిపారు. మరోవైపు గతంలో విపక్ష నేతగా ఉండగా చంద్రబాబును చేయని తప్పుకు 52 రోజులు జైల్లో పెట్టిన వాళ్లు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా తాను తప్పు చేస్తే ఊరుకుంటారా అని లోకేష్ ప్రశ్నించారు.

## సుప్రీం తీర్పుపైనే బిఆర్ఎస్ ఆశలు !

**హైదరాబాద్,ఫిబ్రవరి5:** పార్టీలు మారడం తప్పే...ఒకపార్టీ నుంచి గెలిచిన వారు మరో పార్టీలోకి మారడం అన్నది సర్వసాధారణం అయ్యింది. రాజ్యంగం ప్రకారం కఠిన నిబంధనలు లేకపోవడంతో జంపింగ్ జిలానీలు ఉండనే ఉంటున్నారు. అధికారంలో ఉన్న పార్టీకి సహజంగానే దుంకేస్తున్నారు. ఇంతకాలంగా ఇది నడుస్తూనే ఉంది. తాజాగా తెలంగాణలో పదిమంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో లొల్లి మొదలయ్యింది. దీనిపై బిఆర్ఎస్ పోరాడుతూనే ఉంది. చివరకు సుప్రీంలో కేసు వేసింది. ఇంతకాలం ఎందుకు చర్య తీసుకో లేదని తాజాగా సుప్రీం ప్రశ్నించడంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి ఆ పదిమందికి నోటీసులు ఇచ్చారు. లిఖిత పూర్వక సమాధానం ఇవ్వాలన్నారు. ఇదంతా ఒక ఎత్తయితే గతంలో ఎమ్మెల్యేను గంపగుత్తగా పార్టీలో చేర్చుకుని కాంగ్రెస్, టిడిపి, సిపిఐలను దెబ్బకొట్టిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది. తెలంగాణ పునరేకీకరణ పేరుతో నిస్సిగ్గుగా ఎమ్మెల్యేలను గోడదాటించారు.

## అమృత్‌సర్‌లో దిగిన అమెరికా ప్రత్యేక విమానం

### అక్రమంగా ఉంటున్నారన్న కారణంగా 205మంది రాక ట్రంప్ ఆదేశాలతో సైనిక విమానంలో తరలింపు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** చట్టవ్యతిరేకంగా అగ్రరాజ్యంలో అడుగుపెట్టిన వారిని ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. 205 మందితో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17.. బుధవారం మధ్యాహ్నం పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టులో దిగింది. డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి రాగానే అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపిన అమెరికా ప్రభుత్వం.. కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. వీరంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారిగా తెలుస్తోంది. అయితే, వీరిని అదుపులోకి తీసుకునేందుకు స్వదేశంలో ఎలాంటి ఆదేశాలు లేవని సమాచారం. అవసరమైన తనిఖీల అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి బయటకు పంపించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. వెనక్కి పంపేముందు ప్రతిఒక్కరి రికార్డులను పరిశీలించినట్లు దిల్లీలోని అమెరికా ఎంబసీ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని వివరించారు. అమెరికా హోంలాండ్ అధికారుల లెక్కల ప్రకారం.. 20,407 మంది భారతీయుల వద్ద సరైన పత్రాలు లేనట్లు గుర్తించిన అధికారులు.. 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ రిమూవల్ ఆపరేషన్స్ నిర్బంధంలో ఉన్నారు. తొలివిడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు. ు.

## నేరస్థుల్లా సంకెళ్లు వేసి పంపడం అవమానం

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి5:** అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న భారతీయులను అమెరికా ప్రత్యేక విమానాల్లో భారత్‌కు తరలిస్తున్నవిషయంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. అక్కడి భారతీయుల చేతికి సంకెళ్లు వేసి..వారిని నేరస్థులుగా పంపడం అవమానకరమని పేర్కొంది. ఓ భారతీయుడిగా అలాంటి దృశ్యాలు చూడలేకపోతున్నానని కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఆవేదన వ్యక్తం చేశారు. 2013లో భారత దౌత్యవేత్త దేవయాని ఖోబ్రగాడేకు అమెరికాలో ఎదురైన అవమానాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. 2013లో న్యూయార్క్‌లో దౌత్య కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో ఓ వీసా వ్యవహారంలో ఆమెను అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి..అవమానించిన విషయం తనకు జ్ఞాపకానికి వస్తోందని అన్నారు. ఆ విధంగా ప్రవర్తించినందుకు అదే సమయంలో దేశంలో పర్యటించిన అమెరికా కాంగ్రెస్ ప్రతినిధి బృందాన్ని కలవడానికి అప్పటి యూపీఏ ప్రభుత్వ నేతలు నిరాకరించారని అన్నారు.

# పోయిన చోటే వెతుక్కుంటున్న వరుణ్.. విధినే ఎదిరించిన యోధుడు

పోయిన చోటే వెతుక్కోవాలని పెద్దలు అంటుంటారు. ఓడిపోయిన చోటే నిలబడి, తలబడి గెలుపు జెండా ఎగరేయాలని చెబుతుంటారు. ఇప్పుడు అదే పని చేస్తున్నాడు టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి. ఇంటర్నేషనల్ క్రికెట్‌లోకి చాలా మంది ఆటగాళ్లు వస్తుంటారు, పోతుంటారు. కానీ కొందరు మాత్రమే ఎన్ని అపజయాలు ఎదురైనా నిలబడి ఫైట్ చేస్తారు. అలాంటి వాళ్లే సుదీర్ఘ కాలంలో ఆటలో కొనసాగుతారు. వరుణ్ కూడా ఆ బాటలోనే నడుస్తున్నాడు. 2021లోనే భారత జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ఈ మిస్టరీ స్పిన్నర్ 3 ఏళ్ల పాటు కనిపించకుండా పోయాడు. టీ20 వరల్డ్ కప్-2021లో టీమిండియా ఓటమిని కారణంగా చూపుతూ అప్పట్లో వరుణ్‌ను టీమ్‌లో నుంచి తీసేశారు.వేట మొదలు..వరుణ్ జూనియర్ కావడం, ప్రపంచ కప్‌లో సరిగ్గా రాణించకపోవడంతో అతడిపై వేటు పడింది. దీంతో రెండేళ్ల పాటు అతడు చాలా బాధపడ్డాడు. అయితే ధైర్యంగా నిలబడి మళ్లీ వేట మొదలుపెట్టాడు. స్పిన్‌లో మరిన్ని వేరియేషన్స్ నేర్చుకున్నాడు. బంతిని ఇంకా వేగంగా వేయడం ప్రాక్టీస్ చేశాడు. అలా ఐపీఎల్‌లో సక్సెస్ అయ్యాడు. అక్కడి నుంచి గతేడాది టీమిండియాలోకి కమ్‌బ్యాక్ ఇచ్చాడు. అప్పటి నుంచి వచ్చిన ప్రతి అవకాశాన్ని రెండు చేతులా ఉపయోగించుకుంటున్నాడు.అదే ఐసీసీ టోర్నీలో..ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో 14 వికెట్లతో దుమ్మురేపాడు వరుణ్. దీంతో వన్డే సిరీస్‌లో అతడికి సర్‌ప్రైజ్ ఎంట్రీ దొరికింది. గాయంతో బాధపడుతున్న పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా స్థానంలో వరుణ్‌ను సెలెక్ట్ చేసింది బీసీసీఐ. బుమ్రా ఇంకా కోలుకోలేదు కాబట్టి చాంపియన్స్ ట్రోఫీలో అతడు ఆడే అవకాశాలు లేనట్లేనని



వినిపిస్తోంది. అతడి స్థానంలో వరుణ్ దుబాయ్ ఫ్లైట్ ఎక్కుతాడని సమాచారం. ఒకవేళ అదే జరిగితే అతడి కెరీర్‌లో అద్భుతమనే చెప్పాలి. ఎందుకంటే టీ20 వరల్డ్ కప్-2021తో ఎంట్రీ ఇచ్చి కనుమరుగయ్యాడు చక్రవర్తి. ఇప్పు డు అద్భుతంగా ఆడుతూ మళ్లీ ఐసీసీ టోర్నీలో ఆడే అవకాశం దక్కించుకునేలా ఉన్నాడు. ఐసీసీ టోర్నీలో పోగొట్టుకున్నాడు.. ఇప్పుడు అదే చోట అద్భుతంగా రాణించి తన ప్లేస్‌ను పర్మినెంట్ చేసుకునేలా ఉన్నాడనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. టీమ్‌లో నుంచి తీసేసినా పోరాడి పైకి లేచాడని.. అతడు విధిని ఎదిరించి ఈ స్థా యికి చేరుకున్నాడని అభిమానులు ప్రశంసల జల్లులు కురిపి స్తున్నారు.

# ఇంగ్లండ్‌తో తొలి వన్డే.. టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే..

టీ20 సిరీస్‌లో 4-1 తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసిన భారత్.. ఇప్పుడు అదే జట్టుతో వన్డే సిరీస్‌కు సిద్ధమవుతోంది. ఇరు టీమ్స్ మధ్య మూడు వన్డేలు జరగనున్నాయి. చాంపియన్స్ ట్రోఫీకి ముందు జరిగే సిరీస్ అవడంతో ఫామ్ అందుకోవడం, విజయాల బాట పట్టడం, స్క్వాడ్‌పై ప్రయోగాలు చేయడంతో పాటు వన్డేలకు అలవాటు పడేందుకు ఈ సిరీస్‌ను రెండు జట్లు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు బలంగా కనిపిస్తోంది. అనుభవం ఉన్న ఆటగాళ్లతో నిండిన టీమిండియా.. ఇంగ్లీష్ టీమ్‌ను తొక్కిపడేయాలని చూస్తోంది. ఈ నేపథ్యంలో తొలి వన్డేలో మన టీమ్ ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుందో ఇప్పుడు చూద్దాం.. నో ఎక్స్‌పెరిమెంట్స్!తొలి వన్డేలో భారత్ ఎక్కువగా ప్రయోగాలు చేయాలని భావించడం లేదని



తెలుస్తోంది. రెండు లేదా మూడో వన్డేలో ఎక్స్‌పెరిమెంట్స్ జరిగే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ఎక్కువగా సీనియర్లతోనే మొదటి మ్యాచ్‌లో బరిలోకి దిగడం పక్కాగా కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఓపెనర్లుగా కెప్టెన్ రోహిత్ శర్మ, వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ దిగుతారు. ఆ తర్వాత ఫస్ట్ డౌన్‌లో విరాట్ కోహ్లీ, సెకండ్ డౌన్‌లో కేఎల్ రాహుల్ ఆడటం ఖాయం. హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ మిడిలార్డర్ బాధ్యతలు చూసుకుంటారు. వరుణ్ చక్రవర్తి స్పెషలిస్ట్ స్పిన్నర్ రోల్ పోషిస్తాడు. పేస్ బౌలింగ్ బాధ్యతల్ని అర్ష్‌దీప్ సింగ్‌తో కలసి మహ్మద్ షమి చూసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.భారత జట్టు (అంచనా):రోహిత్ శర్మ (కెప్టెన్), శుబ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, షమి.

# ముగ్గురు స్టార్లు ఔట్.. చాంపియన్స్ ట్రోఫీపై ఆస్ట్రేలియా ఆశలు గల్లంతు

టీ20 వరల్డ్ కప్-2024 ట్రోఫీ మిస్సైన బాధలో ఉన్న ఆస్ట్రేలియా.. ఎలాగైనా చాంపియన్స్ ట్రోఫీ కప్పును చేజిక్కించుకోవాలని చూస్తోంది. భారత్, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ లాంటి బడా జట్ల నుంచి పోటీ ఉన్నా ట్రోఫీని పట్టేయాలని పట్టుదలతో ఉంది. అయితే మెగా టోర్నీకి ముందు ఆ టీమ్‌కు ఏదీ కలసి రావడం లేదు. కప్పు సంగతి దేవుడెరుగు.. కనీసం పోటీలో ఉండటం కూడా కష్టంగానే కనిపిస్తోంది. దీనికి కారణం ప్రధాన ఆటగాళ్లు ఒకరి తర్వాత ఒకరు గాయాల బారిన పడటమే. కంగారూ సేనలోని ముగ్గురు



రాక్షసులు గాయాల కారణంగా చాంపియన్స్ ట్రోఫీకి దూరమైనట్లు తెలుస్తోంది. వాళ్లు ఎవరనేది ఇప్పుడు చూద్దాం.. కోచ్ ఏమన్నారంటే..చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆసీస్‌కు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టు సారథి ప్యాట్ కమిన్స్ మెగా టోర్నీ మొత్తానికి దూరమవ్వడం ఖాయంగా మారింది. చీలమండ గాయంతో బాధపడుతున్న కమిన్స్.. ఈ ఇంజ్యూరీ వల్ల ప్రస్తుత శ్రీలంక సిరీస్‌లో ఆడలేదు. గాయం నుంచి కోలుకోకపోయినా అతడ్ని చాంపియన్స్ ట్రోఫీ టీమ్‌లోకి సెలెక్ట్ చేశారు. టోర్నీకి ఇంకా నెలన్నర సమయం ఉండటంతో అప్పటికల్లా రికవర్ అవుతాడని అందరూ భావించారు. కానీ గాయం మానలేదని.. చాంపియన్స్ ట్రోఫీలో అతడు ఆడటం అనుమానమేనని స్వయంగా ఆసీస్ కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ చెప్పాడు.ఆశలు గల్లంతు!
కమిన్స్ ఇంకా బౌలింగ్ ప్రాక్టీస్ మొదలుపెట్టలేదు కాబట్టి మెగా టోర్నీలో అతడు ఆడటం కష్టమేనని కోచ్ మెక్‌డొనాల్డ్ చెప్పాడు. తమ జట్టుకు కొత్త కెప్టెన్ అవసరం ఉందన్నాడు. సీనియర్లు స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్‌లో ఒకరు సారథిగా టీమ్‌ను ముందుండి నడిపించడం ఖాయమన్నాడు. గాయాలతో బాధపడుతున్న హేజల్‌వుడ్,
మిచెల్ మార్ష్ కూడా చాంపియన్స్ ట్రోఫీలో ఆడటం కష్టమేనని మెక్‌డొనాల్డ్ పేర్కొన్నాడు. దీనిపై సోషల్ మీడియాలో నెటిజన్స్ రియాక్ట్ అవుతున్నారు. కమిన్స్, హేజల్‌వుడ్, మార్ష్ దూరమైతే ఇంక ఆసీస్‌కు కప్పు కష్టమేనని కామెంట్స్ చేస్తున్నారు. ట్రోఫీ మీద ఆశలు వదులుకోండి అంటూ కంగారూ ఫ్యాన్స్‌ను టీజ్ చేస్తున్నారు.

## ఐసీసీ ర్యాంకింగ్స్.. కాటేరమ్మ కొడుకుల జాతర.. ఇది ఎస్ఆర్‌హెచ్ మాస్టర్‌స్ట్రోక్



భారత యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు గుడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పుడు అతడు పట్టిందల్లా బంగారం అవుతోంది. బరిలోకి అడుగు పెడితే భారీ సెంచరీలతో అదరగొడుతున్న అభిషేక్.. బంతి చేతపడితే వికెట్ల మీద వికెట్లు తీస్తూ మ్యాచులు వన్‌సైడ్ చేసేస్తున్నాడు. అతడ్ని చూస్తేనే ప్రత్యర్థి జట్లు వణికిపోతున్నాయి. ఎక్కడ తమ మీద వచ్చి పడతాడోనని భయపడుతున్నాయి. అలాంటి అభిషేక్ ఇప్పుడు ఐసీసీ ర్యాంకింగ్స్‌లో రప్పా రప్పా అంటూ దూసుకెళ్తున్నాడు. అతడితో పాటు మరో కాటేరమ్మ కొడుకు ట్రావిస్ హెడ్ కూడా ర్యాంకింగ్స్‌లో పరుగులు పెడుతున్నాడు. ఆ సంగతేంటో ఇప్పుడు చూద్దాం..ర్యాంకుల్ని కుమ్మేశారు!తాజాగా టీ20 ర్యాంకింగ్స్ ప్రకటించింది ఐసీసీ. ఇందులో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. 855 పాయింట్లతో అతడు తొలి స్థానంలో కొనసాగుతున్నాడు. టీమిండియా విధ్వంసక ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ లిస్ట్‌లో 2వ స్థానాన్ని దక్కించుకున్నాడు. 829 రేటింగ్ పాయింట్లతో హెడ్ తర్వాతి పొజిషన్‌లోకి దూసుకొచ్చాడతను. ఇంతకుముందు 40వ స్థానంలో ఉన్న అభిషేక్..
ఇంగ్లండ్ సిరీస్‌లో దుమ్మురేపడంతో ఏకంగా 38 స్థానాలు మెరుగుపర్చుకొని టాప్-2కి చేరుకున్నాడు. అతడి తర్వాతి స్థానంలో హైదరాబాదీ తిలక్ వర్మ (803 పాయింట్లు) ఉన్నాడు. సూర్యకుమార్ యాదవ్ (738) 5వ స్థానంలో ఉన్నాడు. ఇది చూసిన నెటిజన్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇద్దరు ఓపెనర్లు తొలి రెండు స్థానాల్లో ఉన్నారని.. ఇక ఐపీఎల్-2025లో ఒక్కో టీమ్‌కు దబిడిదిబిడేనని కామెంట్స్ చేస్తున్నారు.

## చాంపియన్స్ ట్రోఫీకి బుమ్రా దూరం.. హింట్ ఇచ్చిన బీసీసీఐ



టీమిండియా పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో అభిమానులు ఆందోళన పడుతున్నారు. త్వరలో మొదలయ్యే చాంపియన్స్ ట్రోఫీలో ఈ తోపు బౌలర్ ఆడతాడో? లేదో? అని టెన్షన్ పడుతున్నారు. ఆస్ట్రేలియాతో టెస్ట్ సిరీస్‌లో గాయపడిన బుమ్రా ఇంకా కోలుకోలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో ఆడాల్సి ఉన్నా రికవర్ కాకపోవడంతో అతడ్ని తప్పించింది బీసీసీఐ. దీంతో అసలు బుమ్రా పరిస్థితి ఏంటి? అతడు రికవర్ అవుతాడా? లేదా? చాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగుతాడో లేదోనని అంతా ఆందోళన చెందుతున్నారు. అయితే సరిగ్గా గమనిస్తే దీనిపై బీసీసీఐ ఓ క్లారిటీ ఇచ్చినట్లే కనిపిస్తోందని విశ్లేషకులు అంటున్నారు. అదేంటో ఇప్పుడు చూద్దాం..వరుణ్ వచ్చింది అందుకేనా?ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో బుమ్రా ఫిట్‌నెస్ సాధించకపోవడంతో అతడి స్థానంలో మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని రీప్లేస్ చేసింది బీసీసీఐ. టీ20 సిరీస్‌లో రాణించడంతో వరుణ్‌ను తీసుకొచ్చారని చాలా మంది అనుకుంటున్నారు. కానీ వరుణ్‌ను ఈ సిరీస్ కోసమే కాదు.. చాంపియన్స్ ట్రోఫీ కోసం రీప్లేస్ చేశారని తెలుస్తోంది. బుమ్రా ఇప్పుడు ఆడలేదంటే చాంపియన్స్ ట్రోఫీ బరిలోనూ
దిగడని వినిపిస్తోంది. అతడు గాయం నుంచి కోలుకొని ఫిట్‌నెస్ సాధించి బౌలింగ్ సాధన మొదలుపెట్టాలి. చాంపియన్స్ ట్రోఫీ ఇదే నెలలో జరగనుంది. ఇంత తక్కువ టైమ్‌లో అతడు కమ్‌బ్యాక్ ఇవ్వడం కష్టం. అందుకే అతడి ప్లేస్‌లో వరుణ్‌ను ఎంచుకొని ఇంగ్లండ్‌తో సిరీస్‌లో బీసీసీఐ ఆడిస్తోందని సమాచారం. ఒకరకంగా బుమ్రా మెగా టోర్నీకి దూరమని బోర్డు హింట్ ఇచ్చిందని క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.

## సిక్సులతో విరుచుకుపడ్డ రోహిత్-కోహ్లీ.. క్రెడిట్ అంతా అభిషేక్‌కే





అయిపోయిందేదో అయిపోయింది.. ఇక అంతా కొత్తగా మొదలుపెట్టాలని అనుకున్నారు. తమకు ఇష్టమైన ఫార్మాట్ కావడంతో బ్యాట్లు ఎత్తి బరిలోకి దిగారు. ఒకరికి పోటీగా మరొకరు భారీ సిక్సులతో విధ్వంసం సృష్టించారు. సొంత జట్టు ఆటగాళ్లు అని కూడా చూడకుండా చావబాదారు. ఇదంతా జరిగింది మరెక్కడో కాదు.. నాగ్‌పూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ మైదానంలో. ఈ ఊచకోత కోసింది మరెవరో కాదు.. రోహిత్ కోహ్లీ-విరాట్ కోహ్లీ. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ కోసం సన్నద్ధమవుతున్న ఈ టీమిండియా టాప్ స్టార్స్.. పోటీపడి భారీ షాట్లు బాదారు. అయితే అందుకు అసలు క్రెడిట్ యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మకు ఇవ్వాల్సిందే.
ఉతుకుడే మంత్రంగా..!ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడుతున్న రోకో జోడీ.. ఇంగ్లండ్‌పై అభిషేక్ ఆడిన ఇన్నింగ్స్‌తో జోష్‌లోకి వచ్చిందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఔట్-నాటౌట్ అనేది పట్టించుకోకుండా ఆ ఇద్దరూ భారీ షాట్లతో నెట్స్‌లో అదరగొట్టడం వెనుక కుర్రాడు అభిషేక్ ఆడిన నాకే కారణమని కామెంట్స్ చేస్తున్నారు.
హిట్టింగ్‌తో ఇంగ్లీష్ టీమ్‌ను వణికించొచ్చు, ఒక్కసారి దంచుడు మొదలుపెడితే వాళ్లు డిఫెన్స్‌లో పడతారని అతడు ప్రూవ్ చేశాడు. అందుకే ఆ ఇన్నింగ్స్ స్ఫూర్తితో రోహిత్-కోహ్లీ ప్రాక్టీస్ సెషన్‌లో వీరబాదుడు మొదలుపెట్టారని అంటున్నారు. వాళ్ల ఉతుకుడు చూస్తుంటే ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించడం ఖాయమని నెటిజన్స్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అసలైన ఊచకోత అంటే ఏంటో ఇప్పుడు అందరో చూడబోతున్నారని.. రోకో జోడీ వేట మొదలు అని కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.

## అభిషేక్‌తో నాకు పోలికేంటి.. శుబ్‌మన్ గిల్ సీరియస్



టీమిండియా వైస్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ సరికొత్త సవాల్‌కు సిద్ధమవుతున్నాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు అతడు రెడీ అవుతున్నాడు. రేపటి నుంచి మొదలయ్యే ఈ సిరీస్‌లో సత్తా చాటాలని అతడు అనుకుంటున్నాడు. ఇటీవల కాలంలో అటు రెడ్‌బాల్‌తో పాటు ఇటు వైట్‌బాల్ మ్యాచెస్‌లోనూ పూర్ పెర్ఫార్మెన్స్‌తో అతడు విమర్శలు మూటగట్టుకున్నాడు. దీంతో రంజీల బాట పట్టి అక్కడ సెంచరీతో ఆకట్టుకున్నాడు. అదే ఫామ్‌ను కంటిన్యూ చేసి.. చాంపియన్స్ ట్రోఫీకి ముందు ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని భావిస్తున్నాడు. వన్డే సిరీస్‌కు ముందు అతడు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. వాళ్లతో తనను పోలిస్తే ఊరుకోనన్నాడు.అలా ఎవరూ కోరుకోరు!ఇంగ్లండ్‌తో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

# పవన్ కల్యాణ్ వల్ల తీవ్రంగా నష్టపోయా..జాలి కూడా చూపించలేదు

**– తెలుగు నిర్మాత షాకింగ్ కామెంట్స్**

సింగమనల రమేష్ బాబు గురించి ఈ తరం ప్రేక్షకులకు తెలియకపోవచ్చు కానీ, 2000ల్లో ఆయన అంటే తెలియని సినీ అభిమాని ఉండేవారు కాదు. ఒకప్పుడు మహేష్ బాబు, పవన్ కల్యాణ్‌లతో సినిమాలు చేశారాయన. మహేష్ బాబుతో ఖలేజా, పవన్ కల్యాణ్‌తో కొమరం పులి వంటి సినిమాలను సింగమనల రమేష్ బాబు నిర్మించారు. ఈ రెండు సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద ఫ్లాప్‌లుగా నిలిచాయి. కొమరం పులి, ఖలేజా సినిమాల పైన 100 కోట్లు నష్టపోయాను. హీరోలు కనీసం 'అయ్యో పాపం' అని కూడా అనలేదుహిట్స్, ఫ్లాప్స్‌తో



ఎటువంటి సంబంధం లేకుండ సినిమాలు తీసేవారాయన. సింగమనల రమేష్ బాబు కొద్దికాలంగా సినిమాలకు దూరంగా ఉన్నారు. చాలాకాలం తర్వాత ఆయన మీడియా ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ రోజుల్లో రాజమౌళి, శంకర్, సుకుమార్ వంటి దర్శకులు రెండేళ్లు, మూడేళ్లు సినిమాలు పడుతున్నాయని, కానీ అప్పట్లోనే రెండు, మూడేళ్లు సినిమాలు తీయడం వల్ల తాను తీవ్రంగా నష్టపోయానని సింగమనల రమేష్ బాబు చెప్పుకొచ్చారు. మూడేళ్లకి మెయింటనెన్స్, ప్రొడక్షన్ ఖర్చు, ఆఫీసు ఖర్చు, జీతాలు ఇలా ఎన్ని ఉంటాయనేది ఒక ప్రొడ్యూసర్‌కే తెలుస్తుంది. ఈ రెండు చిత్రాల వల్ల నాకు రూ.100 కోట్ల నష్టం వచ్చింది" అనిచెప్పుకొచ్చారు. ముఖ్యంగా పవన్ కల్యాణ్ ప్రజారాజ్యం పార్టీలో చేరడంతో కొమరం పులి బాగా ఆలస్యం అయిందని, దాని వల్ల బాబు చెప్పుకొచ్చారు.

# షూటింగ్‌లో షాకింగ్ ఇన్సిడెంట్, పోలీస్ అరెస్ట్ వరకు వెళ్లిందా?

నాగచైతన్య, సాయిపల్లవి జంటగా తండేల్ చిత్రంలో నటించారు. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ మూవీని అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మించారు. ఈ మూవీ ఈ శుక్రవారం(ఫిబ్రవరి 7)న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రమోషన్స్ లో బిజీగా ఉంది టీమ్. ఈ క్రమంలో తాజాగా నాగచైతన్య మీడియాతో మాట్లాడుతూ షాకింగ్ విషయాలను వెల్లడించారు. షూటింగ్‌లో సమయంలో చోటు చేసుకున్న ఇన్సిడెంట్స్ గురించి ఆయన పంచుకున్నారు. కేరళాలో కోస్ట్ గార్డ్ పోలీసులు టీమ్‌ని అరెస్ట్ చేశారట. కేరళకి వెళ్ళినప్పుడు అక్కడ కోస్ట్ గార్డ్ అరెస్ట్ చేసి కెమరామెన్ అందరినీ తీసుకెళ్ళారు. అది పెద్ద రచ్చ అయ్యిందని తెలిపారు నాగచైతన్య. అంతేకాదు ఒకసారి బోట్ కొలాప్స్ అయిపోయిందట. తాజాగా చైతూ ఈ విసయాన్ని వెల్లడించారు. దీంతోపాటు రియల్ లైఫ్ క్యారెక్టర్స్ ని కలిసినప్పుడు చాలా ఎమోషనల్ గా అనిపించిందని, వాళ్లతో చాలా టైం స్పెండ్ చేసినట్టు తెలిపారు. వాళ్ళలో ఒక నిజాయితీ కనిపించిందన్నారు. సినిమాలో రాజు ఫైటర్. జైల్లో ఉన్నప్పుడు బాధని ఓర్చుకొని తన వారికోసం ఎలా పోరాటం చేశాడు ఎలా



బయటికి వచ్చాడనేది చాలా గొప్పగా వుంటుంది. తన ప్రేమకథే తనకి బలాన్ని ఇస్తుందని చెప్పారు. రియల్ లైఫ్ క్యారెక్టర్ దొరికింది కాబట్టి ఈ కథ విసయంలో మోటివేట్ అయ్యాను. యాక్టర్ గా నెక్స్ట్ స్టెప్ వెళ్ళే అవకాశం ఈ సినిమాలో కనిపించింది. దాదాపు ఎనిమిది నెలలు స్క్రిప్ట్, నా ట్రాన్స్ ఫర్మేషన్ మీదే వున్నాను. శ్రీకాకుళం యాస గురించి ట్యూషన్ తీసుకున్నాను. యాస రియల్లీ ఛాలెంజింగ్ గా అనిపించిందని చెప్పారు నాగచైతన్య. చందుతో నాకు ఇది మూడో సినిమా. తనతో ట్రావెల్ అవ్వడం ఇష్టం. నన్ను కొత్తగా ప్రజెంట్ చేయడానికి ప్రయత్నిస్తాడు. నా కోసమే ఆలోచిస్తు ంటాడు. ఈ సినిమా కమర్షియల్ గా తీసుకురావడానికి చాలా కష్టపడ్డాడు. సినిమాలో అవుట్ అండ్ అవుట్ లవ్ స్టోరీ. లవ్ స్టోరీ వెనుక మిగతా లేయర్స్ వుంటాయి. 'తండేల్' అంటే లీడర్. ఇది గుజరాతీ వర్డ్. శ్రీకాకుళం నుంచి గుజరాత్ వెళ్లి అక్కడ బోట్స్ ని లీజ్ కి తీసుకొని ఫిషింగ్ చేసుకొని అక్కడే అమ్మి తిరిగివస్తారు. సినిమాని దాదాపు సముద్రంలో షూట్ చేశాం. రియల్ లొకేషన్ లో షూట్ చేయడం పెర్ఫార్మెన్స్ కి కూడా ప్లస్ అవుతుంది. జైల్ ఎపిసోడ్స్ చాలా ఎమోషనల్ గా వుంటాయి. తర్వాత మళ్ళీ గీత ఆర్ట్స్ లో సినిమా చేయడం హ్యాపీగా ఉంది. ఇది ఒక యాక్టర్ గా మంచి దారి చూపిస్తుందని భావిస్తున్నాను. గీత ఆర్ట్స్ లో మళ్ళీ చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నాను. యాక్టర్ కి మంచి రిలీజ్ ఇస్తారు. వాళ్ళ ప్రోడక్ట్ బావుంటుంది. ఈ కథ గీత ఆర్ట్స్ దగ్గర వుండటం నాకు డబుల్ బొనంజా. ఈ సినిమాతో మళ్లీ 100సినిమా మ్యాజిక్ రిపీట్ తెలిపారు చైతూ.

# ముఫాసా: లయన్ కింగ్ ఓటీటీలో వచ్చేది ఎప్పుడంటే?


ముఫాసా: ది లయన్ కింగ్2024లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన చిత్రాలలో ఒకటి. బారీ జెంకిన్స్ రూపొందించిన ఈ మ్యూజికల్ లైవ్-యాక్షన్ డ్రామా డిసెంబర్ 9, 2024న లాస్ ఏంజిల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది. ఆ తర్వాత, ఇది డిసెంబర్ 20న యునైటెడ్ స్టేట్స్‌లో విడుదలై భారీ బాక్సాఫీస్ వసూళ్లను సాధించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా దాదాపు 653 మిలియన్ వసూలు చేసింది. ఈ చిత్రం త్వరలో చూడటానికి అందుబాటులో ఉంటుందని తెలుసుకుని అభిమానులు సంతోషిస్తారు. సాహసోపేత సంగీత చిత్రం ముఫాసా: ది లయన్ కింగ్ ఫిబ్రవరి 18 నుండి డిస్నీ హాట్‌స్టార్‌లో ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. అయితే దీన్ని మనీ పే చేసి చూడాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఏప్రిల్ 1 నుండి దీన్ని ఉచితంగా యాక్సెస్ చేయనున్నారు. ముఫాసా: ది లయన్ కింగ్ అనేది వాల్ట్ డిస్నీ యానిమేషన్



స్టూడియోస్ కి చెందిన లైవ్-యాక్షన్ ఫిల్మ్. 2019 కథనం సింబా రాజు కావడానికి దారితీసిన మార్గాన్ని వివరిస్తుండగా, 2024 ప్రీక్వెల్ ముఫాసా చిన్ననాటి జీవితాన్ని తెలియజేస్తుంది. ఈ సాహస చిత్రం ముఫాసా చిన్ననాటి జీవితం, సంబంధాలు, ప్రైడ్ ల్యాండ్స్ రాజుగా అతని ఎదుగుదల గురించి తెలియజేస్తుంది. అదే సమయంలో స్నేహితులైనా టాకా, ముఫాసా సింహాసనం కోసం పోటీ కారణంగా శత్రువులుగా మారతారు. అయితే ప్రేమ వీరిద్దరి మధ్య చిచ్చు పెడుతుంది. ఈ క్రమంలో ప్రత్యర్థులను ఎదుర్కొనే క్రమంలో ముఫాసా చూపించిన ధైర్యాసాహసాలు, పోరాట తత్వం దాన్ని రాజుగా మారుస్తుంది. తెలుగులో ముఫాసాకి మహేష్ బాబు డబ్బింగ్ చెప్పగా, టాకాకి సత్యదేవ్ డబ్బింగ్ చెప్పారు. ముంగీసకి బ్రహ్మానందం, ఉడుతకి అలీ డబ్బింగ్ చెప్పడం విశేషం. ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని డిస్నీ చిత్రం హిందీ, తమిళం, తెలుగు భాషల్లో విడుదలైంది.

# తమ్ముడు సిద్ధార్థ్ హల్దీ వేడుకలో ప్రియాంక చోప్రా కిర్రాక్ డాన్స్

ప్రియాంక చోప్రా తమ్ముడు సిద్ధార్థ్ చోప్రా పెళ్లి వేడుకలు మొదలయ్యాయి. సిద్ధార్థ్ తన కాబోయే భార్య నీలం ఉపాధ్యాయతో పెళ్లి పీటలు ఎక్కబోతున్నాడు. ఈరోజు జరిగిన హల్దీ వేడుక ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సిద్ధార్థ్ చోప్రా ప్రీ-వెడ్డింగ్ వేడుకల్లో ప్రియాంక పసుపు రంగు దుస్తుల్లో కనిపించింది. వైరల్ అవుతున్న వీడియోలో ప్రియాంక చోప్రా చాలా సరదాగా గడుపుతున్నట్లు కనిపిస్తోంది. ఈ వీడియోలో ప్రియాంక చోప్రా తన కాబోయే వదిన, ఇతరులతో కలిసి 'ఛాయా ఛాయా', 'మాహి వే' పాటలకు డాన్స్ చేస్తున్నట్లు కనిపిస్తోంది. ఈ



వీడియో ఇప్పుడు బాగా వైరల్ అవుతోంది. అభిమానులు ఈ వీడియోను బాగా ఇష్టపడుతున్నారు. ప్రియాంక ముందు పెళ్లికూతురు నీలం కూడా తేలిపోయిందని నెటిజన్లు కామెంట్ చేయడం విశేషం. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ పోస్ట్‌ను చూడండిసిద్ధార్థ్ చోప్రా, నీలం కల్యాణం ఎలా జరిగింది? ప్రియాంక చోప్రా కాబోయే వదిన నీలం ఉపాధ్యాయ దక్షిణాది సినీ నటి. ఆమె అనేక తమిళ చిత్రాలలో నటించింది. అంతేకాకుండా, ఆమె అనేక రియాలిటీ షోలలో కూడా కనిపించింది. సమాచారం ప్రకారం, సిద్ధార్థ్, నీలం కలుసుకున్నారు.


## టీమిండియా ఆటగాడి కాపురంలో చిచ్చు పెట్టిన స్టార్ హీరోయిన్..?

టీమిండియా మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విడాకులు తీసుకొంటున్నారనే ప్రచారం గత కొద్దికాలంగా జరుగుతోంది. ఆర్తి అహ్లావత్ అనే అమ్మాయిని సెహ్వాగ్ 2004లో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరి వైవాహిక జీవితం 20 ఏళ్ల పాటు సజావుగానే సాగింది. అయితే కొంతకాలం నుంచి వీరిద్దరి మధ్య అభిప్రాయభేదాలు తలెత్తినట్టు తెలుస్తోంది. దీని కారణంగానే ఏడాది నుంచి వీరు విడివిడిగా తమ జీవితాన్ని కొనసాగిస్తున్నారని తెలుస్తోంది. గతేడాది జరిగిన దీపావళి వేడుకల్లో సైతం సెహ్వాగ్ తన ఒక్కడి ఫొటోను మాత్రమే షేర్ చేశారు. తాజాగా వీరిద్దరు సోషల్ మీడియాలో ఒకరినొకర్ని అన్ ఫాలో చేసుకోవడంతో విడాకుల వార్తలకు మరింత బలం చేకూరినట్టయింది. దీంతో తన భార్య ఆర్తి అహ్లావత్‌తో సెహ్వాగ్ 20 ఏళ్ల వైవాహిక జీవితానికి ఆయన ముగింపు పలుకుతున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే ఓ బాలీవుడ్ నటి వల్లే వీరి మధ్య విభేదాలు చోటు చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. బాలీవుడ్ నటితో



సెహ్వాగ్ క్లోజ్‌తో మూవ్ కావడంతోనే భార్య ఆర్తీ, అతనికి దూరంగా ఉంటుందనే రూమర్స్ వినిపిస్తున్నాయి. అయితే ఆ నటి ఎవరనేది మాత్రం తెలియడం లేదు. అయితే ఒక ఇంటర్వ్యూలో తనకు బాలీవుడ్ హీరోయిన్ మాధురి దీక్షిత్ అంటే చాలా ఇష్టమని సెహ్వాగ్ చెప్పడం జరిగింది. దీంతో ఆమెతో సెహ్వాగ్ ప్రేమలో పడి ఉంటారనే ప్రచారం జరుగుతోంది. అయితే సెహ్వాగ్ మాధురి దీక్షిత్‌ను అభిమానిస్తారని, అంతే కానీ వారి మధ్య ఎలాంటి బంధం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. ఇందులో ఎంత వరకు వాస్తవం ఉందో తెలియడం లేదు. మరోవైపు విడాకుల అంశంపై సెహ్వాగ్ స్పందించలేదు.

## మిడిల్ క్లాస్ కథతో సిద్దార్థ్ కొత్త సినిమా..



హీరో సిద్ధార్థ్ తన కొత్త సినిమాను ప్రకటించాడు. గణేష్ దర్శకత్వంలో మిడిల్ క్లాస్ కథతో సినిమా చేస్తున్నాడు. ఇదిలా ఉంటే ఈ చిత్రానికి అనే టైటిల్ ను ఫిక్స్ చేశారు. ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో పాటు టైటిల్ టీజర్‌ను తాజాగా రిలీజ్ చేశారు మేకర్స్. సాధారణ గుమాస్తాగా ఉండే తండ్రి, ఇంట్లో అందరి పనులు చూసుకునే తల్లి.. వారికి ఒక కొడుకు, కూతురు.. వారి కల.. నేపథ్యంలో ఈ సినిమా వస్తుందని టైటిల్ టీజర్ చూస్తే అర్థమవుతుంది. ఈ మూవీలో శరత్ కుమార్, దేవయాని, మీతా రఘునాథ్, చైత్ర, యోగిబాబు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఇక ప్యూర్ ఫ్యామిలీ సబ్జెక్ట్ గా తెరకెక్కుతున్న ఈ సినిమాకు అమృత్ రామ్ నాథ్ సంగీతం అందిస్తున్నాడు. కాగా, చిత్ర యూనిట్ తెలిపింది.

## 'శబ్దం'తో భయపెట్టనున్న ఆది.. కొత్త సినిమా రిలీజ్ డేట్ ఫిక్స్ !



అరివళగన్ హీరో ఆది పినిశెట్టి కాంబినేషన్‌లో వచ్చిన 'వైశాలి' సూపర్ హిట్‌గా నిలిచింది. ఇదిలా ఉంటే వీరిద్దరి కాంబినేషన్ మరోసారి రిపీట్ కానుంది. దర్శకుడు అరివళగన్ హీరో ఆది పినిశెట్టి కాంబినేషన్ లో సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ మూవీ 'శబ్దం' తెరకెక్కనుంది. కాగా, 'వైశాలి సినిమాలో 'వాటర్' హారర్ ఎలిమెంట్‌తో అందరినీ ఆకట్టుకున్న దర్శకుడు అరివళగన్.. ఈ సినిమాలో 'సౌండ్'ని సూపర్ నేచురల్ ఫ్యాక్టర్‌గా ఉపయోగించారు. ఇక ఈ చిత్రాన్ని 7ఫిల్మ్స్ బ్యానర్‌పై శివ నిర్మిస్తున్నారు. తాజాగా 'శబ్దం' విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాని తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ సినిమాలో లక్ష్మీ మీనన్ కథానాయికగా నటిస్తుండగా.. సిమ్రాన్, లైలా, రెడిన్ కింగ్స్లీ, ఎంఎస్ భాస్కర్, రాజీవ్ మీనన్ వంటి ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. సంగీత దర్శకుడు తమన్ ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందించారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861